THE
ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES
OFFICIAL REPORT

Eighteenth day of the Second Session of the
Andhra Pradesh Legislative Assembly.

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Monday, the 10th July, 1972.

The House met at Half-past Eight of the Clock.

(Mr. Speaker, Sri P. Ranga Reddy in the Chair)

ORAL ANSWERS TO QUESTIONS

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి (గూడూరు):—చీఫ్‌మినిష్టరుగారు తమ అనుమతి తీసుకున్నారా ?

Mr. Speaker:—Yes, he has informed me.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి:—సమావేశం జరుగుచున్నప్పుడు రెండు సభలుకూడా వదలివేసి వారు ఢిల్లీకో, తిరుపతికో లేక బొంబాయికో వెళ్లుతూవుంటే అది అన్యాయం మనము అందరము వచ్చినది ప్రజాసమస్యలను చర్చించడానికి. ముఖ్యంగా ముఖ్యమంత్రిగారు లేకుండా ఈ సభలు జరగడం ఆనేది సరిగా ఉండదు. చిన్న చిన్న విషయాలకు గుడ్‌ఫ్రయిడేకు శలవు యివ్వాలా లేదా అని సంప్రదించడానికి ఢిల్లీకి పోతూఉంటే సరిగా ఉండదు.

Mr Speaker :—I do not know on what work he has gone, but he has informed me. When the Chief Minister comes, I shall permit you to raise this point; and we shall come to an understanding and lay down a procedure for this, both in the case of Ministers and Chief Minister.

Sri C. V. K. Rao :—Should not the Minister (or Chief Minister) who would like to absent himself state the reason as why he wants to be away. If he wants to absent, your permission is quite essential, because here the authority is Mr. Speaker. That is why, everybody, be he a legislator, or Minister should inform the Speaker and the reason for his absence. The Ministers have a responsibility to come and answer the Questions. Whether their absence is justified or not, that is a point to be considered. If they have sufficient reason to absent, they will have to take our permission two or three days in advance, stating the reasons, and to assure themselves, beforehand, whether or not you agree for that permission.

Mr. Speaker :—We will go into this matter in detail.

శ్రీ వి. శ్రీకృష్ణ (మంగళగిరి) :—ఆ విషయం మీరు కొంచెం సీరియస్‌గా తీసుకోవాలి. మీరు చెప్పినదానినిబట్టి రీజన్స్‌కూడా మీకు తెలియనట్లుగా ఉంది. ఏదైనా ఎమర్జెన్సీ ఉంటే మీరు పర్మిట్ చేయవచ్చు. కాని ఆ రీజన్సుకు మీరు సేటిస్‌ఫయి కావాలి. ఈ హౌస్ యింపార్టెంటా లేకపోతే వదలివెళ్లవలసిన పని యింపార్టెంటా స్టేటుకూడా అవసరం మనకు. అందుకని ఆ రీజన్స్ మెన్‌షన్ చేయకుండా వెళ్లడం మంచిది కాదు. మీరు యిది అబ్జర్వుచేయడం మంచిది.

శ్రీ వి. సత్యనారాయణ (పెనుగొండ) :—వారు మీకు ఇన్‌ఫారమ్ చేసి వెళ్లారనుకుంటాను. వీరు వారి తరపున మాట్లాడడానికి మీ పర్మిషన్ పొందారా ?

Mr. Speaker :—What is that Mr. C. V. K.

Sri. C. V. K. Rao :—One Point of Order, Sir.

Mr. Speaker :—Oh ! No, point of order. You please resume your seat.

శ్రీ వంకా సత్యనారాయణ :—చీఫ్‌మినిష్టరుగారు దీనికి రిప్లయి చేయడానికి కాంపిటెంటు. ఇది ఇమ్‌పార్టెంట్ ప్రోబ్లెమ్. అటు ఆంధ్రదేశంలోగాని ఇటు తెలంగాణాలోగాని ఈ ప్రోబ్లెమ్‌మీద కొంత దురభిప్రాయం ఉన్నది. ఇది వారు వచ్చేదాకా వాయిదా వేస్తే మంచిది.

Has the Education Minister permission to answer on behalf of Chief Minister.

Mr. Speaker :—Yes, I have permitted him to answer. I will postpone this question, and we shall take up when the Chief Minister comes.

శ్రీ బి. శ్రీరామమూర్తి :—పోస్టుపోన్‌మెంటు చేయడానికి నాకు అభ్యంతరం లేదండి. ఇప్పుడు పాయింటు ఏమిటి అంటే ఎవరైనా ఒక మినిస్టరు ఆబ్సెంటు అయినప్పుడు in place of that Minister ఇంకెవరినైనా మినిస్టర్‌ని ఆ ప్రశ్నకు జవాబు చెప్పేందుకు ఆథరైజ్ చేయవచ్చా. ఆథరైజ్ చేసేటట్లయితే ముందుగా స్పీకర్ అనుమతి పొందాలా అక్కరలేదా. ఆథరైజ్ చేయవచ్చా అంటే ఆథరైజ్ చేయవచ్చు. అయితే ముందుగా స్పీకర్ అనుమతి పొందాలి. తమ అనుమతి పొందకుండా నేను యిక్కడనుంచి లేవడానికి ప్రయత్నం చేయనేలేదు. అయితే దానినిగురించి సంతృప్తికరమైన సమాధానం వచ్చిందా రాలేదా ? సమాధానం వచ్చినా రాకపోతే ఏమి చేయాలి ? కన్సర్న్డు మినిష్టరు సమాధానం చెప్పినప్పుడు సంతృప్తిగా లేకపోతే ఏమి చేయాలి? ఎవరైనా డిప్యూట్ చేసి అతను జవాబు చెప్పినపుడు సమాధానం సరిగా లేకపోతే ఏమి చేయాలి. Is it in your discretion either to direct the Minister to place the answer on the Table of the House or you can also postpone the question ఇది పోస్టుపోన్ చేయాలి అనుకుంటే నాకు అభ్యంతరం లేదు. కాని దీనివల్ల పోతుందేమో.

Mr. Speaker:—When the Member feels that it is an important question and that it should be answered by the CM, I feel it can be postponed and taken up when he is present.

Sri. B. Sreeramamurthy:—I think on behalf of another Minister (or C. M.) the Minister present can deputise అది రైట్ కాదండి. ఇది ప్రతిదానిమీద రానేవస్తుంది. అయితే తమరు ఇటువంటప్పుడు ఒక ప్రిక్షు రూలు చేయాలి. ఆ మినిష్టరు లేకపోతే బిజినెస్ పోస్టుపోను చేస్తాను అని మీరు నిర్ణయం చేస్తే అభ్యంతరం లేదు. ఆ నిర్ణయానికి కూడా తాము రావచ్చు.

శ్రీ సి. వి. కె. రావు:—పాయింట్ ఆఫ్ ఆర్డర్ సర్.

Mr. Speaker:—No point of order is necessary on this Mr. C. V. K. Rao.

శ్రీ సి. వి. కె. రావు (కాకినాడ):—బికాజ్ తమరు ఇది వినేసి అబ్జర్వేషన్ చేశారు. చీఫ్ మినిష్టరుగారు వచ్చినతోడనే ఈ విషయం విశదీకరించబడుతుందని అబ్జర్వేషన్ ఇచ్చేశారు. దీనిమీద ఒక నప్లిమెంటరీ వేయించారు. తరువాత మినిష్టరు తిరిగి ఆ ఇస్యూను రెయిజ్ చేయవచ్చునా. ఈ పద్ధతిలో మినిష్టర్స్ బిహేవ్ చేసినట్లయితే అసలు మినిష్టరుకే గౌరవం పోయే పరిస్థితి వచ్చేస్తుంది. కొన్ని నియమాలకు కట్టుబడి ఉండవలసి వస్తుంది. మీరు ఒక రూలింగు ఇచ్చినమీదట మినిష్టరుగాని మెంబరుగాని తిరిగి దానిని రైజ్ చేయవచ్చునా? నా ఉద్దేశంలో ఒక అబ్జర్వేషన్ ఇచ్చినతరువాత రైజ్ చేయకూడదు. ముఖ్యంగా మినిష్టర్సు ఇంకా ఎక్కువ బాధ్యతతో ఉండాలని నా భావం.

మిస్టర్ స్పీకర్:—మీరు చెప్పినది వినలేదు While following the ruling, the Minister has only suggested some procedure. What is in it? You have forgotten his first sentence. He told that he was obeying the ruling, and that he had no objection if it was taken up later. What is the wrong in it?

Sri C. V. K. Rao:—But he cannot raise that point again, Sir. Now in this particular instance, we have raised the objection in the beginning itself.

Mr. Speaker:—Anyhow, I am postponing this question. I have told that you can raise all these matters when the Chief Minister is in the House; and then we shall lay down some procedure.

Sri C. V. K. Rao:—Yes, we take that, Sir.

(Question No. 196 postponed).

Post-graduate Courses in S. R. R. and C. V. R. College, Vijayawada

197—

*985 Q.—Sri V. Srikrishna:—Will hon. the Chief Minister be pleased to state:

(a) whether the President of Andhra Educational Society, Vijayawada submitted a memorandum to the Government on

1st April 1972 requesting to start Post-Graduate courses in S. R. R. and C. V. R. Government College, Vijayawada; and

(b) if so, whether the Government propose to start the courses from the coming academic year 1972-1973.

The Minister for Education deputised the Chief Minister and answered the question (Sri B. Sreeramamurthy):—(a) Yes, Sir.

(b) The representation is being examined in consultation with the Director of Higher Education.

శ్రీ వి. శ్రీకృష్ణ :—(బి) లో 1972–73 లో యీ కోర్సెస్ కమింగ్ ఎకడమిక్ యియర్‌లో ప్రారంభిస్తారని, ఒక డెసిషన్ తీసుకుంటారని, యీలోపల యీ చేసిన డెసిషన్ ఎగ్జామినేషన్ అయివస్తుందా ?

శ్రీ బి. శ్రీరామమూర్తి :—అధ్యక్ష, కొంత బాగ్రౌండ్ యినఫర్మేషన్‌కూడా వారికి చెప్పవలసివస్తుంది. ప్రస్తుతం యీ 6 కాలేజెస్‌ను అప్‌గ్రేడ్ చేయాలని పోస్టు గ్రాడ్యుయేట్ సెంటర్స్ పెట్టాలని ప్రభుత్వం ఆలోచన చేసింది. ఈ ప్రతిపాదనను ముందు డి. పి. ఓ. కు పెట్టారు. వాటిమీదనే తుది నిర్ణయం తీసుకోవడమనేది ప్రభుత్వం తనంతటతానుగా చేయడం సాధ్యం కాదు. వైస్‌చాన్స్‌లర్‌తో డిస్కషన్ చేయవలసిన అవసరం ఉంది. ఈ ఆరింటిలోను ఒకటిమాత్రమే ప్రస్తుతానికి అప్‌గ్రేడ్ చేయడం జరిగింది. మిగతా ఐదులో వారు ఉదహరించినటువంటి ఎన్. ఆర్. ఆర్. సి. వి. ఆర్ గవర్నమెంటు కాలేజి ఎట్ విజయవాడ లేదు. ఇదివరకు ప్రతిపాదనలో ఉన్నటువంటి ఐదు ఇంకా అప్‌గ్రేడు కావలసివుంది. దానిమీద చర్యలు తీసుకోవాలి. ఇప్పుడు వీరు చెప్పింది 6 వ ప్రతిపాదనగురించి. ఈ ఐదింటిమీద తీసుకున్న చర్యలతోపాటు యీ ఆరవది ఆలోచన చేస్తుంది. అయితే మొదట ఐదింటికికూడా ఈ సంవత్సరం ఫండ్స్ లేనికారణంగా ప్రస్తుతం డిఫర్ చేయవలసివస్తోంది అనే అనుమానం కలుగుతోంది. ఆ పరిస్థితిలో తక్షణం దానిమీద తుది చర్య తీసుకోవడం కాని వెంటనే ఆ కాలేజీపై నిర్ణయం తీసుకోడం సాధ్యంకాదు.

శ్రీ వి. శ్రీకృష్ణ :—ఇప్పుడు యూనివర్శిటీ గుంటూరులో పెట్టాలని లాండ్స్ కూడా అక్వయిర్ చేశారు. అవి అన్నీ యిప్పుడు ఆపివేశారు. మధ్యలో గవర్నమెంటు పాలసీ యూనివర్శిటీ పెట్టడంకంటె యీ పోస్టుగ్రాడ్యుయేట్ సెంటర్స్ ఎక్కువపెడితే మంచిదని అక్కడక్కడ డిసిజన్స్ అవుతాయని నిర్ణయం చేసుకున్నట్లుగా వార్త వచ్చింది. దానికి పెట్టే డబ్బు అక్కడ పెట్టడానికి ఆగినప్పుడు కనీసం కొన్ని యిట్లాంటి కాలేజెస్ 11 పోస్టుగ్రాడ్యుయేట్ సెంటర్స్ అయినా డెవలప్ చేస్తే ఆ రాష్ట్రంనుండి విద్యార్థులు యితర రాష్ట్రాలకు పోయి చదవడంకంటే యిక్కడే అటువంటి అవకాశం ఉంటుంది కాబట్టి దానిమీద కన్సిడర్ చేస్తారా ? డబ్బులేదనే సాకుతో ఆగిపోతోంది.

శ్రీ బి. శ్రీరామమూర్తి :—వారు చెప్పినటువంటి అంశంలో ఉన్నటువంటి ప్రధానమైన ప్రిన్సిపుల్‌ను ప్రభుత్వం పూర్తిగా అంగీకరిస్తుంది. వారి పాయింట్‌ను పరిపూర్ణంగా అంగీకరిస్తున్నాను. ప్రత్యేకించి వేరే యూనివర్శిటీస్ పెట్టడం సాధ్యం

కానటువంటి కారణాలు అనేకం ఉన్నాయి. పోతే వాటినైనా యెందుకు అప్‌గ్రేడ్ చేయకూడదు? చేసే ప్రయత్నం సీరియస్‌గా చేయకూడదా? అంటే వీటిని అప్‌గ్రేడ్ చేయాలనేటటువంటి ఉద్దేశ్యంతోటే కొన్ని ప్రతిపాదనలు తీసుకోవడం జరిగింది. దాని నిమిత్తం వాటిని కొంతవరకు కన్సిడర్ చేయడం కూడా జరిగింది. ఆ రకంగా కన్సిడర్ చేసేటటువంటి సెంటర్స్‌లో ఒకటి బి. ఆర్. ఆర్. గవర్నమెంట్ కాలేజీ కాకినాడ, గవర్నమెంటు కాలేజీ కడప, గవర్నమెంట్ కాలేజీ నెల్లూరు, గవర్నమెంట్ కాలేజీ కరీంనగరం, గవర్నమెంటు కాలేజ నిజామాబాద్, 6 వది రాజమండ్రిలో యివ్వడం జరిగింది. ఈ ఐదు సెంటర్సులోను కన్సిడర్ చేయడం జరిగింది. మూడు యూనివర్శిటీ సెంటర్సులో ఒక్కొక్క యేరియా యూనివర్శిటీలో రెండేసి కాలేజీలు చొప్పున మూడు రెండ్లు ఆరు కన్సిడరు చేయగా ఒకదానికి మాత్రమే ప్రస్తుతం వచ్చింది. తక్కిన ఐదింటికి రాలేదు. ఈ 'ఐదింటతో' పాటు యివ్వడు యింకో కాలేజీ విజయవాడ గురించి కూడా ఆలోచన చేయమని అన్నారు. వీటి తాలూకు ప్రతిపాదన వచ్చింది. తరువాత వాటి గురించి కూడా ఆలోచన ప్రారంభం అయింది. అది కూడా ప్రభుత్వం దృష్టిలో ఉంది. ముందుగా నేను మనవిచేసేదేమిటంటే ధనాభావం చేతనే వెంటనే చర్య తీసుకోవడానికి అవకాశం లేకుండా పోతోంది. ఏమైనప్పటికి దానిమీద యేమైనా ప్రొవిజన్ కల్పించుకోడానికి ప్రయత్నం చేయాలని ప్రత్యేకించి ఆలోచన కూడా జరుగుతోంది.

శ్రీ వై. వెంకట్రావు (వేమూరు):—ఇది ముఖ్యమైన విషయం. కారణం యేమంటే పోస్టు గ్రాడ్యుయేట్ చేసుకోదలచుకున్న విద్యార్థులందరూ యితర యూనివర్శిటీలు మధ్యప్రదేశ్ బెనారస్ హిందూ యూనివర్శిటీ, ఉత్తర్ ప్రదేశ్ యూనివర్శిటీస్‌కు వెడుతున్నారు. ఇక్కడ మీరు ఆలోచిస్తామంటున్నారు. సీట్స్ దొరకవు. ఇక్కడ అవకాశం కల్పించనివారు కాబోతున్నారు. కాబట్టి మీదు వెంటనే ఒక నిర్ణయం తీసుకొని వాళ్ళందరికి పోస్టు గ్రాడ్యుయేషన్ చేసుకొనే అవకాశం వారికి కల్పిస్తారా?

శ్రీ బి. శ్రీరామమూర్తి:—అధ్యక్ష, యీ సంవత్సరానికి అయితే యివ్వడు సాధ్యం అయ్యేటట్లు కనపడడం లేదు. ఎందుచేతనంటే యిదివరకు ఒక యిబ్బంది వచ్చింది. ఇప్పుడు ఉన్నటువంటి ప్రొవిజన్ కూడా ప్రత్యేకించి ఉన్నటువంటి ఆర్థిక దుస్థితి కారణంగా అది చేసుకొనే పరిస్థితి యేర్పడింది. అందుచేత డెవలప్‌మెంట్ స్కీమ్స్‌కు కాని న్యూ డెవలప్‌మెంట్ స్కీమ్స్‌కు కాని అదనంగా డబ్బు అవలంబించడం కావడం లేదు. ఫైనాన్సెస్ లేవి కారణంగా వీటిని మెంటనే ఇంప్లిమెంట్ చేయడం సాధ్యం కావడం లేదు. అందుచేత యీ సంవత్సరానికి ఇచ్చే అవకాశం లేదు.

శ్రీ సి. వి. కె. రావు:—ఇంతకుముందు యీ పోస్టు గ్రాడ్యుయేట్ కోర్సు కొన్ని కాలేజీలలో పెట్టాలని నిర్ణయం చేశామని అన్నారు. ఆ సందర్భంలో కాకినాడ కూడా యిందులో ఉందని అన్నారు. కాకినాడ పోయిన సంవత్సరములోనే యింతకు ముందే నిర్ణయం చేసినమీద పోయిన సంవత్సరంతోనే ఆపి ప్రారంభించలేదు. 1972-73 లో ప్రారంభిస్తారా?

శ్రీ బి. శ్రీరామమూర్తి :— 1972-73 లో ముందుగా దానికి కొన్ని ఫార్మాలిటీస్ ఉన్నాయి. ఇవి అన్నీ ఫుల్‌ఫిల్ చేయాలి. కాకినాడ కాలేజీకి సంబంధించి అవన్నీ ఫుల్‌ఫిల్ చేయడం జరిగింది. ముందు డి.పి.బి. లెవెల్‌లో దానిని గురించి క్షుణ్ణంగా పరిశీలన చేయడం జరిగింది. తర్వాత వైస్ ఛాన్స్‌లర్‌తో డిస్కస్ చేయాలి. అక్కడ డిస్కషన్ జరపబడింది. ది లైన్ యీజ్ క్లియర్. ధనాభావంవల్ల యిటువంటి సమస్య యీ కాలేజీకి కూడా పర్తిస్తుంది. ఆ ప్రశ్న దగ్గరే ప్రస్తుతం ఆగింది.

శ్రీ వంకా సత్యనారాయణ :—విజయవాడలో ఆ జిల్లాలోని చుట్టుప్రక్కల విద్యార్థులయొక్క ప్రెషర్, సంఖ్య దృష్ట్యా కూడా ఫస్టు లిస్టులోనే తయారు కావలసి ఉంది. ఎందుచేత రాలేదంటే ధనాభావం అంటున్నారు. ఈ డబ్బు అంతా మొత్తం రాష్ట్ర ప్రభుత్వమే పెట్టుకోవాలా ? లేకపోతే సెంట్రల్ యూనివర్శిటీవాళ్లు యేమైనా యిస్తారా ? గవర్నమెంటు యేమైనా యిస్తుందా ? మనకు యెంత వాటా ఉంది ?

శ్రీ బి. శ్రీరామమూర్తి :—ఇప్పుడు యీ సెలెక్టు చేసినటువంటి 6 కాలేజీలలో విజయవాడది యెందుకు రాలేదు ? యెందుకు రాలేదంటే గవర్నమెంటు కాలేజస్‌లో ఒక రకమైనటువంటి కన్సిడిరేషన్ చేశారు. అక్కడ ఉన్నటువంటి విద్యార్థుల సంఖ్య ఒకటి, రెండవది అక్కడనుండి పోస్టు గ్రాడ్యుయేట్ సెంటర్సుకు పెడుతున్నటువంటి విద్యార్థుల సంఖ్య ఒకటి, అక్కడ సమీపంలో ఫెసిలిటీస్ లేకపోయినట్లయితే ఎక్కడ ఫెసిలిటీస్ ఉన్నాయో ఎక్కడ లేవో ముందు యివ్వాలనేటటువంటిది ఒకటి. ఇలాగ కొన్ని క్రైటీరియాలు తీసుకొని అప్పట్లో ఆలోచన చేయడం జరిగింది. ఆ రకంగా తీసుకున్నప్పుడు విజయవాడ గురించి ఆ రోజున యీ అభిప్రాయం రాలేదు. ఒక ప్రపోజల్ లేకపోయింది. దానికి సంబంధించినటువంటి మొత్తం ఖర్చు అంతా రాష్ట్ర ప్రభుత్వమే భరించవలసి ఉంటుంది. దానిని యేర్పాటు చేసేందుకు కొంత గ్రాంట్ అక్కడనుంచి వచ్చే అవకాశం ఉంది. యేమైనప్పటికి దానికి కావలసినటువంటి డబ్బు దాదాపు బాగానే అవుతుంది. కాబట్టి యిదివరకు ప్రొవైడ్ చేసినటువంటి డబ్బు కట్ కావడంవల్ల అది చేయడానికి అవకాశం లేకపోయింది.

JUNIOR COLLEGE AT GURAJALA

198—

*23 Q.—Sarvasri M. Nagi Reddy and Vanka Satyanarayana:—Will hon. the Chief Minister be pleased to state:

(a) whether the Government are aware of the fact that there is no Junior College at Gurazala, which is the headquarters of Palnad taluk, in Guntur District;

(b) whether representations have been received by the Government from the public for starting a Junior College there;

(c) if so, the action taken by the Government thereon; and

(d) whether the Government propose to open a Junior College atleast in the ensuing academic year ?

Sri B. Sreeramamurthy :—(a) Yes, Sir.

(b) Yes Sir.

(c) There is no immediate need for starting a Junior College at Gurajala as the Government Degree College at Macherla is serving the needs of the Taluk.

(d) No, Sir.

శ్రీ ఎమ్. నాగిరెడ్డి :—ఇప్పుడు గురజాల పల్నాడు తాలూకాకు హెడ్ క్వార్టర్. రెండవ విషయం — యిదివరకు గురజాలలో సెవెంత్ ఫారమ్ ఉండేది. జూనియర్ కాలేజలు అయిన తర్వాత ఆ సెవెంత్ ఫారమ్ కూడా తీసివేసి మరల సెవన్ క్లాస్‌లోకి వచ్చింది. అంటే డీ గ్రేడ్ చేస్తున్నారు. అందుకని యిది కేంద్రం. అందుచేత దయచేసి యిప్పటికైనా కాలేజీ పెట్టడానికి ఆలోచన చేస్తారా ?

శ్రీ బి. శ్రీరామమూర్తి :—ఇప్పుడు యీ కోర్సులమీద చిన్న చూపు కాని నిర్లక్ష్యం కాని కాదు. ఇక్కడ ఉన్నటువంటి స్థానిక ప్రజల సదుపాయం నిమిత్తం యేమైనా ఉన్నత విద్యకు అవకాశాలు ఉన్నాయా ? ప్రస్తుతానికి మాచెర్లలో ఒక కాలేజీ ఉంది. అది ఫుల్ ఫ్లెడ్జ్ కాలేజీ. డిగ్రీ కాలేజీ. 20 మైళ్ల దూరంలోనే ఉంది. అక్కడ కాలేజీ ఉండగా యిక్కడ వెంటనే పెట్టడానికి వీలు ఉందా అది ఉన్నటువంటి సమస్య. దానికి ప్రస్తుతం అవకాశాలు యేమీ లేవని మాత్రం మనవి చేశాను. ఇప్పుడు గురజాలకు శాశ్వతంగా అవకాశం లేకపోతే అంటే పోయే ప్రశ్న కాదు. ప్రస్తుతం యిక్కడ వెంటనే జూనియర్ కాలేజీ పెట్టినప్పుడు యింకొక యిబ్బంది వచ్చే పరిస్థితి ఉంది. నెల్లూరు కాలేజీలో స్ట్రెన్‌గ్త్ పడిపోయే ప్రమాదం ఉంది. ఇక్కడ స్ట్రెన్గ్తు ఎంతవరకు ఉంటుందో తెలియని పరిస్థితి కాక పోయినా అప్పుడు యిమీడియేట్ ఫెసిలిటీస్ మాచర్ల నుంచి వారికి కలుగుతున్నాయి. కాబట్టి దానిని గురించి ప్రస్తుతం ఆలోచనలో లేదు. తరువాత అది ఆలోచించవలసి ఉంటుంది.

శ్రీ సి. వి. కె. రావు :—గురజాలదే కాని, యిప్పుడు వచ్చినటువంటిది యేమిటంటే వాటికి ముందు సెవెంత్ ఫారమ్ వరకే ఉన్నది కదా. ఆ సెవెంత్ ఫారమ్‌ది పదివ క్లాస్ క్రింద చేశారు. ఈలోగా వచ్చి ఉండాలి. ఈలోగా 20 మైళ్ళ ప్రాంతంలో అంతకు ముందు ఉన్నట్లయితే సెవెంత్ ఫారమ్ వరకు ఉన్నది. కమీక జూనియర్ కాలేజీకి ఉండవలసిన లక్షణం దానికి ఉన్నదన్న మాట. చాలామంది అడ్మిషన్స్ లేకుండా ఉన్నారు. పరిశీలిస్తారా అని మంత్రిగారిని అడుగుతున్నాను.

మిస్టర్ స్పీకర్ :—కండిషన్స్ డిమాండ్ చేస్తే మాస్తాము అని వెబుతున్నారు కదా.

MEDIUM OF INSTRUCTION IN JUNIOR COLLEGES

199—

* 5-E. Q.—Smt. G. Kamala Devi (Pamarru) :— Will hon. the Chief Minister be pleased to state :

(a) whether the Government will consider to allow the students of Junior Colleges to choose their medium of instruction without imposing any restrictions; and

(b) whether the Government will also consider to introduce parallel English medium sections in all the Junior Colleges situated at least in the District Headquarters?

Sri B. Sreerama Murthy:—(a) No, Sir.

(b) No, Sir. Parallel Sections in English medium are however being permitted in select Junior Colleges with reference to the number of students seeking admission in English medium.

శ్రీ డి. వెంకటేశం :—అధ్యక్ష, ఈ జూనియర్ కాలేజస్ పెట్టడంవల్ల వాళ్ళ స్థాయి పూర్తిగా పడిపోయినాయి. కాని ప్రభుత్వం ఈ పనులకు వారికి కావలసినటు వంటి మీడియం ఆఫ్ ఇన్‌స్ట్రక్షన్స్ తీసుకొనే అవకాశం కల్పించాలంటే వారు లేదుఅన్నారు. ఏదో సెలక్టెడ్ కాలేజెస్‌లో స్ట్రెన్‌గ్త్‌నుబట్టి మేము ...There are many representations from the people asking for parallel sections in every Junior College. So, will the Government at least consider providing parallel sections of English wherever they are required? మీడియం సెక్షన్ అక్కడ పెడుతున్నాము అన్నారు. కాని మన విద్యాబోధన తెలుగు చేసుకుంటే యేవృత్తికి పోవలసినా అక్కడ ఇంగ్లీషు అవసరంవుంది.

శ్రీ బి. శ్రీరామమూర్తి :—దీని విషయంలో బేసిక్‌గా ప్రస్తుతం తీసుకునే టటువంటి ఒక ప్రధానమైన నిర్ణయాన్ని ముందుగా నేను మనవిచేయవలసి వుంటుంది. ఇందులో ఏమనిఉంది అంటే వారు ఇంటర్‌మీడియట్ కోర్సుకి ఎవరుఅయితే ఎలిజిబుల్ అవుతారో వారు ఇంటర్‌మీడియట్ కోర్సుకు ఎలిజిబుల్ అయ్యేందుకు పాస్ అయ్యే పరీక్షలు ఏ మీడియమ్‌తో పాస్ అయ్యారో ఆ మీడియం ఆఫ్ ఇన్‌స్ట్రక్షన్‌లో ఇంటర్‌మీడియట్ చదువుకునే అవకాశం కల్పించాలి. ఇది ప్రభుత్వం తీసుకున్న బేసిక్ డెసిషన్. అటువంటప్పుడు ఇంగ్లీషు, ఉర్దు, హిందీ, మరాఠీ, కన్నడ, టేమిల్ వగైరా ఇందులో ఏదోఒక మీడియమ్‌తో వారు అక్కడ ఇంటర్ మీడియట్‌కు వచ్చేదానికి పరీక్ష పాస్ అయి వుంటారు. ఆ మీడియంలోనే వారికి ఫెసిలిటీస్ ప్రతి జూనియర్ కాలేజీలోను కల్పించడం అంటే సాధ్యంకాదు. అందుచేత కొన్ని సెలక్టెడ్ జూనియర్ కాలేజెస్‌లో ఇటువంటి సౌకర్యాలు కల్పించడం జరిగింది. ఆ కాలేజెస్‌లోమాత్రం విధిగా అటువంటివి ఉంటాయి కాబట్టి అక్కడమాత్రం ఈ అవకాశాలు ఉన్నాయిగాని తక్కినచోట్ల లేవు.

Mr. Speaker:—Does it mean that if there is English medium in X Class and there are students who passed X Class in English medium, you will create parallel sections in the Junior Colleges?

శ్రీ బి. శ్రీరామమూర్తి :—ఇప్పుడు ఇంగ్లీషు మీడియంకు ఎక్కడ ఎక్కడ అయితే చదువుచెప్పడానికి అవకాశంవుంది. ఆ కాలేజస్ పేర్లు ఇవి—ఇంగ్లీషు మీడియం స్కూళ్ళు ఆంధ్ర సర్కిల్‌వి 14 పేర్లు నాదగ్గర వున్నవి. ఉదా—మెస్సర్స్ ఎ.పి ఎన్ కాలేజి, విజయవాడ. సెంటు జోసఫ్ కాలేజ్ ఫర్ వుమెన్, విశాఖపట్నం.

ఆంధ్ర లైలా కాలేజి, విజయవాడ. ఈ కాలేజీలలో ఇంగ్లీషు మీడియంలో తిరిగి చేర్చుకునే అవకాశంవుంది. ఇదికాక ఇంకోకాలేజీలో చేర్చుకోవాలంటే ఈ అవకాశంలేదు.

శ్రీ డి. వెంకటేశం :—ఎక్కడఆఫసరమో అక్కడ చెప్పారము అన్నారు. ఇప్పుడు బొత్తిగా ఆ ఆపర్చ్యునిటీ పిల్లవాడికి మనం ఇవ్వడంలేదు కాబట్టి పిల్లలపైన మనం రుద్దుతున్నాము అన్నమాట. ఈ త్రి లాంగ్వేజి ఫార్ములా పెట్టి. Sir, there are some high schools which are having parallel English medium sections and these student have to prosecute their studies in English medium. For instance, in the high school at Kuppam, there are parallel sections in all classes and yet there is no English medium in the Junior College. So, will the Government consider starting parallel English sections at least in those places which are having English medium sections in High Schools so that the students can continue their studies in English medium in the Junior College?

శ్రీ బి. శ్రీరామమూర్తి :—ఇదే నేను మనవిచేశాను. ప్రభుత్వం తాలూకు బేసిక్ పాలసీకూడ తమరు ప్రత్యేకించి మళ్లీ గుర్తు తెచ్చుకోవాలి. ఈ కాలేజీ తరగతులు కూడా బోధనా భాషగా తెలుగు మాత్రమే ఉండాలి అన్న సంకల్పంతో ప్రధానమైన నిర్ణయం తీసుకోబడింది. అయినప్పటికీ కొన్ని సందర్భాలలో కొంత ప్రావిజన్ క్రియేట్ చేయవలసిన అవసరం ఏర్పడింది. In view of the demand ప్రభుత్వం కూడ కొంత రిలాక్స్ చేసి ఇంగ్లీషు మీడియంలో కూడా ఇన్‌స్ట్రక్షన్ ఇచ్చే దానికి కొన్ని కాలేజస్‌లో ఫెసిలిటీస్ క్రియేట్ చేయవలసి వచ్చింది. బ్రాడ్ పాలసీ తెలుగు మీడియమ్ లోనే కాలేజి ఎడ్యుకేషన్ ఉండాలి. కాబట్టి ప్రతి స్కూల్‌లోను ప్రతి కాలేజీలోను ఇదే అవకాశం కల్పించే ఉద్దేశం ప్రభుత్వానికి లేదు. పోతే కొన్ని చోట్ల ఈ చేంజి ఓవర్ వచ్చినప్పుడు ఈ ట్రాన్సిషన్ పీరియడ్ కొంతవరకు వారికి ఒక మార్గాన్ని కల్పించవలసిన అవసరం ఉంది. కాబట్టి కొన్ని కాలేజస్‌లో మాత్రమే ఇది కల్పించడం జరిగింది. దాన్ని ఇంకా ఎక్స్‌టెండు చేసే ఆలోచనలు ఏమీ ప్రస్తుతం ప్రభుత్వానికి లేవు.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి :—మంత్రిగారి ప్రకటన చాలా విచారాన్ని కలిగిస్తుంది. తీవ్రమైన ఆందోళనను కూడ కలిస్తుంది. ఎందువల్లనంటే 10 వ క్లాసు విద్యార్థి ఇంగ్లీషు మీడియంలో చదువుకుంటేనే ఇంటర్ మీడియట్‌లో ఇంగ్లీషు మీడియంలో చదవాలని వీళ్ళకడ ఉంది. ఇంతకుముందు ఎస్. ఎస్. ఎల్. సి. కూడా తెలుగు మీడియంలో చదివి ఇంటర్ మీడియట్ ఇంగ్లీషు మీడియంలో చదివే వారు. ఇప్పుడు క్రొత్త పంధా త్రొక్కుతున్నారు. నిజంగా అరాచకంగా తయారవు తుంది. ఉన్న సెక్షన్‌ను ఎత్తేస్తున్నారు. గత సంవత్సరం గూడూరు కాలేజీలో ఇంటర్‌కి ఇంగ్లీషు మీడియం సెక్షన్ ఉంది. ఈ సంవత్సరం అది ఎత్తేస్తున్నారు. కవీసం ఉన్నవి అన్నా ఎత్తేయకుండా నిలుపుతారా? ఈ క్రొత్త పద్ధతి ప్రవేశపెట్టి అన్యాయం చేయకుండా ఈ స్టూడెంట్స్‌ను కాపాడతారా. జూనియర్ ఇంటర్ మీడియట్‌లో కవీసం ప్రతిచోట ఒక ఇంగ్లీషు మీడియం సెక్షన్ లేకపోతే అన్యాయంగా ఉంటుంది. ఇతర రాష్ట్రాలతో కూడా మనం కంప్లీట్ చేయలేకుండా పోతాము. competitive examinations లో.

శ్రీ బి శ్రీరామమూర్తి :—ఈ బాధ అంతా ఎందుకు కలుగుతోంది అంటే ముందు తెలుగుతోటే ఈ హైస్కూల్స్ క్లాసెస్‌లో పరీక్ష పాస్ అయి ఇంగ్లీషు మీడియంలో కాలేజీలో చదివినపుడు ఈ బాధ లేక పోయేది. హైస్కూల్స్ తరగతులలో ఇంగ్లీషులో చదివి అక్కడ కాలేజి క్లాసులో తెలుగులో చదవమన్నప్పుడు ఈ బాధ వస్తోంది. ఈ బాధ రావడంలో అక్కడ ఆ భాష అన్నది అని ప్రధానంగా నేను emphasise చేస్తున్నాను హైస్కూల్ తరగతులన్నీ తెలుగు మీడియంతో పాస్ అయినప్పుడు ఇంగ్లీషుతో చదివాము గదా కాలేజిలో. ఇప్పుడు ఇంగ్లీషులో చదివాము గదా కాలేజిలో. ఇప్పుడు ఇంగ్లీషులో చదివాము హైస్కూల్స్‌లో. తెలుగులో చదవడానికి we are not prepared అది ఉన్న పరిస్థితి. నిజమే. అందులో కొందరికి ఉన్న అబ్జక్షన్ గాని లేకపోతే for certain valid reasons వారు అది కావాలి అనుకోపోవడం గాని కారణాలు ఉండవచ్చు. కాని ప్రభుత్వం పాలసి ఏమిటి అంటే ప్రతిచోట తెలుగు మీడియంలో విధిగా ఇన్‌స్ట్రక్షన్స్ ఉన్నాయి. ప్రత్యేకించి కొన్ని కాలేజీలలో మాత్రమే ఇంగ్లీషులో ఇన్‌స్ట్రక్షన్స్ ఉన్నాయి. ఇది ఉన్న పరిస్థితి.

శ్రీ బి. రత్నసభాపతి :—జూనియర్ ఇంటర్‌మీడియట్ వరకు తెలుగు ఇంటర్‌డ్యూస్ చేశారు. కొన్ని కాలేజస్‌లో ఇంగ్లీషు మీడియం ఉంది. కొన్ని కాలేజస్‌లో తెలుగు మీడియమ్ ఉంది. ప్రొఫెషనల్ కోర్సుకు తెలుగు మీడియంలో చదివిన కుర్రాళ్లు వెళ్ళినప్పుడు అక్కడ తెలుగులోనే వాళ్లకు విద్యాభ్యాసం చేయిస్తారా ? లేక ఇంగ్లీషులో చేయిస్తారా ? అటువంటప్పుడు తెలుగు చదువుకుని వెళ్ళిన కుర్రవాళ్ళకు will not they be facing a problem.

Sri B. Sreerama Murthy :—It is a very important question. Ultimately it leads to a policy matter. If you so permit; it may be done separately and I may not be able to sufficiently answer this question while answering the supplementaries. This is my humble submission.

శ్రీ బి. రత్నసభాపతి :—మెడికల్ కాలేజస్‌కుగాను ఈ ఎన్‌క్రెన్స్ పెట్టు—

మిస్టర్ స్పీకర్ :—నీ ప్రశ్న అర్థం అయింది. జవాబు చెప్పడం ఇబ్బందిగా ఉంది. because it is a matter of policy.

శ్రీ బి. రత్నసభాపతి :—మరి ఎట్లా మినిష్టరు గారికే చేయడానికి ఇబ్బందిగా ఉంటే ప్రాబ్లెమ్‌ను ఫేస్ చేయవలసిన స్టూడెంట్స్‌కి ఎట్లా ఉంటుంది చెప్పండి ?

Mr. Speaker :—There are two possiblities. One thing is on the Education Demand, you can take this up The other thing is if you so desire and if you still insist..

శ్రీ బి. రత్నసభాపతి :—ఎడ్యుకేషన్ డిమాండు వచ్చినపుడు రైజు చేస్తాము. ఆమక్కోండి. ఇక్కడ ఇంకొక ప్రాబ్లమ్ ఉంది. ఇంకొక ఇంట్రికసీ ఉంది. మెడికల్ కాలేజీలో వాళ్లకు ఎన్‌క్రెన్స్ పెట్టు అని ఒకటి పెడుతున్నాము. పెట్టినపుడు తెలుగులో కూడా స్టూడెంట్స్ అప్లియర్ కావచ్చునని ఒక possibility చ్చారు. అటువంటప్పుడు—

Mr. Speaker :—I did not complete what I wanted to say to the House. As pointed out, one possibility is to raise this during discussion on the Education Demand. The second thing is..

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి :—ఎడ్యుకేషన్ డిమాండు కొరకు—

మిస్టర్ స్పీకర్ :—నేను చెప్పబోయేది ఏమిటి అంటే మీరు వేసే ప్రశ్నలు పురస్కరించుకొని చీఫ్ మినిస్టర్ హౌసులో ఉండి ఆయన ఏదైనా పాలసీ ఆన్సర్ చేస్తాడేమో మీకు అవకాశం కల్పించడానికి ఈ ప్రశ్న ఆయన వచ్చిన రోజున పోస్టుపోన్ చేస్తాను అని చెప్పబోతున్నాను.

శ్రీ వి. రత్నసభాపతి :—ఇంతవరకు దానిపైన ఒక పాలసీ అన్నది చేయలేదు.

మిస్టర్ స్పీకర్ :—అది కూడ వారిని అడగవచ్చు.

శ్రీ డి. వెంకటేశం (కుప్పం) :—ఈ విద్యా విధానంకు మన ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన తరువాత జరిగిన అన్యాయం ఇక దేనికి జరగలేదు. మంత్రులు వారి పాలసీ మాటిమాటికి మారుస్తూ డిక్టేషన్ పద్ధతి లేదు. ఇంగ్లీషు అక్కరలేదు. పరీక్షలు పాస్ చేస్తాము. అని చెప్పే స్టూడెంట్స్‌ను ఈరోజు కేర్ ఆఫ్ ప్లాట్‌ఫామ్‌గా తయారు చేసే ఈ ప్రభుత్వాన్ని ఏమి అనాలో నాకు అర్థము కాకుండా ఉంది.

మిస్టర్ స్పీకర్ :—మిస్టర్ వెంకటేశం అక్కడ ఘోరమైన అన్యాయం ఎట్లా ఉన్నా నాకు ఘోరమైన అన్యాయం చేస్తున్నావు ప్రశ్నల సమయం అంతా తీసుకొని, పాలసీ విషయంలో మాట్లాడుతూ. తరువాత మాట్లాడుదువు.

STARTING OF GOOD SCHOOLS ON THE PATTERN OF PUBLIC SCHOOLS

210—

*695 Q.—Sri M. Nagi Reddy :—Will the hon. Minister for Education and Cultural Affairs be pleased to state:

(a) whether the Government have started some Good Schools on the Pattern of Public Schools;

(b) if so, the names of the places where they have been started already;

(c) whether there are any proposals with the Government to start similar schools in some more places in the state; and

(d) if so, where and when they will be started?

Sri B. Sreerama Murthy:— (a) & (b) One Residential School at Sarvail in Nalgonda District under the auspices of Residential Schools Society.

(c) & (d) The Residential Schools Society has been authorised to establish Residential Schools at Kodigenahalli, Hindupur Taluk, Anantapur District and another at Tadikonda in Guntur District during 1972–73.

శ్రీ వి. సత్యనారాయణ :—ఇప్పుడు యిలాంటి స్కూల్స్ జిల్లాకు ఒకటి పెట్టాలని పత్రికలలో వచ్చింది, అది వాస్తవమా ? రెండవ విషయం యేమిటంటే యిప్పటికే ఎక్కడయితే కాలేజీలు యెక్కువగా ఉన్నవో ఆ చుట్టుప్రక్కల 10, 15 మరల అక్కడనే యీ స్కూల్స్ పెడుతున్నారు. అందుకని కొంచెం రిమోట్‌గా ఉండేటటువంటి తాడికొండలో అమరావతిలో, గుంటూరులో దాని చుట్టుప్రక్కల 10, 15 కాలేజీలు ఉన్నవి. ఇవి మరల అట్లాగే పెట్టేబదులు పల్నాడులో, వినుకొండలో, నాగార్జునసాగర్‌లో యీ విధంగా మూలపడిన ప్రాంతాలకు తీసుకుపోతే ప్రయోజనం ఉంటుంది కదా. ఆ విధంగా అన్నీ ఆలోచిస్తారా ?

శ్రీ బి. శ్రీరామమూర్తి :—ఇప్పుడు వారు చెప్పినటువంటిది విధిగా దృష్టిలోనికి తీసుకోవలసిన విషయమే. ఇందులో ఉన్న కండిషన్స్ యేమిటంటే పట్టణాలలోను, మునిసిపల్ నగరాలలోను యిటువంటి స్కూల్స్ పెట్టకూడదు. ఈ స్కూల్స్ దేనికి, talented children రూరల్ ఏరియాస్‌లో ఉన్నవారికి, వారికి ప్రోత్సాహం కల్పించడానికి అని. అందుచేత రూరల్ ఏరియాలో మాత్రమే పెట్టాలని, రూరల్ ఏరియా అని స్ట్రిక్టుగా ఆ కండిషన్స్ సేటిస్‌ఫై అయినప్పటికి అక్కడ అన్ని ఫెసిలిటీస్ ఉండి నగర లక్షణాలు ఉండి కాలేజీ వసతి పరిస్థితులు ఉంటే అక్కడ పెట్టకుండా యింకొక నగరానికి ప్రాధాన్యం యివ్వడం మంచిది. ఆ క్వశ్చన్‌తో నేను పూర్తిగా అంగీకరిస్తున్నాను. పోతే దానికో కొన్ని కండిషన్స్ ఉన్నాయి. వారు ముందుకు రావాలి, కొన్ని బిల్డింగ్స్ కట్టాలి, కొంత డబ్బు ప్రజలనుంచి సేకరించాలి ఇటువంటి పరిస్థితి ఉంది. బహుశ యిటువంటిదే జరుగుతోంది. In any case, Sir, certainly the point of view of the hon. Member will be taken into consideration.

శ్రీ వి. సత్యనారాయణ :—ఈ పబ్లిక్ స్కూల్స్‌లో స్టూడెంట్స్‌ను చేర్చుకోవడానికి అర్హతలు యేమిటి ?

శ్రీ బి. శ్రీరామమూర్తి :—ఇప్పుడు యిందులో ఒక ఎంట్రన్స్ ఎగ్జామినేషన్ జరుగుతోంది. 1. కామన్ స్టేట్ లెవెల్ స్కాలర్‌షిప్స్ ఎగ్జామినేషన్ ఒకటి జరుగుతోంది. స్టేట్ లెవెల్‌లో యిది 8వ తరగతికి సంబంధించింది. అదే రకంగా డిస్ట్రిక్టు లెవెల్‌లోను, బ్లాక్ లెవెల్‌లోను 5వ తరగతికి సంబంధించిన మేరకు ఎగ్జామినేషన్ జరుగుతోంది. ఈ ఎగ్జామినేషన్‌లో ఎక్కువ మార్కులు వచ్చిన ప్రతీబ్లాక్ నుంచి యిద్దరిని సెలెక్టు చేయడం జరుగుతోంది. అందులో ఫస్టు అండ్ సెకెండ్ ఆ యిద్దరు వచ్చినటువంటి స్టూడెంట్స్‌ను మాత్రమే స్కూల్స్‌లో అడ్మిషన్ యివ్వాలని నిర్ణయం తీసుకున్నారు. దీనివల్ల 21 బ్లాక్స్ నుంచే బ్లాకుకు యిద్దరు చొప్పున 642 మందిని యీ రూపంలో సెలెక్టు చేసివారు. 642 మందిని యిప్పుడు అబ్జార్బ్ చేయడానికి అవకాశం లేదు. కాబట్టి డిస్ట్రిక్టులో అప్పుడు ఉన్నటువంటి పరిస్థితులను బట్టి ఆ 642 మందిలో మొదటి 40 మందికి మాత్రమే యీ సంవత్సరం యివ్వడం జరుగుతోంది. అంతుచేత బ్లాకు లెవెల్‌లో రెండవ ఎగ్జామినేషన్, డిస్ట్రిక్టు లెవెలులో ఒక ఎగ్జామినేషన్ యీ రెండు కలిపి 5వ తరగతికి సంబంధించిన మేరకు స్టేట్ లెవెలు ఎగ్జామినేషన్ 8వ తరగతికి సంబంధించిన

మేరకు యీ రెండు ఎగ్జామినేషన్స్ వల్ల కేండిడేట్స్‌ను సెలెక్టు చేస్తారు. ఆన్ ది బేసిస్ ఆఫ్ మెరిట్.

శ్రీ సి వి. కె. రావు :—ఇప్పుడు యిందులో పబ్లిక్ స్కూల్స్ పేట్రన్ గుడ్ స్కూల్స్ అన్నట్లుగా ఉన్నది. మిగిలినవి అన్నీ బేడ్ స్కూల్స్ అన్న మాట యేనా ? ఈ రాష్ట్రంలో ఉన్నటువంటి మిగిలిన స్కూల్స్ అన్నీ కూడా బేడ్ స్కూల్స్ అనా, అది ఒకటి చెప్పాలి. రెండవ విషయం ఎంట్రన్స్ ఎగ్జామినేషను పెడుతున్నాము, ఆ స్టూడెంట్సును సెలెక్టు చేస్తున్నాము. ఆ సెలెక్టు చేసిన స్టూడెంటుకు ప్రత్యేకంగా స్కూల్స్ పెడుతున్నాము అంటున్నారు. నిజంగా ఎడ్యుకేషను సిస్టమ్‌లో విద్యార్థిని, మామూలు ఏవరేజి విద్యార్థిని కూడా బెస్టు విద్యార్థిగా చేయాలనే ఉద్దేశ్యమా ? బయటి బాగా ఉన్నవాడిని తీసుకుపోయి స్కూలులో పెట్టి యిది గుడ్ స్కూలు అనే ఉద్దేశ్యమా ? దానిమీద కూడా క్లారిఫికేషను చేయాలి.

శ్రీ బి. శ్రీరామమూర్తి :—ఎక్కిన స్కూల్స్ అన్నీ బేడ్ స్కూల్సేనా యిది వారికి వచ్చినటువంటి ప్రశ్న. This is a good question and this refers to a good school also just as the adjective 'good' relates to the school. It does not mean that other schools are bad. ఇప్పుడు యిందులో ఉన్నది గుడ్ స్కూల్స్ అంటే ఒక ఉద్దేశ్యం ఉంది. గవర్నమెంటు ఆఫ్ ఇండియా స్కీము యేమిటంటే ఒక్కొక్క విద్యార్థికి సంబంధించినమేరకు సంవత్సరానికి ఒక పెయ్యిరూపాయలు స్కాలర్‌షిప్ అవార్డు చేయాలని కేంద్ర ప్రభుత్వం స్కీము. గుడ్ స్కూలింగ్ ఫెసిలిటీస్ రాష్ట్రప్రభుత్వం కల్పిస్తే బాగుంటుందని, చేయవలసిందంటుందని వారి సూచన. స్కూలింగ్ ఫెసిలిటీస్ అంటే దగ్గరలో ఉన్నటువంటి ఒక గుడ్ స్కూల్ వారికి పంపించే ప్రయత్నం చేయాలి. లేదా మనం వేరే ఒకస్కూల్ పెట్టడానికి ప్రయత్నం చేయాలి. ఈ రకంగా ఆలోచించి ప్రభుత్వంయేమి అనుకున్నారంటే వేరే రెసిడెన్షియల్ స్కూలు పెట్టడానికి మనంతట మనం ప్రయత్నం చేద్దాము. ఇచ్చినటువంటి 1,000 రూపాయలు కాకుండా మనం 2,400 రూపాయలు ఆ విద్యార్థిమీద ఖర్చు పెడదాము. అంటే దాదాపు మొత్తం 3,400 ఆ విద్యార్థి మీద ఖర్చు అవుతుంది. అది పబ్లిక్ స్కూలు పేట్రన్‌లో నడవబోతున్నటువంటి యీ గుడ్ స్కూల్ అనడంలో ఉన్నటువంటి ఉద్దేశ్యం. ఆ రకంగా దానిని నిర్వహిస్తే బాగుంటుంది. They will be sent to other schools, schools of preference of the students or the schools suggested by the D. E. O. ఎక్కడికి వెళ్ళినప్పటికి వారికి సంవత్సరానికి ఆ 1,000 రూపాయలు స్కాలర్‌షిప్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియానుంచి వస్తుంది.

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులు రెడ్డి :—ఈ రెండు స్కూల్స్‌కు పీపుల్ కంట్రిబ్యూషన్ యెంత యిన్‌సిస్టు చేశారు అంటే భవనాల రూపములో అయితేనేమీ, డబ్బు రూపంలో అయితేనేమి, ప్లే గ్రౌండు రూపంలో అయితేనేమి యితర మెటీరియల్ విషయంలో అయితేనేమి యెంత యిన్‌సిస్టు చేశారు ? ప్రజలు నుంచి యెంత వచ్చింది ?

Sri B. Sreeramamurty :—It is a matter of detail. The necessary particulars are not available. If the Member wants it I shall see that the answer is furnished to him.

శ్రీ వి. సత్యనారాయణ :—ఇప్పుడు మంత్రిగారు గుడ్ స్కూల్స్ కోసం గుడ్ క్వశ్చన్ అన్నారు, ఈ జవాబు మాత్రం చాలా బేడ్‌గా వుంది. రెండు సంవత్సరాలనుంచి ప్రతీ బ్లాక్‌లో కూడా సెలెక్షన్ అయిపోయింది. వాళ్లకు ఒక రూపాయికూడా స్కాలర్‌షిప్ యివ్వలేదు. రెండు సంవత్సరాలనుంచి కూడా పాస్ అయినటువంటి రిజల్టు చెప్పకుండా వారి దగ్గర పెట్టుకుని కూర్చున్నాడు. రిజల్టు అనౌన్స చేయలేదు. అటువంటి పాస్ అయిన వారి గతి యేమిటి? సెకండ్ ఎగ్జామినేషన్ కండక్టు చేశారు ఫస్టు ఎగ్జామినేషన్ పాస్ అయినవారికి స్కాలర్‌షిప్స్ యిస్తారా?

శ్రీ బి. శ్రీరామమూర్తి :—నా ఆన్సర్ బాగాలేదు, వారి క్వశ్చన్ బాగా ఉందని చెప్పడానికి తయారుగా ఉన్నాను. పోతే ప్రత్యేకించి దానిని గురించి By way of Call-attention motion or so, he raised a separate topic also దానిమీద జవాబుకూడా చెప్పబోతున్నాను. మొదటిసారి జరిగినటువంటి పరీక్షలలో అందరికీ దాదాపు యివి యిప్పుడు యివ్వబడి ఉంటుంది. లేదంటే దానిమీద చర్యలు తీసుకోబోతున్నాయి. అది మరల జవాబు చెప్పేనాటికి యిచ్చామని వస్తుందనికూడా నేను ఆనుకుంటున్నాను.

Sri C. V. K. Rao :—My point is, where the student is of average standard, the school should aim that the boy should become a first class boy What are the efforts that the Government are going to make in that direction.

శ్రీ బి. శ్రీరామమూర్తి :—ప్రతి పాఠశాల మనము అనుకున్న ఉన్నత ప్రమాణం వచ్చేదానికి ప్రభుత్వం ప్రత్యేకించి తీసుకుంటున్న తీసుకోబోతున్న చర్యలు గురించి యీ ప్రశ్న పరిధిలో వివరించడం సాధ్యం కాదు. పోతే గవర్నమెంటు ఆఫ్ ఇండియా స్కీము గురించి మరల వారి దృష్టికి తీసుకువస్తున్నాను. రూరల్ యేరియాస్‌లో ఉన్న బేలెంటెడ్ పిల్లలను పికప్ చేసి వారికి ప్రత్యేకించి ప్రోత్సాహం కల్పించాలనే ఉద్దేశ్యంతో వారే ఒక పథకం వేసుకున్నారు. ఆ పథకం క్రింద ప్రత్యేకించి వ్యయోజనం యేమిటి? వారికి 1,000 రూపాయలు యిచ్చి వారిని మంచి స్కూల్‌కు పంపించి గుడ్ స్కూలింగ్ ఫెసిలిటిస్ కల్పించి వారికి శిక్షణ కల్పించడము అన్నది మనవి చేశాను.

శ్రీ సి. హెచ్. పరశురామనాయుడు (పార్వతీపురం) :—అధ్యక్ష, యీ మంచి స్కూల్స్ చాలా ఉన్నాయని విన్నాను. మొత్తం మీద దీని అసలు స్పెషల్ ఫీచర్ యేమిటి? స్పెషల్ అటెన్షన్ ఒక పర్టిక్యులర్ ఆఫ్ పీపుల్ వరకే యిచ్చి యింత డబ్బు ఖర్చు పెట్టవలసినటువంటి పని యేమిటి?

శ్రీ బి. శ్రీరామమూర్తి :—మనవి చేశాను కదా. ఇప్పుడు పబ్లిక్ స్కూల్స్‌లో సంపన్న కుటుంబీకులకు మాత్రమే ప్రత్యేకించి సౌకర్యాలు కలుగుతున్నాయి. పోతే ఆర్థిక వనరులు లేని కారణంగా యిటువంటి ఉన్నత అవకాశాలు లభించనంతటి యీ దురదృష్ట కుటుంబాలకు ప్రత్యేకించి యిటువంటి సౌకర్యాలు కల్పించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఆ కార్యక్రమం రాష్ట్రప్రభుత్వం నిర్వహిస్తోంది ఇటువంటి

పిల్లలకు ప్రత్యేకించి శిక్షణ యివ్వబడుతుంది. ఇప్పుడు 1,000 రూపాయలు ఖర్చు పెట్టారంటే దానికి వసతులు గురించి. వారి చాలాకు బట్టలగురించి ఇతర విషయాలు గురించి యీ పేట్రన్ ఆఫ్ ఎడ్యుకేషన్ తెలియజేస్తారు. The pattern of education given there also will be different the details of which if the hon. members are interested, I can pass on.

శ్రీ నారాయణరెడ్డి :—ఈ స్కూల్సులో బాక్‌వర్డ్, షెడ్యూల్ అనే వెనుకబడిన తరగతులకు కూడా ఏమైనా కేటాయించారా, అంతా మెరిట్ పై నేనా?

శ్రీ బి. శ్రీరామమూర్తి :—లేదండి. రిజర్వేషన్స్ ఏమీ లేవు.

శ్రీ వై. వెంకటరావు :—ఈ స్కూల్స్ ప్రారంభించడం చాల సంతోషమే కాని సెలెక్టు చేసుకోవడంలో ఎక్కువ మందిని సెలెక్టు చేశారు. కొద్ది మందికే ప్రవేశం కల్పించాలని ప్రభుత్వ యోచన ఉన్నట్లు కనబడుతోంది. కనీసం నగమైనా ఎబ్‌సార్బ్ చేసుకొని వాళ్ళకు కూడా స్కాలర్‌షిప్స్ ఇచ్చే ఏర్పాటు చేస్తారా?

శ్రీ బి శ్రీరామమూర్తి :—వీరందరినీ ఎబ్‌సార్బ్ చేసుకోని మాట నిజమే. ఎబ్‌సార్బ్ చేసుకొన్నా చేసుకోకపోయినా సెలెక్టు అయిన ప్రతి ఒక్కరికీ కూడా 1,000 రూపాయలు రావాలి. అది ఇవ్వవలసిందే. ఇవ్వక పోతే ఆందులో జరిగిన జాప్యానికి చింతించి అది భర్తి చేయవలసి ఉంటుందే తప్ప వాళ్లకు ఆపర్చ్యునిటీ డిపై చేయడానికి లేదు. So Sir, the question is whether the amount was paid to them. అది ఆ రకంగా కొంతకాలం వరకు ఆలస్యం జరిగిన మాట నిజమే. అది రెక్టిఫై అయింది అని నేను ఆనుకొంటున్నాను. దానికి స్పెసిఫిక్‌గా కొద్ది రోజులలో నేను వారికి సమాధానం చెప్పబోతున్నాను. Every body would get the facilities Sir.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి (ఎల్లారెడ్డి) :—ఈ పబ్లిక్ స్కూల్స్‌లో ఒకప్పుడు పెద్ద పెద్ద నవాబుల బిడ్డలు చదివే వారు. అదే ధోరణిలో ఇప్పుడు మంత్రుల బిడ్డలే చదవాలని లేకుంటే డబ్బు ఉన్న వాళ్ళే చదవాలని ఆటువంటి ఉద్దేశం ఏమైనా ఉందా ఈ సెంట్రల్ గవర్నమెంటు ఇచ్చే 1000 రూపాయలు స్కాలర్‌షిప్ ఏ క్లాసు నుంచి ఏ క్లాసు వరకు ఇస్తున్నారు.?

శ్రీ బి. శ్రీరామమూర్తి :—నేను ముందు మనవి చేశాను. ఈ సెలక్షన్ ఆన్నది కేవలం మెరిట్ బేసిస్ మీద మాత్రమే జరుగుతుందని. మెరిట్ బేసిస్ మీద జరుగుతున్నప్పుడు మొత్తం అంతా మంత్రుల బిడ్డలకే పోతుందని అనుమానం వారికి కలిగితే బహుశః మెరిట్ ఎక్కడో ఒక చోట కేంద్రీకరించబడి ఉందని ఇన్‌డైరెక్టుగా అంగీకరిస్తున్నారేమో. వద్దండి. ఇది అందరు పరిశీలనంగా చూచుటనే అవకాశం ఉంది. ఉండాలి కూడ. ఇది బిడ్డలకు సంబంధించిన వ్యవహారం. వాళ్ళ మెరిట్ మీదే ఎవరికైనా వస్తుంది. ఇంకోక రకంగా రాదు.

శ్రీ ఎ. కాశ్యరరావు (కంకిపాడు) :—ఈ రెసిడెన్షియల్ స్కూల్స్‌లో స్టూడెంట్ టీచర్ నిష్పత్తి ఎలా ఉంటుంది. సాధారణంగా హైస్కూళ్ళలో చెప్పే పిలిచినకి

ఇక్కడ ప్రవేశ పెట్టే సిలబస్‌కి ఏమైనా వ్యత్యాసమున్నదా? ఉంటే ఏ విషయాలమీద ఉన్నది?

శ్రీ వి. శ్రీరామమూర్తి :—దీని మీద సభ్యులు ప్రత్యేకించి అధికంగా వివరాలు తెలుసుకోవానికి సహజంగానే కుతూహలంగా ఉంటారు. దీనికి సంబంధించిన వివరాలు అన్నీ టేబిల్ మీద పెట్టిస్తాను. ఇక్కడ సిలబస్ డిఫరెంటు, టీచర్స్ క్వాలిఫికేషన్స్ డిఫరెంటు. ఇక్కడ పోస్టు గ్రాడ్యుయేట్స్‌నే సామాన్యంగా సెలెక్టు చేయడం జరుగుతుంది. ఒక డాక్టరేటు ఉన్న మనిషినే ప్రిన్సిపాల్‌గా అప్పాయింటు చేయడం జరుగుతుంది. వివరాలు కావసి వస్తే అవి ఈ ప్రశ్న నుంచి ఉత్పన్నం జావు. అయినప్పటికీ అవి అందరికీ తెలియపర్చడం ధర్మం అనుకొని — because every body is interested, I will see to it that all the details are furnished.

Sri C. V. K. Rao :—On this I would request you to permit half an hour discussion because the public school system encourages class outlook in very young minds.

Mr. Speaker :—Yes, I am permitting half an hour discussion.

శ్రీ రత్నసభాపతి :—తమరు ఇలాంటి క్వశ్చన్స్ పైన గంట, రెండు గంటలు చాలా ఇచ్చారు. కాని వాటి డేట్స్ కాని పైగాని ఫిక్స్ చేయకపోవడం వల్ల అది ఎప్పుడు వస్తుందో అని ఎదురు చూస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ :—మీరు ఎవరూ అశగడంలేదే అని నేను చూస్తున్నాను.

శ్రీ బి. రత్నసభాపతి :—తమరు పిక్స్ చేస్తారు. ఒక తడవ కమిట్ చేసినందువల్ల. అన్న అభిప్రాయంతో మేము ఉన్నాము.

Mr. Speaker :—That is true. That is my duty. You can also always remind me and draw the attention of the Chair.

శ్రీ బి. రత్నసభాపతి :—కనుక ఈ రోజు బిజినెస్ అడ్‌వైజరీ కమిటీ పిలచి దానిలో ఏమైనా చేస్తారా?

Mr. Speaker : Yes we will do that.

శ్రీ కోన ప్రభాకరరావు (బాపట్ల) :—ఈ గుడ్ స్కూలు అనే adjective సెంట్రల్ గవర్నమెంటు పాలసీలో ఉందా శ్రీ నాగిరెడ్డిగారు వేసిన ప్రశ్నలో ఉందా అర్థం కాలేదు. ఈ గుడ్ స్కూల్స్‌లో medium of instruction ఏమిటి?

మిస్టర్ స్పీకర్ :—తెలుగు.

శ్రీ వి. శ్రీరామమూర్తి :—ఈ వివరాలు అన్ని నేను ప్లేస్ చేస్తానని చెప్పాను ఈ గుడ్ స్కూల్ అన్నది కేవలం నాగిరెడ్డిగారు నేను వేసినది కాదు. మీడియమ్ ఆఫ్ ఇన్‌స్ట్రక్షన్ తెలుగు అనుకుంటాను. In any case in the details which I will furnish every thing will be there.

DISTRICTS SELECTED FOR DRY FARMING

200—

*120 Q.—Sri D. Venkatesam:—Will the hon. Minister for Agriculture be pleased to state:

(a) the names of the Districts which have been selected for the development of dry cultivation in the state; and

(b) the details of the programme that would be taken up in those districts?

The Minister for Agriculture (Sri K. Venkatarantnam):—

(a) (1) Ibrahimpatnam, Hyderabad District.

(ii) Anantapur, Anantapur District.

(b) The scheme envisages the coverage of 8000 acres according to a phased programme extended over a period of 4 years in each district.

The Scheme at Ibrahimpatnam was initiated in 1970-71 and that at Anantapur in 1971-72. It is an area scheme in which all the farmers are involved.

The main activities of the scheme are:

(1) Supply of improved seeds; pesticides and fertilisers on 50% subsidy.

(2) Permanent works including soil conservation, formation of farm ponds, gully plugging check dams etc. with 25% subsidy;

(3) Developments of infrastructure like demonstrations, farmers training, supply of improved implements etc. on 100% subsidy.

(4) Provisions of loans for wells, supply of sprinkler sets, oil engines etc. on 25% subsidy and 75% loan.

(5) Animal husbandry programme including issue of loans for purchase of milch cattle, development of poultry etc on 33⅓% subsidy and 66⅔% loan

ఎ. హైదరాబాదు జిల్లా ఇబ్రహీంపట్నం. అనంతపురం జిల్లా అనంతపురం. రెండు ప్రాజెక్టులు.

బి. ఒక్కొక్క జిల్లాలో 4 ఏండ్లపాటు దశలవారీ కార్యక్రమం ప్రకారం ఈ పథకాన్ని 8 ఎకరాలకు వర్తింప చేయాలని సంకల్పించ బడింది. ఇబ్రహీం పట్నంలో 1970-71 సంవత్సరంలోనూ, అనంతపురంలో 1971-72 సంవత్సరంలోనూ ఈ పథకం ప్రవేశపెట్టబడింది. అంచే పదరు ప్రాంతం రైతు లందరికి వర్తించే పథకం ఇదే:

1. మేలురకం విత్తనాలు, చీడమందులు ఎరువులు వగైరా 50 శాతంలో గవర్నమెంటు ఇస్తారు.

2. 25 పర్సంటు సబ్సిడీపై భూసార రక్షణ క్షేత్రము చెరువులు, గల్లి ప్లగ్గింగుచెక్కు డామలు మున్నగు వాటితో సహా శాశ్వత పనులు.

3. 100 పర్సంటు సబ్సిడీపై ప్రదర్శనలు, రైతుల శిక్షణ, మేలు రకము పరికరాల సరఫరామున్నగు అవసరమైన వాని అభివృద్ధికి నాగళ్ళు స్ప్రేయర్స్ వగైరాలు ఇస్తారు.

4. 25 పర్సంటు సబ్సిడీ మరియు 75 శాతము ఋణ ప్రాతిపదికపై బావుల త్రవ్వకం స్పింటర్ల సెట్టులు ఆయిలు ఇంజనులు మొదలగువాటికి సరఫరా నిమిత్తం ఋణాల కేటాయింపు.

5. 33 $\frac{1}{3}$ శాతము సబ్సిడీ 66$\frac{2}{3}$ శాతముఋణ ప్రాతిపదికలపై పాడి పశువుల కొనుగోలు,కోళ్ళ క్షేత్రాలు అభివృద్ధి నిమిత్తం ఋణాలు జారీచేయడంతో సహా పశు సంవర్ధక కార్యక్రమములు. ఇవి ఇబ్రహీమ్ పట్నం జిల్లా మొదటి సంవత్సరంలో 4 లక్షలు రూపాయలు ఇచ్చారు. రెండవ సంవత్సరంలో ఇబ్రహీం పట్నంలో 22 లక్షలు ఇచ్చారు. అనంతపురం జిల్లాలో 18 లక్షలు ఇచ్చారు

శ్రీ డి. వెంకటేశం :—ఈ ఎంపిక చేయడం ఇబ్రహీం పట్నం. అనంతపురం జిల్లాలో అనంతపురం మాత్రం ఎంపిక చేసినట్లు చెప్పారు ఏ ప్రాతిపదిక క్రింద ఈ ఎంపిక చేస్తున్నారు. పైగాప్రభుత్వం దశలవారీగా కొన్ని జిల్లాలను తీసుకుంటుంది అన్నారు. ప్రభుత్వ పరిశీలనలో చిత్తూరు జిల్లాలో అక్కడ భూగర్భ జలాలు ఏవీ లేవు, కనీసం మెట్ట సేద్యం చేసే దానికి ఏమైనా ఉన్నదా ?

శ్రీ కాకాని వెంకటరత్నం :—అది ఏమీ లేదండి.

శ్రీ సిహెచ్. పరశురామనాయుడు :—ఈ స్కీములో కోస్టల్ ఆంధ్రలో ఎందుచేత పెట్టలేదు. ఎప్పుడు పెడతారు. మెట్టప్రాంతం ఎక్కువగా ఉండే విశాఖ, శ్రీకాకుళం జిల్లాల్లో పెడతారా లేదా ?

శ్రీ కాకాని వెంకటరత్నం :—ఇది అచ్చంగా రెండూ 1970-71లో ఇచ్చారు. ముందు ప్రారంభంలో ఇబ్రహీం పట్నంలోనూ రెండవది 1972 వ సంవత్సరంలోనూ ఇచ్చారు. 4 సంవత్సరములు సంవత్సరానికి 2 వేల ఎకరాల చొప్పున సాగుచేసి దానికి డబ్బు ఖర్చు పెట్టి వాటిని మరామత్తు చేసి సరి అయిన స్థితిలో పెట్టిన తరువాత మిగతా ఏమైనా ఉంటే అది సెంట్రలు గవర్నమెంటు ఆలోచించాలి. మనము ఆలోచించాము గదా. రాష్ట్ర గవర్నమెంటు చెప్పినా సెంట్రలు గవర్నమెంటు ఇచ్చే డబ్బు ఇది. అందుకొరకు ఇంక ఎక్కడైనా ఇవ్వడం చోట్ల పెట్టి ఆలోచన ప్రస్తుతం లేదు.

శ్రీ వసంత నాగేశ్వరరావు (నందిగామ) :—మెట్ట ప్రాంతం అనే ప్రాతిపదిక పై ఇచ్చే పద్ధతిలో అయితే కృష్ణాజిల్లాలో మెట్టప్రాంతాలు ఉన్నాయి, దానిని గురించి కేంద్ర ప్రభుత్వానికి ఏమైనా సిఫార్సు చేశారా ?

శ్రీ కాకాని వెంకటరత్నం :—ఏమి చేయాలి ? ప్రస్తుతం ఏమి చేయడానికి వీలు లేదు.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :—ఇన్ని లక్షల రూపాయలు ఖర్చు పెట్టారు కదా వాటి ఫలితాలు ఎల్లా ఉన్నాయి ?

శ్రీ కాకాని వెంకటరత్నం :—దీని ఫలితాలు బాగానే ఉన్నాయి. లాభాల ఏమిటో, పండించేది ఏమిటో అన్ని డిటేల్స్‌తో 7, 8 పేజీలు ఉంది. చాలా పెద్దగా ఉంది.

శ్రీ సిహెచ్. పరసురామనాయుడు :—ఈ డ్రై ఫార్మింగ్‌కి ఎక్స్‌పర్‌మెంట్ సరిగా చేయడానికి రైస్‌ఫాల్ కండిషన్ ప్రధానం. రైస్‌ఫాల్ రాయలసీమలో చాలా తక్కువ. ఆ పరిస్థితిలో ఏలా చేయాలి అనేది ఒక విషయం. రైస్‌ఫాల్ బాగా ఉండే శ్రీకాకుళం విశాఖ జిల్లాల్లో కూడ ఇటువంటి ఎక్స్‌పర్‌మెంటు చేయడం అవసరమని మంత్రిగారు కేంద్రానికి రికమెండు చేస్తారా ?

శ్రీ కాకాని వెంకటరత్నం :- మెట్ట ప్రాధాన్యంతో పెట్టవలసిన దానిని గురించి ఇంకా కొన్ని జిల్లాలు అడగవచ్చు గాని ఎంతవరకు అది వస్తుందో ఆడుగుతామని గూడా.

శ్రీ డి. వెంకటేశం :—ప్రస్తుతానికి రెండుచోట్ల ఈ డ్రై ఫార్మింగ్ మనం ప్రవేశ పెట్టాము. రిజల్ట్స్ బాగానే ఉన్నాయని మంత్రిగారు శలవు ఇచ్చారు. ప్రస్తుతం ఏదీ లేదన్నారు. సెంట్రల్ గవర్నమెంటుకు ఏ జిల్లాలను గురించి ప్రతిపాదనలు పంపదలచుకున్నారు ? ఇప్పుడు ఉన్న drought condition బట్టి ఇతర జిల్లాలు ఏవైనా కేంద్రానికి పరిశీలనకు పంపుతారా ?

శ్రీ కాకాని వెంకటరత్నం :—దీనికి కనీసం జిల్లాకు ఒక కోటి రూపాయలు అవుతుంది. ముందు ఈ రెండు జిల్లాలు పెట్టారు. ఈ జిల్లాలు చూపిన అనంతరం మనం ఏమైనా అడగాలిగాని వెంటనే అడిగితేవారు ఏమంటారో ? అయినా అడుగుతాము. మెట్ట ప్రాంతాలు అన్ని జిల్లాలు పెట్టవల్సిందే కాని ప్రస్తుతం అది ఎంతవరకు సాధ్యం అవుతుందో చెప్పలేము.

Free Distribution of seeds to the Farmerr

201—

*873 Q.—Sri M. Nagi Reddy :— Will the hon. Minister for Agriculture be pleased to state :

(a) whether the Government propose to distribute free of cost new varieties of seeds in small quantities (mini-kits) among the farmers for the next Kariff season ;

(b) if so, the District-wise number of packets proposed to be distributed ;

(c) the class of farmers to whom the packets will be distributed ; and

(d) the names of new variety of seeds that are proposed to be distributed ?

Sri K. Venkataratnam :—(a) (b) (c) and (d):—Papers laid on the Table of the House.

PAPERS LAID ON THE TABLE OF THE HOUSE

(Vide L.A.Q.No. 873 [*201])

Question	Answer.
(a) Whether the Govt. propose to distribute free of cost new varieties of Seeds in Small Quantities (Minikits) among the Farmers for the next kharif season.	(a) Yes, Sir.
(b) If so, the District-wise number of packets proposed to be distributed ;	

(b) District.	No. of minikits to be distributed.
1. Srikakulam	500
2. Visakhapatnam	250
3. East Godavari	550
4. Wast Godavari	1000
5. Krishna	1000
6. Guntur	700
7. Ongole	250
8. Nellore	350
9. Kurnool	750
10. Anantapur	250
11. Cuddapah	250
12. Chittoor	250
13. Hyderabad	350
14. Nizamabad	400
15. Medak	250
16. Mahabubnagar	400
17. Nalgonda	550
18. Warangal	500
19. Khammam	350
20. Karimnagar	750
21. Adilabad	350
Total:	10,000

(c) the class of farmers to whom the packets will be distributed ; and

(c) All the farmers interested in the High Yielding Varieties will be given this facility depending on the availability of seeds But small farmers and the farmers belonging to the Scheduled Castes and Tribes will be given preference under this scheme.

(d) the names of the new varieties of seeds that are proposed to be distributed ;

(d) 1. IET 1991 and IET 1039
2. CR 44-35 and Ratna ;
3. IET 1991 and CR 44 35
4. RP 193-1 and RP 5-32;
5. RP 193-1 and RP 176-3 ;
6. RP 5-48 and RP 176-4;
7. RP 5-40 and RP 5-59;
8. RP 5-40 and RP 5-37 ;
9. Pusa 2-21 and RP 5-40
10. RP 5-40 and RP 5-39;
11. Gall midge resistant varieties ;
GMR 1, GMB 11, GMR 19, GMR 22, GMR 20, GMR 17, GMR 3, GMR 12, GMR 16, GMR-7, GMR-9, GMR 10, GMR 18, C 13801.

ఎ. అవునండీ.

బి. ఈ క్రింది జిల్లాలలో వాటికి యెదురుగా చూపబడిన జిల్లాలలో యీ పేకట్లు పంచి పెట్టాము. జిల్లా పేరు శ్రీకాకుళం.

మిస్టర్ స్పీకర్ :—ఆ వివరాలన్నీ టేబుల్ మీద పెట్టారు కదా.

శ్రీ కాకాని వెంకటరత్నం :—అవి అన్నీ టేబిల్ మీద పెట్టాము. ఒకటి మాత్రం తెలుసుకోవలసిన అవసరం ఉంది. ఇందులో సి. ఆర్. 44 అన్నారు, 35 అన్నారు. సి. ఆర్. అంటే కటక్ ది. రెండవది యింకొకటి ఆర్. పి 193 కు వస్తుంది. అది రైస్ ; రాజేంద్రనగర్‌లో రైస్ ప్రాజక్టు. అది కొత్త రకం. అయితే గొట్టపు తెగులు అని తెలుసుకోవలసింది గాల్‌మ్రిడ్జ్ తెగులు అని అందులో వ్రాసి ఉంది. అది గొట్టపు తెగులు. మామూలుగా యిదివరికి వచ్చేది. అట్లాగే యీ గొట్టపు తెగులు ఎదుర్కోవడానికి కొన్ని రకాలు మందులు అన్నీ యిచ్చారు.

శ్రీ ఎమ్. నాగిరెడ్డి :—అధ్యక్ష, యిప్పుడు యీ విత్తుకు జవాబు యిచ్చిన స్టేటుమెంటులో ఏ ప్రాతిపదిక మీద నిర్ణయించారో అర్థం కావడం లేదు. ఎందుచేతనంటే గుంటూరుకు 7 వందలు పేకట్లు అన్నారు.

మిస్టర్ స్పీకర్ :—ఏ ప్రాంతంపైన నిర్ణయించినారు అని కదా.

శ్రీ ఎమ్. నాగిరెడ్డి :—కొన్ని కొన్ని యిరిగేషన్ ఫెసిలిటీస్ ఉన్న జిల్లాలకు, కొన్ని తక్కువ యిరిగేషన్ ఫెసిలిటీస్ ఉన్న జిల్లాలకు వాటికి యే ప్రాతిపదిక మీద అని ఒక ప్రశ్న.

శ్రీ కాకాని వెంకటరత్నం :—ఆ ప్రాతిపదిక యేమిటో తెలియదు కాని సుమారుగా అగ్రికల్చర్ డిపార్టుమెంటు వారే చేశారేమో, కాని యిందులో ప్రాతిపదిక అనేది యేమీ లేదు.

శ్రీ ఎమ్. నాగిరెడ్డి :—మొత్తం గుంటూరు జిల్లాకు 7 వందలు ఉంది. అందుచేత ఏదో ఒక ప్రాతిపదిక ఉండాలి కదా. రెండవ ప్రశ్న యేమిటంటే ఆల్ ఫార్మర్స్‌కు యిస్తామన్నారు. All the farmers interested in the high yielding varieties will be given this facility depending on the availability of seeds. But small farmers and the farmers belonging to the scheduled castes and tribes will be given preference under this scheme. ఈ ప్రిఫరెన్స్ అని వారికి అందరికి యివ్వడం సమంజసం కనుక జిల్లాకు 7 వందలు పేకట్స్ ఆ బ్లాకులలోని భాగ్యవంతులు వారే తెచ్చుకోవడం తప్ప సామాన్యులకు అందదు. కాని ఆల్ ఫార్మర్స్ అనే దాని బదులు క్రింది తరగతి రైతులకు పేదవాళ్ళకు యీ ప్రాధాన్యం యివ్వడానికి చర్యలు తీసుకుంటారా ?

మిస్టర్ స్పీకర్ :—ఆ జవాబులోనే ఉంది.

శ్రీ ఎమ్. నాగిరెడ్డి :—ప్రిఫరెన్స్ అన్నారే కాని ప్రిఫరన్స్ వచ్చేటప్పటికి అందరూ పెద్దవాళ్ళే కాజేస్తారు.

Mr. Speaker :—Subject to availability of seeds.

శ్రీ ఎమ్. నాగిరెడ్డి :—అందరూ అర్హులే కాని ప్రిఫరెన్స్ యిస్తాము అన్నారు. ఈ ప్రిఫరన్స్ ప్రకారం పెద్దవాళ్ల దరఖాస్తు పెట్టుకోబోయేటప్పటికి పెద్ద భూస్వాములు, భాగ్యవంతులే కాజేస్తున్నారు. అందరి రైతులకు యిస్తే బాగుంటుంది.

శ్రీ కాకాని వెంకటరత్నం :—అధికోత్పత్తి రకం పంటలయందు ఆసక్తి గల అందరి వ్యవసాయ దారులకు యీ సౌకర్యం కల్పించబడును. ఈ సౌకర్యం చేకూర్చడంలోనే సరిపడ్డ విత్తనముల, లభ్యంపై ఆధారపడి ఉండును. చిన్నతరహా వ్యవసాయ దారులు షెడ్యూల్డు కేస్ట్స్, షెడ్యూల్డు ట్రైబ్స్ రైతులకు ప్రాధాన్యత యివ్వబడును, ఇది సి. కి జవాబు.

శ్రీ వై. వెంకట్రావు :—ఈ 7 వందలు మినీకిట్స్ ఎవరి ద్వారా డిస్ట్రిబ్యూట్ చేయించారు. మీరు స్మాల్ ఫార్మర్స్ షెడ్యూల్డు కేస్టు, షెడ్యూల్డు ట్రైబ్స్‌కు యిచ్చామని చెప్పినారు. ఈ విధంగా కో-ఆపరేటివ్ ఫార్మర్స్‌కు అందినవా ?

శ్రీ కాకాని వెంకటరత్నం :—ఈ మినీ కిట్స్ రెండు రకాల పొట్లాలు. రెండు కిలోలు దానిలో ఉంటాయి. ఒక్కొక్క దానిలో రెండు రకాలే ఉంటాయి రకంగా ఉన్న దానిని యిచ్చారు. వారికి వీరికి అనే విచక్షణ లేదు.

శ్రీ వి. నాగేశ్వరరావు :—ఉచితంగా యిచ్చేటటువంటి జిల్లాల్లో చాలా వర్షతులలో సబ్సిడీ యివ్వడానికి ప్రతి సమితిలో యీ విత్తనాలు పెట్టడం జరిగిందా ?

శ్రీ కాకాని వెంకటరత్నం :—అవసరాన్ని వారు చూసే యిస్తారు.

శ్రీ ఎ. వీరప్ప (నల్లమడ) :—షెడ్యూల్డు కులాలు, ప్రత్యేకించి బాక్‌వర్డ్ వాళ్లకు ప్రత్యేకమైన సౌకర్యాలు యిచ్చినారా ? యిస్తారా ?

శ్రీ కాకాని వెంకటరత్నం :—చిన్న రైతులనే పేరుకు మాత్రం ఒక ఉదాహరణగా చెప్పినాను కాని వ్యవసాయం చేసేవారందరూ ఉంటారు.

శ్రీ ఎస్. నారాయణరెడ్డి (పెనుకొండ) :—ఈ వెనుకబడిన ప్రాంతాలకు యెక్కువ కేటాయిస్తారా ? ఈ వెనుకబడిన ప్రాంతాలలో రాయలసీమ జిల్లాల్లో వాటికి మాత్రమే 150 కేటాయించినారు. ఒక కర్నూలుజిల్లాకు తప్ప బాక్‌వర్డ్ ఏరియాకు కొంత ప్రధాన్యం యివ్వాలి. కాబట్టి రాయలసీమ జిల్లాకు యెక్కువగా యివ్వడానికి ప్రయత్నం చేస్తారా ?

శ్రీ కాకాని వెంకటరత్నం :—బాక్‌వర్డ్ ఏరియా అని కాదు. అక్కడ వ్యవసాయం చేసేదానిని బట్టి వారు పంచారు.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :—షెడ్యూల్డు క్లాసెస్, బాక్‌వర్డ్ అని చెప్పలేదు. షెడ్యూల్డు కై స్తిబ్స్ అని చెప్పారు. కాని యీ రిజర్వ్‌డ్ కేండిడేట్స్ ఏరియాస్ నుంచే వస్తారుకదా. అటువంటిదానికి ఏమైనా కేటాయిస్తారా ?

శ్రీ కాకాని వెంకటరత్నం :—అధ్యక్ష, చేసుకోవడానికి అందరికి యిస్తారు. ఇప్పుడు ఉన్నటుపంటి విత్తనాలు పదివేలు మినీ కొట్లాలు సరిచేశారు. అంతేకాని వారికి, వీరికి అని, బాక్‌వర్డ్ ఏరియా అని ఏమీ లేదు.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :—నేను అడిగింది రిజర్వ్డు ఏరియా. అది మొదట వెనుకబడిన ఏరియా అని తెలుసుకదా. ఇటువంటి ఏరియాలలో సామాన్యంగా వెనుకబడ్డ వాళ్లకు ఏమైనా యెక్కువ కేటాయిస్తారా, మంత్రిగారు చెప్పడంలేదు.

శ్రీ కాకాని వెంకటరత్నం :—అందులో ఏమి ఉంది. జిల్లాలవారీగానే వేశారు.

ERADICATION OF MOSQUITOES

202—

* 508 Q.—Sri M. Nagi Reddy :—Will the hon. Minister for Health & Medical be pleased to state :

(a) the reasons why the programme of insecticides for the eradication of mosquitoes in rural areas has been discontinued ;

(b) whether the Government are aware that not only the mosquito menace has increased in the rural areas, but Malaria cases have also increased ; and

(c) if so, the preventive steps the Government propose to take atleast now ?

The Minister for Health and Medical (Sri Mohd. Ibrahim Ali Ansari):—(a) Spraying is not carried out in the entire State, but only in those areas which are in attack phase. The programme of spraying of insecticides is meant for reducing the number of the disease carrying vecto during a particular transmission season and this is not carried out throughout the year. In the maintenance and consolidation phase areas, focal spray is done wherever there is an out-break of positive cases; otherwise no spraying is done.

(b) The programme of spraying out of insecticides is not intended for mosquito eradication in rural areas or in any other areas. The object is to bring down the number of malaria carrying mosquitoes and that too during the transmission season only. It is reported that there is an increase of malaria in certain pockets of Nirmal, Guntur, Khammam, Mahbubnagar, Araku Valley, West Godavari and Nagarjuna Sagar Dam. This is due to certain peculiarities like migration of labour in project, canal digging and in forest areas.

(c) The mosquito nuisance can only be reduced by providing under-ground drainage and this will involve huge financial commitment. However, temporary means like larvicidal operations are being done.

Sri M Nagi Reddy:—The hon. Minister in his reply said that in Guntur District the Musquito menace is high. But at the same time it has been dropped and not at all doing any eradication work in Guntur District. especially in the Nngarjunasagar area or in the areas where irrigation facilities have been given. For the sake of this reason, especially in Macherla Subtaluk, there is heavy malarial attack in each house and there are two beds. Therefore will the hon. Minister be pleased to take immediate action to conduct eradication work of malaria there?

Sri Mohd. Ibrahim Ali Ansari:—Wherever the positive cases are found, we are doing focal spraying.

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులురెడ్డి :—స్ప్రేయింగ్ చేసిన కూడా దోమలు చావడానికి నిరాకరిస్తున్నవి. స్ప్రే చేసే మందులో పొరపాటా? లేక దోమలలో రెసిస్టెన్స్ డెవలప్ అయినదా?

Sri Mohd. Ibrahim Ali Ansari: - Sir, our spraying is not meant to kill all the species of mosquitoes. It is only effective as far as the malaria carrying mosquitoes concerned. The other mosquetoes have become resistent to our spraying.

MALARIA ERADICATION PROGRAMME

203—

* 645 Q.—Sri M. Nagi Reddy:—Will the hon. Minister for Health and Medical be pleased to state:

(a) whether it is a fact that the study team of World Health Organisation toured Bhadrachalam Agency area in April 1972 to study the Malaria eradication programme;

(b) if so, the namess of Member of the World Health Organisation who participated in the said tour; and

(c) the views expressed and suggestions made by the said study team ?

Sri Mohd. Ibrahim Ali Ansari :—(a) Yes. Sir.

(b) 1. Dr. Ibrahim Mohd. .. Egypt
2. Dr. Bambong Sutopo .. Indonesia
3. Mr. Lagni P. Ilupa .. Philippines
4. Mr. Mohd. Abdel .. Sudan
5. Mr. Auy Ngugenvan .. Vietnam

(c) The object of the World Health Orgnisation participants who visited Andhra Pradesh State is to study the various phases of eradication programme in the fields. They are not to give any suggestion, as they are neither the specialists nor consultants to World Health Organisation.

శ్రీ యమ్. నాగిరెడ్డి :—అధ్యక్ష, వరల్డ్ ఆర్గనై జేషను తరపువారు భద్రాచలం ఏజెన్సీ ప్రాంతములో తిరిగారని చెబుతున్నారు. అక్కడ మలేరియా ఎక్కువ అవుతున్నది, కాని అది రాకుండా వుండేదానికి ఈ పద్ధతులు తీసుకొంటే మంచిదని సూచనలు ఏమైనా యిచ్చారా ?

Sri Mohd. Ibrahim Ali Ansari :—No Sir, they had come here just to study the work of malaria eradication scheme. They were not Consultants either to the W.H.O. or to the Government of India.

శ్రీ యమ్. నాగిరెడ్డి :—అధ్యక్ష, ఎట్లా జరుగుతోందనేది పరిశీలించారని అన్నారు. బాగా జరుగుతోందని కాని, బాగా జరగడములేదని కాని, బాగా జరగడానికి ఈ చర్యలు తీసుకోవాలని కాని సలహాలు యిచ్చారా ?

శ్రీ మహమ్మద్ ఇబ్రహీం అలీ అన్సారీ :—వారు ఏమీ సలహా యివ్వలేదు. స్టడీ చేయడానికి వచ్చారు. మాకు ఏమీ రిపోర్టు యివ్వలేదు.

Special Allowance to the Typists and Stenographers in Panchayat Samithis and Zilla Parishads

204—

*757 Q.—Sri A. Sreeramulu (Eluru) (Put by Sri Vanka Satyanarayana):—Will the hon. Minister for Finance be pleased to state :

(a) whether it is a fact that the enhanced rates of special allowance granted to typists and stenographers in Government Departments with effect from 1-10-71 in G. O. Ms. No. 326, Finance (P.C.) Department dated 20-9-1971 has not been extended to typists a d stenographers in Panchayat Samithis and Zilla Parishads ; and

(b) if so, the reasons therefor ?

The Minister for Panchayati Raj (Sri T. Hayagriva Chari) :—(a) & (b) A proposal to extend the orders issued in G.O.Ms.No. 326, Finance (P.C.) Department, dated 20-9-71 revising the existing special pay admissible to the typists and Stenographers to the non-teaching non-Government Employees working in Panchayat Samithis

and Zilla Parishads also, is under the consideration of the Government.

శ్రీ కుడిపూడి ప్రభాకరరావు (అమలాపురం) :—అధ్యక్షా, పంచాయతీ రాజ్ సంస్థలలో వున్న నాన్ టీచింగ్ స్టాఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్స్, క్లర్క్స్‌కి ఈ ఆదనపు సౌకర్యాలు యిస్తున్నట్లు ఆర్థికమంత్రిగారు చెప్పారు. ఇంకవరకు ఆ బెనిఫిట్స్ ఇవ్వ డము లేదు. వారికి ఎక్స్‌టెండ్ చేసే ఆలోచన చేస్తారా ?

శ్రీ టి. హయగ్రీవాచారి :—ఈ ప్రశ్న స్టెనోగ్రాఫర్స్‌కి సంబంధించినది.

శ్రీ కుడిపూడి ప్రభాకరరావు :— నాన్ టీచింగ్ స్టాఫ్‌లో ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్సు, క్లర్క్స్ వస్తారు. వారికి యివ్వాలని మనవిచేస్తున్నాను.

శ్రీ టి. హయగ్రీవాచారి :—స్టెనోగ్రాఫర్స్‌కి ఎక్స్‌టెండ్ చేశారు. వారికి యివ్వడములో కూడ డబ్బు లేక ఆలస్యము జరిగింది. గవర్నమెంటు సర్వెంట్సుకు వున్న బెనిఫిట్సు పంచాయతీరాజ్‌లో వున్నవారికి యిప్పించాలని ప్రయత్నము చేస్తున్నాము. డబ్బు లేకపోవడము వల్ల ఈ ఆలస్యము జరుగుతోంది.

శ్రీ వి. సత్యనారాయణ :—అధ్యక్షా, టైపిస్టులు, స్టెనోగ్రాఫర్స్ ఒకే రకమైన వర్క్ చేస్తున్నారుకదా. వారికికూడ ఎందుకు ఎక్స్‌టెండ్ చేయలేదు ?

శ్రీ టి. హయగ్రీవాచారి :—వర్క్ తక్కువ విషయముకాదు. గవర్నమెంటు పంచాయతీరాజ్ అని రెండు శాఖల అకౌంట్సు వేరువేరుగా వున్నవి. జి.ఒ. వచ్చిన తరువాత సర్క్యులేషనులో వుండడము, ఫైనాన్సెస్ యివ్వడములోను ఆలస్యము జరుగుతోంది. స్టెనోగ్రాఫర్స్‌కి పంచాయతీరాజ్ డిపార్టుమెంటు ఎక్స్‌టెండ్ చేసినది. ఫండ్స్ ప్రొవైడ్ చేయడములో ఆలస్యము జరుగుతున్నది. కొద్ది రోజుల్లో పూర్తి కావచ్చును.

శ్రీ వి. సత్యనారాయణ :—డబ్బు లేక యివ్వలేదు అంటున్నారు. ఇప్పుడైనా రిట్రాస్పెక్టివ్ ఎఫెక్టు యిస్తారా ?

శ్రీ టి. హయగ్రీవాచారి :—ఆలోచించాలి.

RESTORATION OF THE LAND BELONGING TO ANJANEYASWAMY TEMPLE AT PALMANER

205—

*196 Q.—Sri D. Venkatesham :—Will the hon. Minister for Endowments be pleased to refer to the answer given to L. A. Q. No. 2470 on 26-9-69 and to state :

the action taken by the Government to restore the land measuring 1-33 acres in survey No. 608 of Palmaner, Chittoor District belonging to Anjaneyaswamy temple, which was disposed of by the Archakas of the temple ?

The Minister for Finance deputised the Minister for Endowments and answered the question (Sri A. Bhagavantha Rao). Answer is placed separately on the Table of the House.

Answer placed on the Table of the House.

(a) "Our Ladys convent" Palamaner, Chittoor district, Purchased an extent of acres 0.17 cents, Sri S. Munuswamy Chettey acred 0.40 cents and Sri S. Narasimhulu Chetty Son of Sri Munuswamy Chetty acres 0.76 cents. These were disposed off by Sri A. Veera Raghava Charyulu, the Archaka of the temple in favour of the above persons. Government have ordered a thorough enquiry. The sale of Ac. 0 17 cents in favour of "Our Lady's Convent" in 1962 for a consideration of Rs. 225 was later regularised in Commissioner's order No. 206, dated 11-4-1964. The Principal Government Pleader, High Court, was asked to offer his remarks whether it is possible for the Department to enquire the matter de-nevo with regard to the restoration of the temple land. He opined that it may be very difficult to take action for restoration of the land to the temple when it was already sold and hence the question of restoration does not arise. The remaining extent of 0.4 cents was purchashed by Sri S. Munuswamy Chetty and 0 76 cents was purchased by Sri Narsimlu Chetty and both got a registered lease deed and registered sale deed dt. 2-12-1965 respectively executed by the Archaka Now the entire extent of Ac. 1.16 is in the possession of Sri Narsimhulu Chetty who requested to sell away this land to him. He made some pucca constructions. A Barmah Shell Petrol Bunk was also installed which are unauthorised. Since Sri Narasimhulu Chetty is in possession right from 2-12-1965 and made certain constructions, it is very difficult for the temple to evict him which involves unnecessary litigation. Hence it is considered desirable to sell this land to Sri Narsimhulu Chetty provided he is willing to pay the market rate and reasonable rent for the use and occupation of the site from 2-12-1965. The Assistant Commissioner was asked to report the present market rate and also the reasonable rent payable by Sri Narsimhulu Chetty.

శ్రీ డి. వెంకటేశం :—అధ్యక్ష, టేబుల్‌మీద పెట్టిన నోటు చూస్తే అర్చకులు భూములు అమ్ముతారేమోకాని మంత్రులు దేవాలయాన్నే అమ్ముతారేమో అన్పిస్తున్నది. Sir, it is clearly stated that 'Lady Convent' in 1964 sold for Rs. 225. 17 సెంట్లు అర్చకులు ఆమ్మినట్లువుంటే దానిని 11-4-64 తేదీన రెగ్యులరైజు చేశారన్నమాట. ఆ అర్చకులకు మిగతాభూమిని అమ్మే అధికారము ఎట్లావచ్చినదో తెలియదు. It was later regularised. In 1965 the Archaka has sold the remaining piece of land, it is stated here. What was the Department doing when it has been brought to the notice of the Department that alienation has been made by Archaka in 1964 and it has been ratified by the Government on 11-4-64? What was this Department doing in not safeguarding the property when the other remaining piece of land is sold in 1965?

శ్రీ ఎ. భగవంతరావు :—అధ్యక్ష, దీనికి ఒక పెద్ద చరిత్రవుంది. 1918 లో ఎకరము 3½ సెంట్లు వట్టి డెర్రీ లాండ్. ఎందుకు పనికిరానిభూమిని ఒక రూపాయి పర్మనెంటు లీజుకు అప్పుడున్న అర్చకులు కొంతమందికి యిచ్చినట్లు. 1922 లో

కొంతమందికి అమ్మినట్లు, 1959 లో అమ్మినట్లు వుంది. ఈ రకముగా ఈ ట్రాన్సాక్షన్స్ ఇర్రెగ్యులర్‌గా జరుగుతూ వస్తున్నమాట నిజము. 1962 లో వీరరాఘవాచార్యులు లేడీస్ కాన్వెంటుకు యిచ్చినది 11-4-64 న రెగ్యులరైజు చేశారు. దీనిని ఎప్పుడైతే చేశారో అప్పుడు మిగతావారు 1 ఎకరము 16 సెంట్లు వారుకూడ వారిని రెగ్యులరైజు చేయాలని డిపార్టుమెంటుకు వ్రాశారు. 69 సం.లో వెంకటేశంగారు ఈ ప్రశ్న వేసినపుడు జవాబు చెప్పడము జరిగింది. ఎకరము 16 సెంట్లలో ఒక బంకు, ఓల్డింగును కట్టుకొన్నారు. ఎకరము 17 సెంట్ల లో లేడీస్ కాన్వెంట్ ఒక ఎడ్యుకేషన్ ఇన్‌స్టిట్యూషన్ కట్టారు. ఎకరము 17 సెంట్ల భూమిని తిరిగి తీసుకొనడానికి అవకాశమువుందా లేదా అనేది పరిశీలించి తిరిగి తీసుకోడానికి అవకాశములేదు, రీవాలిడేటు చేయడము మంచిది అయిపోయింది అని లీగల్ ఒపీనియన్ యివ్వడము జరిగింది. మిగిలిన ఎకరం 16 సెంట్లలో ఎంతకు జరిగింది, ఎట్లాజరిగిందనేది అసిస్టెంటు కమీషనర్ వివరణ చేస్తున్నారు. మార్కెట్ వాల్యూ తీసుకొని అంతకుముందు ఇచ్చిన లీజ్ రేట్ రెంట్ వసూలుచేస్తూ ఏదైనా చేయటానికి అవకాశం వుందనే పని డిపార్టుమెంటువారు చేస్తున్నమాట నిజమే. డిలే చేయలేదు. 69 లో అడిగారు. అడిగినతరువాత చాలా యాక్టివ్‌గా కన్సిడర్ చేసి ఎట్లాచేస్తే ఈ ట్రాన్సాక్షన్ సరిఅవుతుందనే సంగతి డిపార్టుమెంటువారు ఆలోచన చేస్తున్నారు.

శ్రీ డి. వెంకటేశం :—11-4-64న రాటిఫై చేశారు. 2-12-65 న రిజిష్టర్ డీడ్ was executed. It has come to the notice of the Government. When the transaction was made. And you people have not objected Secondly, it is stated "It is very difficult for the temple to evict him which involves unncessary litigation. Hence it is considered desirable to sell this land to Sri Narsimlu Chetty provided he is willing to pay the market rate and reasonable rent", అన్నారు. నాకు అక్కరలేదంటే వదిలేస్తారుకదా. ఇప్పుడు కోర్టుకువెడితే ఖర్చుఅవుతుంది, అవసరంలేదని లీగల్ ఒపీనియన్ వుంది. అతనికి అవసరంఅయితే, అతను కావాలని అడిగితే అతను చెప్పినట్లుగా ఇవ్వటానికి తయారుగావున్నారు. దానిపై ప్రభుత్వం ఈ రేటుకు అయితే ఇస్తామని అడిగే అధికారంలేదుకదా. యాజ్ పర్ ది నోట్ అధికారంలేదు.

శ్రీ ఎ. భగవంతరావు :—ఎంత రెంట్ వసూలుచేయాలి, ఎంత మార్కెట్ ప్రకారం ఆయనకు అమ్మాలాఅనేది నిర్ణయం తీసుకోవలసింది డిపార్టుమెంటు. అంతేకాని నరశింహచెట్టిగారు చెప్పినప్రకారం చేయటానికి అవకాశంలేదు. 11-4-64న వాటిపై అయినదానిని అవకాశంగా తీసుకొని దీనినికూడా రాటిఫై చేయమని పేల్ డీడ్ రిలీజ్ డీడ్ రెండూ వ్రాయించుకొని 2-11-65 న రాటిఫై చేయవలసిందని ప్రయత్నం చేశారు.

EFFECT OF "SILICOSIS" ON THE WORKERS OF CEMENT FACTORIES

206—

*463 Q. Sri M. Nagi Reddy :—Will the hon Minister for Labour be pleased to state :

(a) whether the Government are aware of the fact that health of the workers of the cement factories is being affected by 'Silicosis' on account of inhiling the cement dust ;

(b) if so, whether the Government will consider to constitute 'State silicosis board' consisting of expert Doctors, on behalf of the Government; and

(c) whether such a board has been constituted already for the workers of mica mines ?

The Minister for Labour (Sri T. Anjiah) :—(a) Cement dust does not cause silicosis.

(b) Does not arise.

(c) There is a Medical Board for the workers in Mica Mines.

శ్రీ ఎ. నాగిరెడ్డి :—ఎ కి సమాధానంచెబుతూ ఇదికాదు అన్నారు. ఇదివరకు ఆంధ్రా సిమెంటు ఫ్యాక్టరీలో ఇటువంటిది వస్తే నేను యూనియన్ అధ్యక్షుడిగా వున్నాను. మైకా మైన్స్ సిలికాసిస్ బోర్డుకు రిఫర్ చేశారు. దానిని సిలికాసిస్ అని డయాగ్నైజ్ చేసి నష్టపరిహారం ఇచ్చారు. ఈ డస్టువల్ల ప్రిలిమినరిలో సిలికాసిస్ జబ్బువస్తుంది. ముదిరితే టి. బి. అవుతుంది. అందుకు మేనేజిమెంట్స్ డస్టు పీల్చడంవల్ల వచ్చేజబ్బు టి. బి. అని వారిని ఉద్యోగంనుండి రిసివేసి నష్టపరిహారం కూడా ఇవ్వడంలేదు. ఇప్పుడు సిలికాసిస్ అని బోర్డు ఆఫ్ డైరెక్టర్స్ కొన్నిటిలో నిర్ణయించి ఇప్పుడు తగించారు. ఇప్పటికైనా సిలికాసిస్ బోర్డుకు సిమెంటు ఇండస్ట్రీలో పనిచేసే కార్మికులనుకూడా పరీక్షించటానికి ఉత్తర్వులు ఇస్తారా ?

శ్రీ టి. అంజయ్య :—వర్కర్స్‌కు ప్రైవేట్ ఇన్స్యూరెన్స్ స్కీముంది. గ్రనైట్ స్టోన్‌లో పనిచేసేవారికే సిలికాసిస్ వస్తుందని వారుచెప్పారు. ఏమైనా ఈ విషయాన్నిగురించి మెడికల్ డైరెక్టరును. ఇన్స్యూరెన్స్ డైరెక్టరును పిలిపించి మాట్లాడుతాను.

RAMAGUNDUM "B" STATION

207—

*760 Q.—Sri A. Sriramulu :—Will the hon. Minister for Power and Women Welfare be pleased to state :

(a) whether the Ramagundam 'B' Station has reached its rated capacity ;

(b) if not, the reasons for the same ; and

(c) the steps either proposed to be taken or already initiated to achieve the rated capacity ?

The Minister for Power and Women Welfare (Smt. B. Jayaprada :—(a) The Ramagundam 62.5 M. W. unit has been tested for full load of 62.5 M. W. and has reached its full rated capacity. However as the entire plant including all auxiliaries had been in storage for considerable time and the boiler itself was under wet layup for nearly years after erection, it is considered necessary to

observe the behaviour of the entire plant at Lower loads and make all adjustments where necessary during this period. Henever in order to avoid any possible unforeseen outage during full load operation especially under the present conditions of power shortage, the plant has been operated at loads varying from 40 to 50 M. W.

(b) Does not arise.

(d) Does not arise.

శ్రీ ఎన్. శ్రీనివాసులురెడ్డి :—రామగుండం థర్మల్ స్టేషన్ ఈ మధ్య చెడిపోయింది. దానిమరమ్మత్తు ఏ స్టేజిలో వున్నది ?

శ్రీమతి బి. జయప్రద :—మరమ్మత్తులు జరుగుతున్నాయి. మొన్ననే మనని చేశాను, 5 వారాలు పడుతుందని. And all the technicians are at it, Sir.

ENHANCEMENT OF ELECTRICITY RATE FOR AGRICULTURE PURPOSES

203—

* 809 Q.-Sri Nallapareddi Srinivasulu Reddy (Gudur) :—Will the hon. Minister for Power and Women Welfare be pleased to state :

(a) whether there is any proposal to enhance the rate of electricity from 12 paise to 15 paise per unit, for Agricultural purposes;

(b) the decision taken by the Electricity Board in this matter ; and

(c) whether the Government of Andhra Pradesh have taken any decision on the decision taken by the Electricity Board ?

Smt. B. Jayaprada :—(a) and (b) In order to raise necessary resources to meet atleast to some extent the expenditure required for the Andhra Pradesh State Electriciy Board's own expansion, the Board has taken a decision to enhance the agricultural tariff from 12 paise to 16 paise per unit with effect from 1-6- 1972 and sent the proposals accordingly to the Government for concurrence.

(c) Government have while agreeing to the proposal advised the Andhra Pradesh State Electricity Board to implement it from 1-8-1972, in view of the drought conditions prevailing.

శ్రీ ఎన్. శ్రీనివాసులురెడ్డి :—తమిళనాడులో 9 పైసలనుండి 12 పైసలు చేస్తేనే ఎంతో ఆందోళన బయలుదేరింది. ఇక్కడ పెంచకుండా 12 పైసలలోనే నిలపటానికి ప్రయత్నం చేస్తారా?

శ్రీమతి బి. జయప్రద :—లేదండి తమిళనాడులో it is mostly hydel power, but here it is mostly thermal power, Sir.

శ్రీ యం. ఆర్. అప్పారావు (నూజీవీడు) :—ఈ విషయంలో నెలరోజుల క్రిందట 70, 80 మంది ఎం. ఎల్. ఏ. లు సంతకంచేసి ఈరేటు పెంచవద్దని మంత్రిగారికి ఒక మెమొరాండం ఇచ్చాము. ఈ పరిస్థితుల్లో పెంచడం మంచిదికాదు కనుక పెంచకుండా చూస్తారా?

శ్రీమతి బి. జయప్రద :—రిప్రజెంటేషన్ ఇచ్చినకాని It has become inevitable, Sir.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :—మన రాష్ట్రంలో ఎగ్రికల్చరుయొక్క స్థితి మనకు తెలుసు. ప్రతి సంవత్సరం ఇలా పెంచుకుంటూపోతే ఎలా? మీరు యిలా పెంచుకొంటూపోతే ఎజిటేషన్ వస్తుంది.

శ్రీమతి బి. జయప్రద :—ఇది ప్రతి సంవత్సరం పెంచడం కాదు. Having the cost of the unit in our State in view only, it has been enhanced.

శ్రీ పి. సాంబశివరావు :—యాన్యువల్ మినిమమ్ ఛార్జీలు తగ్గిస్తారా?

శ్రీమతి బి. జయప్రద :—లేదండి.

శ్రీ వి. పాలవెల్లి :—ఇది రెట్రాస్పెక్టివ్ ఎఫెక్ట్‌తో అమలు చేయమంటున్నారా? ఏలేదినుండి అమలు చేయబోతున్నారు?

శ్రీమతి బి. జయప్రద :—1-8-72 నుండి?

శ్రీ వి. పాలవెల్లి :—రెట్రాస్పెక్టివ్ ఎఫెక్ట్‌తో వసూలు చేస్తామంటున్నారు.

శ్రీమతి బి. జయప్రద :—లేదండి.

శ్రీ కోన ప్రభాకరరావు :—ఈ ఎన్‌హాన్స్‌మెంట్ విషయం గత సమావేశంలో రావడం, తగ్గించడం జరిగింది. తిరిగి పెంచడంలాంటి డిపార్టుమెంటులో లూప్ హోల్స్‌ను ప్లగ్ చేసి ఇన్‌కం రాబట్టడానికి ప్రయత్నించకూడదా?

Smt. B. Jayaprada :—It was not reduced as he said. But the enhancement proposal was there. In view of the drought conditions, it was deferred, Sir. That is all.

శ్రీ యం. నాగిరెడ్డి :—మద్రాసులో హైడ్రోపవర్ కనుక పెంచడానికి వ్యతిరేకించవచ్చు, మనది థర్మల్ పవర్ అంటున్నారు. ఖర్చులో తేడా వుండవచ్చు కాని రైతులఉపయోగంలో తేడాలేదుకదా. మంత్రులు నవ్వుతూ పన్నులుపెంచుతున్నారు. రైతులు కట్టలేక ఏడుస్తూ బాధ పడుతున్నారు. ఇది తగ్గించడానికి పూనుకొంటారా?

Smt. B. Jayaprada:—As I have already submitted depending on the cost of the unit, it has become imperative to enchance the rates, Sir.

శ్రీ అమరనాథరెడ్డి (వాయల్‌పాడు) :—మూడువేలమంది విద్యుచ్ఛక్తిలేక బాధపడిన ప్రదేశాలు వున్నాయి. షార్జీజ్ ఆఫ్ పవర్‌వల్ల 24 గంటలు, 48 గంటలు పవర్ లేని పరిస్థితులు వున్నాయి. జయప్రదమ్మగారు రైతు రేటు పెంచకుండా వుండడానికి ప్రయత్నిస్తారా?

Smt. B. Jayaprada :—It is not possible. The decision has been taken, Sir.

Sri Y. Venkat Rao:—We are committed to socialism. అన్నారు. స్మాల్ ఫార్మర్సు పరిస్థితులు మెరుగుపరుస్తామని చెప్పారు. చిన్న రైతులకొరకు యిది తీసివేసే సదుపాయము చేస్తారా? మార్జినల్ ఫార్మర్స్‌కు.

Smt. B. Jayaprada:—I will make a note of it, Sir.

శ్రీ వి. నాగేశ్వరరావు:—అధ్యక్ష. 8 పైసలనుండి 12 పైసలకు పెంచారు. రైతులు ఆందోళన చెందుతున్నారు. మదరాసులో పెంచిన తరువాత ఆందోళన వచ్చింది. అటువంటి ఆందోళన ప్రభుత్వము యిక్కడ రాకుండా చూడాలి. రేట్లు పెంచకుండా వుండాలని మనవి చేస్తున్నాను.

Smt. B. Jayaprada:—It has already been enhanced, Sir.

శ్రీ డి. వెంకటేశం:—రైతులు పంపుసెట్లు పెట్టుకున్నారు, డ్రాటు కండిషన్సు వున్నాయి నీరు లేదు. ప్రభుత్వానికి కడుతున్న నీటితీరువాకంటె యిది మూడురెట్లు కట్టవలసివస్తుంది. రైతాంగమునుండి ఆందోళన వచ్చే అవకాశము వుంది. ప్రభుత్వం దీనిగురించి తిరిగి పరిశీలన చేస్తుందా?

Mr. Speaker:-Immediately tomorrow itself you are getting the Demand on this subject Please concentrate on this point then.

Smt J. Eswari Bai:-On the Demand you are giving just 5 minutes to each speaker. How can we cover all these points?

శ్రీ వి. సత్యనారాయణ —రేపు డిమాండు అని గాకుండా all most all the members in the House unanimously పెంచడం తప్పు అన్నారు. కాంగ్రెస్ సభ్యులుకూడా ఏ విషయముమీద యింటరెస్టు చూపనంతగా దీనిమీద చూపిస్తూ, అందరు నిలబడి డిమాండు చేస్తున్నాడు. మంత్రిగారిని తగ్గించమని తమరు డైరెక్షన్ యిస్తే బాగుంటుంది.

Mr. Speaker:-On that point I also agree with you But I cannot direct the hon. Minister to reduce or raise.

శ్రీ బి. రత్నసభాపతి (రాజంపేట):—వెంకటరావు గారు అడిగిన చిన్న ప్రశ్నకు 'I will make a note of it' అన్నారు. ఎలక్ట్రిసిటి డిమాండు సందర్భములో దీనిపైన స్టేటుమెంటు యిస్తారా? చిన్న రైతులు అనుకున్న వారికి ఆశకలుగుతుంది. అ విధంగా స్టేటుమెంటు యిస్తారా?

Smt. B. Jayaprada:- I have submitted that I made a note of it. As early as possible, I will make statement on the floor of the House

Sri M. Narayana Reddy:— We have been witnessing unparalelled and unprecedented agitation in Tamil Nadu on this very issue. It is a very important matter. For the expenditure that is mounting up in the Electricity Board and other useless items, is it the way to collect revenue from the agriculturists ? I would ask the hon. Minister whether the Board would consider the graded rates—on the higher consumption, higher rate, lower consumption lower rates, specially in the agricultural secter as is now being adopted by the commercial

banks with reference to loans granted to the small farmers ? I will also suggest, that a short discussion on this subject be allowed. It is very important. It cannot be covered in the question hour.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి :— ఎలక్ట్రిసిటి బోర్డును కట్టు చేస్తే బోరెడు మిగులుతుంది. ఈ గ్రామీణ స్కీమ్ను కేకప్ చేయకుంటే యింకా మిగులుతుంది. లైన్స్ వేసి కనక్షన్ను యివ్వకుండా వున్నారు. అది సర్దుబాటు చేసి 12 పైసలు....

మిస్టర్ స్పీకర్ :— డిమాండు చర్చకు వచ్చినప్పుడు చెప్పండి.

శ్రీ వెంకటయ్య (కొడంగల్) :— ఎలక్ట్రిసిటి బోర్డువారు 10 యిర్స్ కొరకు అని అగ్రిమెంటు తీసుకున్నారు. ఒకవేళ ఎలక్ట్రిసిటి కంటే ఆయిల్ యింజన్ను పెట్టుకుంటే తక్కువ ఖర్చు వచ్చే అవకాశము వుంది. అటువంటివారికి ఎలక్ట్రిసిటి బోర్డు ఎగ్జమ్షన్ యిస్తుందా ?

Mr. Speaker :— You have taken agreement on the basis of payment of 12 paise per unit. Now you are raising to 15 paise. Is it right?

Smt. B. Jayaprada :— Perhaps that appears to be a very reasonable point because it is based on agreement. It is a pertinent question. I will make a note of it. As you have directed I will answer it on the Demand-day.

శ్రీ వెంకటయ్య :— ఎగ్జమ్షన్ యివ్వడానికి ఒప్పుకోవాలి. లేకపోతే రైతులు నష్టపడుతారు.

Sri Y. Venkata Rao :— I will answer the whole question while answering on Demand అంటున్నారు. దానికి సంబంధించి రిప్లయి యివ్వాలి.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :— అధ్యక్ష, ఏదైనా మినిస్టర్లు డిమాండ్సుపైన మాట్లాడుతున్నప్పుడు హృదయము లేకుండా మాట్లాడుతున్నారు, నవ్వుతూ వుంటారు. ప్రజలు ఏడుస్తూ వుంటారు. I am asking the hon. Minister: "Is this garibi hatao?" రైతులు బాధలు పడుతున్నారు, మీరు కూడా ఒక ఎం. ఎల్. ఏ. మీరు మా రెస్పాన్సిబుల్ రావాలి. అక్కడ ప్రజలకు మేము ఏ విధంగా జవాబు చెప్పాలి. That is my humble request. ఇది కాంగ్రెస్ ప్రభుత్వమాయెక్క సోషలిస్టు పేటర్న్ ఆఫ్ సొసైటా ?

శ్రీమతి బి. జయప్రద :— గరీబీ హటావ్కు దీనికి ఏమి సంబంధము వుంది? For the power you are making use of, you are paying the price. But what Mr. Venkata Rao has suggested is relevant. He suggested that in consonence with the 'garibi hatao' system, that payment from ryots who make lesser payments may be exempted or the rate reduced to them. That I said that I have made a note of and I will reply to it.

శ్రీ కాకాని వెంకటరత్నం :—అధ్యక్ష, నెం. 61వ ప్రశ్నను పోస్టుపోన్ చేయవలసిందే. కారణమేమంటే 30వ తేదీనాడు వారికి లెటర్ వ్రాశాము, 5వ తేదీన టెలిగ్రాం యిచ్చాము సెక్రటేరియట్ సుండి, ఇంతవరకు జవాబు ఏమి అందలేదు. అందుకని పోస్టుపోన్ చేయాలి.

SIMPLIFICATION OF ENGLISH GRAMMAR

209—

*694 Q.—Sri M. Nagi Reddy :—Will the hon. Minister for Education and Cultural Affairs be pleased to state :

(a) whether there are any proposals with the Government for the simplification of English Grammar io suit modern needs ; and

(b) if so, the details of the proposal ?

(a) No, Sir.

(b) Does not arise.

MISAPPROPRIATION OF MONEY BY THE SUPERINTENDENT OF T. B. HOSPITAL MANGALAGIRI

173—

* 1034 Q.—Sri V. Srikrishna :—Will the hon. Minister for Health and Medical be pleased to state :

(a) whether the Government received representations on 25-1-71, 24-3-71, 24-8-71 and 7-2-72 regarding the irregularities, misdeeds and misappropriation of money committed by the then Superintendent, one U. D. C., and the Accountant of the T. B. Hospital, Mangalagiri ; and

(b) if so, the action taken against them?

The Minister for Health & Medical (Sri Mohd. Ibrahim Ali Ansari) :—(a) Yes, Sir. Representations were received in the office of the Director of Medical and Health Services.

(b) After preliminary departmental enquiry Dr. P. Somasundaram the concerned Superintendent has been transferred to T. B. Hospital, Visakhapatnam and the U.D.C., Sri M. Prasada Rao has been transferred to Rural Welfare Family Planning Centre, Nizampatnam in Guntur District. Special audit party is being deputed to audit the accounts for the year 1970-71 and 1971-72 to find out irregularities in the purchases made, as the allegations pertain to irregular purchases also.

Sri Mohd. Ibrahim Ali Ansari:—Sir, this question was postponed for further supplementaries.

Sri V. Srikrishna:—Sir, yesterday, there was no proper reply for the supplementaries put. The first petition from the Yuvajana Sangam was submitted to the Government on 25-1-71. Subsequently there was another on 24-3-71, another on 24-8-71 and finally another on 17-2-1972. In another petition dated 28-2-71, there were some charges made about the irregularities and misappropriation of amounts. Irregularities in admitting of patients, there are about 80 cases which were clearly mentioned, case by case, in the petition itself. And there are some misappropriations of amounts also, specifically mentioned in the petition and about Rs. 1½ lakhs which ought to be spent on the hospital development was also misappropriated. When all these charges were made in the month of January 1971 first, so far the petitioner was not called for giving any evidence. He has been neither replied for his petition also.

Why was it done? Is it not a criminal negligence on the part of the Government not to take any action from January, 1971 up to this date?

Sri Mohd. Ibrahim Ali Ansari:-The first petition as mentioned by the hon. Member dated 5-1-1971 was not received in the Directorate of Medical and Health Services. Subsequently all the three applications dated 24-3-71, 24-8-71 and 7-2-72 were received and immediate action was taken. On the second petition, the additional Director was deputed to enquire into it regarding the sale of used pins. Another Additional Director was sent to enquire into it but in the meanwhile, the petitioner had also submitted copies of the petition to A.C.B. and Vigilance Commission. A.C.B. was seized of the records. So, the Additional Director could not go through the records, That is how he could not complete the enquiry. Now the enquiry is with A.C.B. So, as soon as we get reports from the A.C.B. we take immediate action.

I want to bring to the notice of the hon. Members that the amount involved is not Rs. 1 lakh, but it is only Rs. 7600/- and even this has not been paid to the contractor. Actually, the contractor has been asked to take back all the material supplied by him. So, the Government has not incurred any loss.

Sri V. Srikrishna: —There are concrete instances. My question is whether the petitioner has been called for evidence? Whether the department has taken evidence from the petitioner so far? The only remedy then was to refer to A.C.B.

Sri Mohd. Ibrahim Ali Ansari: —It is true that the petitioner was not called far? All the same, the Enquiry Officer in his preliminery enquiry, found that the allegations made were correct. So he thought it was not necessary to call him.

Sri V. Srikrishna :—There are 15 charges in the petition in which Rs. 1½ lakhs are not the misappropriation. The Hospital was accorded Rs. 1½ lakhs out of cyclone relief fund in 1969 for repairs and out of that, a part of the amount was misappropriated. It was specifically mentioned therein date by date, name by name. But the petitioner was not yet contacted and the Department has not taken any evidence from the petitioner. Why was it done ? Is it not a criminal negligence on the part of the Government ?

Sri Mohd. Ibrahim Ali Ansari :-Actually the charges contained in the 2nd petition dated 24-3-71.

The Superintendent, Dr. P. Somasundaram, one U.D.C. Prasadarao and others in collaboration auctioned 12,000 to 13,000 of waste X-ray films worth Rs. 1000 to Rs. 2000 for Rs. 260/- and cheated the Government.

The Stove was purchased at the rate of Rs. 60/-, the cost of the same in the market is Rs. 45/-.

The Suprintendent had not strictly followed the rules for admission of patients and they have been receiving money and even received money from the patients recommended by the M.L.As.
In the 3rd petition,

1. A wooden Pulley costing Rs. 0-50 in the market was purchased for Rs. 10/-
2. Similarly milk jar 2 kg. of weight which is costing Rs. 34 in the market was purchased for Rs. 75/-.
3. Varnish rate is Rs. 7/- in the market was purchassd for Rs. 25/-.
4. The Kitchen utensils costing Rs. 300/- in the market were purchas.d for Rs. 700/-.
5. In 1970 repairs in respect of Kitchen and Carpenter works, were done for Rs. 3000/- which could be done at a cost not exceeding Rs. 1000/-.
6. In 1971, Rs. 3000, in respect of Kitchen and Carpenter samans was incurred while their value will not exceed Rs. 1500/-.

These are all the allegations made in all the three or 4 applications.

Mr. Speaker:—On all these allegations, it was admitted that there was a prima facie case. The Enquiry Officer felt that these charges were, true or atleast there was prima facie case. Therefore, the complainant was not called.

Sri Mohd. Ibrahim Ali Ansari:—In the meanwhile, the A C.B. had seized the records. There is no record available for the

enquiry officer to go into the details. Now the enquiry is with the A.C.B.

Sri B. Ratnasabhapathi:—This is a question in which it has been obviously admitted that the irregularities, misdeeds and misappropriations have been committed. Whether the loss incurred by the Government is made good, is a different question altogether. Here obviously offences are committed. Irregularities have been detected. Whether it is in the C.B.I. or not is a different matter. Having admitted, no action against these officers has been taken.

Mr. Speaker:—He is transferred.

Sri B. Ratnasabhapathi:—Transfer is not a punishment.

Sri Mohd. Ibrahim Ali Ansari:—I know, Sir that transfer is not a punishment. Just to facilitate enquiry, they were transferred. As soon as we hear from A.C.B. we will take action.

Sri B Ratnasabhapathi:—If I remember correct and if I have heard the Minister clearly, he has admitted that there is a prima facie case in it. When once a prima facie case has been made out, the next step would be to put them under suspension, even though according to me, suspension is not a punishment. That is the usual course to follow.

Mr Speaker:—At least minimum requirement.

Sri B. Ratnasabhapathi:—Has it been atleast done?

Sri Mohd. Ibrahim Ali Ansari:—No, Sir. It is very difficult to say, unless they go through the records.

Sri B. Ratnasabhapathi:—I heard the Minister has stated that there is a prima facie case. What is the action the Government would take immediately after conceding that, that there is a prima facie case?

Sri Mohd. Ibrahim Ali Ansari:—Unless we hear from the Vigilance Commissioner, as the enquiry is with the A.C.B. we are not in a position to do anything. Immediately on hearing from them we will take action.

శ్రీ వి. పాలపెల్లి (చోడవరం):— ఒకటిన్నర సంవత్సరాలయినప్పటికి విచిష వరును విచారణ చేయకపోవడానికి గల కారణాలేమిటి?

శ్రీ ఇబ్రహీం అలీ అన్సారి:— కారణాలు ఏమీ లేవు.

Sri V. Srikrishna:—The question of Vigilance Commission has come at a later stage. First of all when there is a prima facie case, automatically he should be suspended and a charge sheet should have been filed against him. Instead of that, he has been transferred to a more remunerative place where he can misappropriate more amounts. My point is whether he has been suspended from service?

Sri Mohd. Ibrahim Ali Ansari:—No, sir. If this was not taken up by the A. C. B we should have naturally issued charge sheet and taken action against him.

Mr. Speaker :—When was this referred to A. C. B. or when the A. C. B. has taken ?

Sri Mohd. Ibrahim Ali Ansari :–It was not referred to A. C. B. by the Government. But only on the petitioner's copy marked to A. C. B . and the Vigilance Commissioner, suo moto, they have taken up the enquiry.

Mr. Speaker :—Should it be presumed that they have begun enquiry from March 1970 or 1971 ?

Sri Mohd. Ibrahim Ali Ansari : –The date of taking up the enquiry by the A. C. B. is not given.

Sri B. Ratnasabhapathi :—Can the Minister tell us what the contents of the report of the Additional Director before he has transferred all the files to the A. C. B.

Sri Mohd. Ibrahim Ali Ansari :—Those two were transferred on the recommendation of the Vigilance Commissioner.

Sri B. Ratnasabhapathi :—The report goes to the Vigilance Commission. That is in the last phase of the the old enquiry. My point is, the Addl. Director has been entrusted with the task of enquiry before it was entrusted to the Anti-Corruption Bureau. What is report of the Additional Director of Medical Services.

Sri Md. Ibrahim Ali Ansari :—The Government in their G. O. Rt. No. 478 Health, dated 12-7-1971 appointed Dr. D. Ramanath, Additional Director of Medical & Health Services (Medical Care) as Enquiry Officer with instructions to finish the enquiry within a month. Accordingly, the enquiry was conducted duly following the classification, Control & Appeal Rules, and his enquiry report received in the Directorate on 2-3-1972, and was sent to Government on 14-3-1972. The Government in Memo dated 18-4-1972 accepted the findings of the Enquiry Officer and decided to drop further action against Dr. P. Somasundaram, so far as the allegations relating to the sale of X-Ray films are concerned. The enquiry Officer did not call for the petitioner to substantatiate his allegations.

Sri B. Ratnasabhapathi :—Sir, the Enquiry Report came to the Government and the Government had thought it fit to drop the enquiry report in view of the fact that they are refering the whole thing to the A. C. B., so far that is correct. What I want is, what are the contents of the report of the Addl. Director of Medical Services.

Sri Md. Ibrahim Ali Ansari :— Sir, actually this was enquired by two Addl, Directors, One Dr. Ramnath and later on by Dr. Jafri. Dr. Jafari went there. On this petition, the Superintendent, T.B.Hospital'Mangalagiri was addressed by the DM & HS on 29-2-1972 to offer detailed remarkes. As the copy of this petition was remarked to the Accoun ant-General. Andhra Pardesh, Hyderabad, in his reference dated 8-4-1972, the Accountant-General has pointed out that

many of the allegations are of financial nature' departmental investigations may be got made. It is only on this suggestion, the Director' M & HS proposed to depute an Audit Party.

Not satisfied with the explanation offered by the Superintendent, T. B. Hospital, Mangalagiri, the Director, Medical and Health Service has deputed Dr. S.M.H. Jaffari, Additional Director (P. E.) to Enquire into the allegations. He had enquired into them and in his report dated 9 6-1972, had stated that the Superintendent had informed him that the Inspector, Anti-Corruption Bureau, Guntur District has taken away the files relating to the sale of old X-Ray fi'ms and purchase of stoves and sterilisers et·. His report on various items of the allegations was as follows.

Sri B. Ratnasabhapathy :—These are all about the dates of the visits of the Addl Director and his coming back. Beyond that there is not a single detail in the answer given by the hon. Minister. I would request him one thing. This file does not contain the report of the Addl Director of Medical Services. If the Speaker permits, Sir, let the Minister place the entire report with the contents, with all the details on the Table of the House by tomorrow or day after. That will be perhaps, more useful. This question will be of no use unless the details of the report of the Addl. Director are placed.

Sri Md. Ibrahim Ali Ansari :—This report I will read out, Sir. It is very difficult to inspect the Admission Register but the procedure followed here is that admission of patients is regulated by a Committee and some time, the Superintendent of the Hospital is empowered to admit cases directly. Unless the whole procedure adopted is scrutinised, it cannot be commented.

Kitchen utensils and other articles : Quotations were called for only from two firms instead of 6 firms and the orders were placed on M/s Srinivasa Metal and Iron Stores, Mangalagiri. I feel that these two firms are one and the same under two names. The alluminium milk cans were purchased at a cost of Rs 724.50 and Kitchen utensils were purchased to a tune of Rs. 5, 69.59 and the alluminium labour charges to a tune of Rs. 600. The whole issue needs careful scrutiny. These are the things. This is the report. He could not go into further details as the records were seized by the A. C. B.

Sri V. Srikrishna :—That report was submitted in June, 1972, is it so?

Sri Md. Ibrahim Ali Ansari :—It was under allegation made on 28-3-72.

Sri V. Srikrishna :—Presuming that an employee of the hospital has revealed all these malpractices and misappropriation to the citizens there, this whole gang of culprits framed a charge-sheet against him stating that he has taken one rupee bribe and his services terminated on the pleas that he has taken one rupee bribe; whereas this fellow and the whole gang has snatched away the whole amount. Is it true? Does the Minister agree. There is one Mr. Jayarao,

Sri Md. Ibrahim Ali Ansari :—No Sir. He is not going to be set free. Action will be taken immediately after getting the report from the A. C. B.

Sri V. Srikrishna :— Do you know the other fact also that one Mr. Jayarao was terminated on the plea that he has taken one rupee as a bribe.

श्रीमती जे. ईश्वरीबाई :—यह शर्म की बात है कि डाइरेक्टर्स पैसा खा जाते हैं सुपरेनडेंट या यू. डी. सी. पैसा खा जाते हैं। आखिर गवर्नमेंट ऐसी सूरत में क्या करती है...

شری محمد ابراهیم علی انصاری - پوری کہانی سننے کے بعد بھی آپ پوچھ رہی ہیں -

श्रीमती जे. ईश्वरीबाई :—मुशकिल तो यही है कि आपकी पूरी कहानी सुनने के बाद भी समझ में नहीं आती।

శ్రీ వి. సత్యనారాయణ :—మంత్రిగారు ఇచ్చేటటువంటి సమాధానం ఎంత శ్రద్ధగా విన్నా అర్థం చేసుకోవడం కష్టంగా ఉంది. అందుచేత మంత్రిగారు ఇచ్చే టటువంటి సమాధానం రిటన్‌గా ఇస్తే బాగుంటుంది.

श्रीमती जे. ईश्वरीबाई :—कहानी तो आपने सुनाई। लेकिन इस कहानी का नतीजा क्या निकला वह बतलाने के लिए मैं पूछती हूं।

شری محمد ابراهیم علی انصاری - کسی چیز کا نتیجہ فوری نہیں نکلتا -

Sri Y. Venkatrao :—The preliminary enquiry revealed that there is prima facie case. When there is prima facie case, is it not the duty of the Government to put the erring officer under suspension.

Mr Speaker :—The last word on the matter as said by the Minister is that the whole record was taken by the A. C. B. and the A. C. B. is seized of the situation. As and when the report comes from the A.C.B. action will be taken.

శ్రీ ఎ. వెంకట్రావు :—ఇంత గంభీరగోరం అసెంబ్లీలో జరిగిన తరువాత ఆ ఆఫీసరు మీద యాక్షన్ను తీసుకోకపోతె మనం అప్రతిష్ట అవుతాము. The least action should be to keep him under suspension, if it is not done.

Sri V. Srikrishna :—The reference of the matter to the A. C. B. does not come in the way of suspending that officer.

Sri Md. Ibrahim Ali Ansari :—No Sir. Actually the officer was transfered before the Vigilance Commissioner asked us to transfer him. It was replied back saying that they have already been transferred.

SHORT NOTICE QUESTIONS & ANSWERS

ELECTRICITY CHARGES DUES BY THE FERRO ALLOY CO. GARIVII

S. N. Q. No. 1515-Y. Sarvasri Vanka Satyanarayana and V. Srikrishna :-Will the Hon'ble Minister forPower and Women Welfare be pleased to state :

(a) whether it is a fact that Ferro Alloys Co., of Garividi in Sirkakulam District owes Rs.40/- lakhs to the A. p. Electricity Board towards electricity charges;

(b) whether is it a fact that the Board has disconnected power supply to this plant; and

(c) whether it is also a fact that without realising the above said amount the Board has ordered reconnection in June 1972

Smt. B. Jayaprada :—

(a) According to the terms of agreement entered into with M/S Ferro Alloys Corporation Ltd. on the 6th March 1969. the arrears of current consumption charges come to about Rs 24 lakhs.

(b) Yes, Sir.

(c) Yes.

శ్రీ వి. సత్యనారాయణ :—అధ్యక్ష, ఏకి సమాధానం చెబుతూ 40 లక్షలు కాదు 24 లక్షలు అంటున్నాను. అయితే డబ్బు కట్టారా? కడితే ఇచ్చారా?

శ్రీమతి బి. జయప్రద :—24 లక్షలు ఉన్న మాట వాస్తవం. 5 లక్షలు వారి డిపాజిట్లు ఉంటే అది అడ్జస్టు చేశారు.

They are in arrears to the tune of 19 lakhs, Sir and because there is so much of investment, labour potential is lying idle. 8000 to 4,000 workers are there without employment. Because it is a power intensive industry, we thought it will pay for itself and that is the best way of getting back our arrears. So the connection was restored, Sir.

శ్రీ వి. సత్యనారాయణ :—బిగినింగులో 3 వేలమంది వర్కర్సు ఉన్నారని చెబుతు. అయినా 24 లక్షలు బాకీ ఉంటే ఎందుకు కట్ చేశారు. అప్పుడు లేని ఈ సమస్య ఇప్పుడు ఎందుకు వచ్చినది.

Smt. B. Jayaprada :—Board has taken action at the intervention of the Government, and the connection was restored because the labour unemployment was apprehended.

శ్రీ వి. శ్రీకృష్ణ :— ఇప్పుడు మామూలుగా హౌసింగ్ కనెక్షన్ ఇచ్చిన చోట ఆ ఇండ్ల కరెంటుకి స్పెషలేటెడ్ క్లైమ్ ఉంటుంది. ఆ క్లైమ్‌లోపల కట్టకపోతే ఆ వ్యక్తులు కీకి వేస్తారు; ఇప్పుడు ఇంత బాగా పాడిపంట్లు వచ్చేటటువంటి కరెంటు

నుంచి 24 లక్షలు అంటున్నప్పటికీ ఎందుకు అక్యూములేట్ అయింది. కనీసం ఇప్పుడైనా పార్సిక్యూట్ చేసి అయినా సరే దానిని రాబట్టే దానికి ప్రయత్నం చేయకుండా మళ్లీ కనెక్షన్ ఇవ్వడం ఎందుకు జరిగింది.

శ్రీమతి బి. జయప్రద :—కాదండి. 68 నుంచి 71 వరకు పే చేస్తూనే ఉన్నారు. All of a sudden, the concern suffered some loss and their material could not be exported, and money not being realised, they ran into arrears.

శ్రీ బి. రత్నసభాపతి :—ఇప్పుడు 69 వ సంవత్సరానికి 24 లక్షలు బాకీ ఉన్నట్లు మంత్రిగారు చెప్పినట్లు ఉన్నది. మరి ఎన్ని సంవత్సరముల నుంచి అక్యూములేట్ అయి 24 లక్షలుగా అయింది : మరి ఈ కంపెనీకి ప్రత్యేకంగా ఈ ఫేవర్ చూపించారా లేకపోతే ఇట్లాంటివి ఇంకేవైనా ఉన్నాయా ? వాటికి కూడ ఇటువంటి కన్సెషన్ చూపించారా ?

Smt. B. Jayaprada :— It was a power intensive concern and the restoration of Electricity was the only way to make it stand up again and pay the arrears.

శ్రీ బి. రత్నసభాపతి :—నా ప్రశ్న ఆన్సర్ చేయలేదండి. ఇప్పుడు 24 లక్షలవరకు బాకీ ఉన్నదంటున్నారు. ఇది ఎన్ని సంవత్సరాలనుంచి అక్యూములేట్ అయింది ? ప్రతి సంవత్సరము కొంతైనా కడుతున్నారా ? మొత్తము కట్టడం లేదా ?

Mr. Speaker .— According to the information, they paid upto 1967. They suffered losses and so the arrears accumulated for two years. The Board ordered its re-connection on the representation of the concern and at the intervention of the Government to restore the power.

శ్రీమతి బి. జయప్రద :—సిన్స్ 1971 అని చెప్పానండి. 1971 నుండి ఈ సంవత్సరమువరకు అరియర్సు ఉన్నాయి.

Sri B. Ratnasabhapathi:— Whether such concession was shown to any other firm. What are the special reasons which weighed with the Government to give this unusual concession ?

Smt. B. Jayaprada :— I have already submitted, this is a power intensive industry. They have given an undertaking also that they will pay 7 1/2 lakhs plus the future consumption charges, and the first instalment of 2 1/2 lakhs would be paid by about middle of July, 1972. The other 5 lakhs will be paid in monthly instalments.

శ్రీ వల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి :— 5 లక్షలు రూపాయలు ధరావత్తు ఈ బిల్లులో అడ్జస్టు చేసుకొన్నామని చెప్పుతున్నారండి. అసలు ధరావత్తు కట్టకుండా ఉంటే దానికి కనెక్షన్ ఇవ్వడానికి వీలులేదు. ధరావత్తును ఎప్పుడు అడ్జస్టు చేసుకొంటారంటే డిస్కనెక్షన్ శాశ్వతంగా చేసేపని అయితే అప్పుడు ఆ బిల్లులో అడ్జస్టు చేసుకొని మిగతా దానికి దావాకు పోవాలి. మరి డిపాజిట్ ఇప్పుడు అడ్జస్టు చేసుకోడానికి ఎట్లా వీలైందండి ? రూల్సు పర్మిట్ చేసినాయా. 5 లక్షల రూపాయలు 24 లక్షల రూపాయలకు చెల్లువేసుకొంటే దానిని క్లోజ్ చేయాలనే కదా ?

శ్రీమతి బి. జయప్రద :— డిస్‌కనెక్షన్ చేసిన తరువాత అడ్జస్టు చేసినారు. మళ్లీవారు డిపాజిట్ కట్టిన తరువాత కనెక్షన్ ఇవ్వాలండి. They had deposited five lakhs. That money was adjusted. Then again, they made another deposit of four lakhs.

శ్రీ పి. సాంబశివరాజు (గజపతినగరం) :— నాకు తెలిసినంతవరకు 71 లో పవర్ రేటు ఇన్‌క్రీజ్ చేసినారు. ఇది పవర్ ఓరియెంటెడ్ ఇండస్ట్రీస్, అందుచేత మీరు ఇన్‌క్రీజ్ చేస్తే మేము ఇది రన్ చేయలేము అంటే అప్పుడు స్టే ఆర్డర్సు ఇచ్చారు. అప్పటినుంచి అరియర్స్ ఉండిపోయినాయి. ఇప్పుడు ఈ పవర్ ఓరియెంటెడ్ ఇండస్ట్రీసుమీద ఒక కమిటీ వేసినారు వారికి రిప్రెషన్సు దేనికి ఇవ్వాలని. ఆ కమిటీ ఏదైనా రిపోర్టు సబ్మిట్ చేసిందా ? చేసిఉంటే దానిమీద గవర్నమెంటు తీసుకొన్నటువంటి చర్య ఏమిటి ?

పెట్టి వాళ్ళను పూర్తి చేసినప్పుడే న్యాయం చేసిన వారం అవుతామని నేను మనవి చేస్తున్నాను. ఇనిగాక సెక్షన్ ఆఫీసరులు 170 నుంచి ఉండాలి. హెడ్ ఆఫ్ ది డిపార్టుమెంట్సులో కాని సెక్రటేరియట్‌లో కాని 6గురు మాత్రమే ఉన్నారు. ఉద్యోగాలలో హరిజనులకు రిజర్వేషన్ ఉన్నట్టుగా ఇక్కడ కూడా రిజర్వేషన్ ఉండాలని మనవి చేస్తున్నాను. ఈ హరిజన డిపార్టుమెంటును పూర్తిగా మార్చాలి. హరిజన డెవలప్‌మెంటు బోర్డును ఒకదానిని వేసి ఈ హరిజనులకు వచ్చేటటువంటి ఫండ్సు అంతా కూడా దీన్లోనే తెలంగాణా రిజనల్ కమిటీలో ఏవిధంగా సబ్-ప్లాన్ చేసి ఫండ్సు ఖర్చు పెడ్తున్నామో ఆ విధంగా చేయాలని కోరుతున్నాను. ఈ హరిజన డెవలప్‌మెంటు బోర్డులో కూడా ఒక స్టాట్యూటరీ బోర్డును నిర్మించి ఆ రకంగా అజమాయిషీ జరిగేట్లు మార్పులు మనవి చేస్తున్నాను. ఆ రకంవారు ఈ సోషల్ వెల్‌ఫేర్ నుంచి హరిజన వెల్‌ఫేర్ పూర్తిగా సెపరేట్ చేయాలని నేను కోరుతున్నాను. రకంవారు ఈ పంచాయతీరాజ్‌లో డ్యూయల్ అజమాయిషీ జరుగుతున్నది. సోషల్ వెల్‌ఫేర్ డిపార్టుమెంటువారు ఒక రకంగా అజమాయిషీ చేస్తూ ఉంటే పంచాయతీరాజ్‌లో ఇంకో రకమైన అజమాయిషీ జరుగుతున్నది. సోషల్ సర్వీసు యాక్టివిటీసు అని జరుగుతున్నాయి. ఈ సోషల్ సర్వీసు యాక్టివిటీసు అంతా కూడా ఈ పంచాయతీరాజ్ నుంచి తీసివేయాలని మనవిచేస్తున్నాను. ఎందుకంటే—పంచాయతీరాజ్‌లో కరప్షను కావలసినట్లు పేర్కొని పోయింది. గత 16 సంవత్సరాలలో దాదాపు 13 కోట్ల రూపాయలు హరిజన వెల్ఫేరుకు ఖర్చు పెట్టవలసినది పోయి ఇతర ఖర్చులకు ఖర్చు పెట్టారు. జనరల్ ఫండ్సులోనుంచి 15% ఖర్చు పెట్టాలంటే ఈ సమితులు వాళ్ళు ఖర్చు పెట్టలేదు. అటువంటి డబ్బు దాదాపు 7 కోట్లుదాకా ఇతరత్రా ఖర్చు అయింది. అంటే 20 కోట్ల రూపాయలు పంచాయతీరాజ్ వారు హరిజన వెల్ఫేర్‌కి బాకీపడి ఉన్నారని మనవిచేస్తున్నాను. ఆ డబ్బునంతా జమకట్టి హరిజన వెల్ఫేరుకు ఖర్చు పెట్టాలని మనవిచేస్తున్నాను. ఈ హాస్టింగు ఫెడరేషను గురించి నేను మంత్రిగారితో కూడా మనవిచేసాను. అందులో సింగిల్ రూమ్ సెనమెంట్సు అనేవి ఉండకూడదు. డబుల్ రూమ్సు కట్టించాలి 2,500 రులు పెట్టి కాని 3,000 రులు పెట్టి కాని ఇళ్లు కట్టించాలి; కొంతమందికి తక్కువ వచ్చినా సరే. అవి మంచి సౌకర్యాలతో కట్టించాలని మనవిచేసాను. కనుక వాటియందు శ్రద్ధ తీసుకోవాలని కోరుతున్నాను. హ్యాండులూమ్ వీవర్సుకి, బ్యాక్‌వర్డు క్లాసెస్‌కు, ట్రయిబల్సుకు ఈ ఫెడరేషనులో నుంచి డబ్బు ఖర్చు పెట్టడం అంత మంచి పనికాదని మనవిచేస్తున్నాను. డెవలప్‌మెంటు కార్పొరేషను ఒకదానిని ఏర్పాటు చేస్తామని బడ్జెట్ స్పీచ్‌లో మంత్రిగారు చెప్పారు. వారు ఇచ్చినటువంటి నోటులో కూడా ప్రస్తావించడం జరిగింది. అటువంటి డెవలప్‌మెంటు కార్పొరేషనును ప్రభుత్వం క్రియేట్ చేస్తున్నందుకు నా ధన్యవాదాలు అర్పిస్తున్నాను. ఆ డెవలప్‌మెంటు కార్పొరేషను ద్వారా ఆర్థికాభివృద్ధి, వైజ్ఞానికాభివృద్ధి జరగాలని చేస్తున్నారు. అందువల్ల ఈ సిల్వర్ జూబ్లీ ఇయర్‌లో ప్రభుత్వం కనీసం ఒక 5 కోట్ల రూపాయలైనా ఆడ్ హాక్ గ్రాంటు షేర్ కాపిటల్‌గా ఇచ్చి ఆ డెవలప్‌మెంటు కార్పొరేషనును వత్రమంగా పటిష్ఠపరిచే వద్దకులు వెతకాలని మనవిచేస్తున్నాను. తరువాత హరిజనులకు భూములు పంచుతున్నారు. దానిలో కూడా యీ హరిజన వెల్ఫేర్ మంత్రిగారు తగు శ్రద్ధ

తీసుకోవాలని, హరిజనులకు రావలసిన కోటా ఉద్యోగాలుకాని ఇతరత్రా రావలసిన అన్నీ వారి అజమాయిషి తీసుకోవాలని కోరుతున్నాను. హరిజనులు ప్రతి గ్రామంలోను అనేక ఇబ్బందులు పడుతున్నారు. వాటికి హరిజన మినిస్టరుగారే బాధ్యత వహించి యీ పనులన్నీ నిర్వర్తించాలని వారికి నేను మనవిచేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి :—అధ్యక్ష, యీ డిమాండు నోటు మాకు ఇచ్చారు. అందులో హరిజనులకు సంబంధించిన విషయాలు మాత్రం పెద్ద అక్షరాలతో వ్రాసారు. గిరిజనులకు సంబంధించిన విషయాలు మాత్రం చాలా చిన్న అక్షరాలతో వ్రాసారు. భీమారావు గారు భీమబలుడు. ఆయన ఎందుకని ఒప్పుకున్నారో. ఎమ్.వి. కృష్ణారావుగారిదే పై చెయ్యి అవుతుంది కాని భీమారావుగారిది పై చేయి కావడంలేదు. ఏ విషయం వచ్చినా, గిరిజనులకు సంబంధించి వారి పట్ల చిన్నచూపు చూస్తున్నారు. గిరిజనులు నోరులేనివాళ్లు అనేది మాత్రము యథార్థము. హరిజనులు కాస్తా నోరుగలిగినవాళ్లు. నానాదాసులాంటి వాళ్లు ఉన్నారు గనుక వారికి కొంతైనా న్యాయము కలుగుతుంది కాని గిరిజనులకు మాత్రము ఏ పాటి న్యాయముకూడ కలిగినట్లు కనిపించడంలేదు. సార్థకనామధేయుడని అనిపించుకోవాలని భీమరావుగారిని కోరుతున్నాను. భీమపరుడని అనిపించుకోవలసిందని. చంగల్ రెడ్డిగారి కమిటీ నివేదిక అందిన తరువాత ప్రభుత్వము దానిమీద తమ అభిప్రాయము వ్యక్తపరచలేదు. కౌన్సిల్ చేత నామినేట్ చేయబడినటువంటి ఒక కమిటీ ఝుణ్ణంగా హాస్టల్సు విషయాలు పరిశీలించి ఒక నివేదిక పొందుపరచి ఇచ్చింది. ఆ నివేదిక గురించి ప్రభుత్వ అభిప్రాయము ఏమిటి ? ఆ నివేదికను యథాతథంగా అమలుపరచే ఏర్పాట్లు ఏమైనా చేస్తున్నారా అనే విషయం క్రిష్ణారావుగారు రేపు వారి జవాబులో చెప్పితే బాగుంటుంది. దానిలో ఉన్నటువంటి ప్రధానమైనటువంటి విషయం అన్ని హాస్టల్సు ప్రొవిన్షియలైజ్ చేయాలని. అవి వ్యాపార సంస్థలుగా తయారైనాయి. అవి నిజంగా పసిబిడ్డల శ్రేయస్సు కొరకు కాకుండా స్వలాభాలు ఆర్జించడానికి ఉపయోగపడేటటువంటి హాస్టల్సుగా తయారైనాయి. నానాదాసుగారు అనవచ్చును కొంతమంది హరిజనులు నిర్వహిస్తున్న హాస్టల్సు మెరుగ్గా నడుస్తున్నాయని. నేను కాదనను. మిగతావారు నిర్వహిస్తున్నటువంటి హాస్టల్సు అవి ఎక్కువగా వ్యాపార సంస్థలుగా తయారై పోయినాయి. స్వార్థానికి ఉపయోగపడేటటువంటివిగా వాడుకొంటున్నారు. ఆస్పిని జాతీయమంటారు. బస్సులు జాతీయమంటారు, భూములు జాతీయము, భూసంస్కరణలు అంటున్నారు అవన్ని హర్షిస్తున్నాము, ఆమోదిస్తున్నాము. కాని ఈ హాస్టల్సును మాత్రము ఎందుకు మీరు సబ్సిడైజ్డ్ హాస్టల్సుగానే ఉంచుతున్నారో అర్థంకావడంలేదు. ఎలెక్షన్సులో మీ పార్టీలకు చెందాలని ఒక్కొక్క నియోజకవర్గములో ఒక్క హాస్టల్ మేనేజరు అటాచ్ చేసి కాంగ్రెసు అభ్యర్థులను గెలిపించడానికి ఉంచితాడా లేకపోతే వారు కాంగ్రెసు ఫండుకనో ఇంకోదానికనో ఇస్తూఉంటే చూస్తూ ఊరుకొంటున్నారా.

శ్రీ కె. భీమరావు :—వాళ్ళకే డబ్బు చాలకపోతే, ఇంకా ఇచ్చేదానికి డబ్బు ఎక్కడనుంచి వస్తుందండి.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి :—మీరు ఇచ్చే గ్రాంట్లు మాత్రమేకాకుండా, సెంట్రల్ గవర్నమెంటు నుంచి గ్రాంట్లు వస్తున్నాయి, ఇంకా విదేశాల నుంచి సహాయము తెచ్చుకొంటున్నారు ; పాలపొడి, నూనె, పిండి ఎగైరాలు వస్తుంది. వాటిని అమ్ముకొని సంపాదించుకొంటున్నారు ఒక లారీ పాలపొడి అమ్మితే 60 వేల రూపాయలు వస్తూఉంటే, ఆ డబ్బులో కనీసం పార్టీకి చందా ఇస్తూఉండేది యథార్థం అనేది లోకానికంతకు తెలుసును. తరువాత ఇచ్చేటటువంటి స్కాలర్ షిప్పు మేనేజ్‌మెంటు చేతికి ఇస్తున్నారు ; నేరుగా ఆ స్టూడెంట్సుకే ఇస్తే బాగుంటుంది. మీ అధికారుల ద్వారా వారి అక్విజెన్సు తీసుకొని ఆ విధంగా వారికి డైరెక్టుగా అందజేస్తే వారికి ఖచ్చితంగా అందడానికి వీలుంటుంది. ప్రయివేట్ మేనేజ్‌మెంటు వారికి ఎందుకు ఇస్తున్నారని ? తరువాత ఓల్డు ఏజ్ పెన్షన్సు చాలా దారుణమైనటువంటి విషయము. ఆవిటివాళ్ళయితే తప్ప, కాలు పోయి ఉంటేనో, కన్ను పోయి ఉంటేనో తప్ప తక్కినవారికి ఇది మంజూరు చేయడం నిలిపివేసినారు. వయస్సుతో నిమిత్తము లేకుండా, 70 యేళ్ళు వచ్చినా సరే, ఎవరు ఆతనిని చూసేవాళ్ళు లేక పోయినా కూడ అటువంటి వ్యక్తికి ఈ ఓల్డు ఏజ్ పెన్షను శాంక్షన్ కావడంలేదు. దానికి కారణము ధనాభావము అంటున్నారు. అన్నిటికంటె ముఖ్యము డిస్ట్రిక్టు ట్రెజరీనుంచి వాళ్ళకు మనీఆర్డర్సు పంపించడంలో జాప్యము జరుగుతున్నది, 4, 5 నెలలకు గాని వాళ్ళకు ముట్టడంలేదు. ప్రతినెల రావడంలేదు. రేపు వస్తుందనగ ముందురోజు చచ్చిపోయి ఉంటాడు. దానికి కారణము ఏమిటంటే ఆంత కాలము ఆకలిబాధకు తట్టుకోలేక చనిపోయే పరిస్థితి వస్తుందన్న మాట.

శ్రీ కె. భీమరావు :—అటువంటివాళ్ళు ఎవరైనా ఉన్నారా ?

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి :—చాలామంది ఆ విధంగా చనిపోయినారు. పేర్లు చెప్పమంటే కూడ మీకు త్వరలో అందిస్తాను. కనుక మీరు నెల నెల వారికి ఇస్తూఉంటే వారు చావకుండా బ్రతకడానికి అవకాశము ఉంటుంది. మరి 5 నెలలు వస్తు పెడితే మరి చావకుండా బ్రతకడానికి ఎట్లా వీలవుతుంది ? తరువాత, బరియల్ గ్రౌండ్సు, పాత్‌వేసు, అక్విజిషన్ ఆఫ్ హౌస్ సైట్స్ ఇవన్నీ పెద్ద సమస్యగా తయారైనాయి. ప్రభుత్వమునకు చెందిన భూములైనా ఆలస్యము చేస్తున్నారు రివిన్యూ అధికారులు. డిస్ట్రిక్టు వెల్‌ఫేర్ ఆఫీసరు కలెక్టరు కంట్రోలులో ఉన్నప్పటికి కూడ ఈ విషయంలో ఆలస్యం జరుగుతున్నది. డ్రాపు నోటిఫికేషన్ అప్రూవల్ అని, మళ్ళీ పబ్లికేషన్ అని, మరి అవార్డ్సు అని, ప్రొపోజింగ్సు అని ఇదంతా చాలా లెజిరియన్ ప్రొసెస్‌గా తయారైంది. అనవసరంగా ఇంత జాప్యము చేసే ఆవశ్యకత ఎందుకు వచ్చిందో నాకు అర్థం కావడంలేదు. 10 సంవత్సరాలనుంచి పెండింగుగా ఉండేటటువంటి కేసులు ఉన్నాయి. ఈ అక్విజిషన్ ఆఫ్ హౌస్ సైట్సు ఫర్ షెడ్యూల్ కాస్టు, ప్రొవిజన్ ఆఫ్ బరియల్ గ్రౌండ్సు అనేటటువంటి వినాదము తప్ప ఎక్కడైనా ఇవి ఇచ్చినారా అవి అడుగుతున్నాము. మా తాలూకాలో ఒక కేసు గురించి 10 సంవత్సరాలుగా తంటాలు పడుతున్నాము, బరియల్ గ్రౌండ్ ఫర్ హరిజన్సు అది సాధ్యము కాలేదు. అదేవిధంగా పాత్‌వేసు కొరకు 7 సంవత్సరాలుగా తంటాలు పడుతున్నాము. ఈనాటికి కల్పించడం లేదు. మరి

ఏ విధంగా ఈ సమస్యలన్నీ పరిష్కారం చేస్తారో అర్థం కావడంలేదు. ఇప్పుడు సముద్ర ప్రాంతములో నూటికి నూరుపాళ్ళు హరిజనులు వివసిస్తున్నటువంటి గ్రామాలు ఉన్నాయి వారు మంచినీళ్ళ గుంటలలో త్రాగుతున్నారు. ఈనాటివరకు వారికి ప్రొటెక్టెడ్ వాటర్ సప్లయి ఇచ్చినటువంటి పాపాన పోలేదు. మరి నూటికి నూరు పాళ్ళు గ్రాంటు దీనికొరకు ఇస్తున్నాము హరిజనులకు అని అంటున్నారు. కాని వారికి జరిగేది ఏమిటి ? గుంటలలో నీరు త్రాగుతున్నారు. ఇక కోస్టల్ బెడ్‌లో ఉన్నటువంటి హరిజన్నుకు ఇళ్ళ స్థలాలు కూడ ఏర్పాటు చేయకుండా ఉండే సందర్భాలు చాలా ఉన్నాయి. 30 వేలు రూపాయలు ఖర్చుపెట్టి అక్వయిర్ చేసి కాంపెన్సేషన్ 10 వేలు రూపాయలు ఇచ్చిన సందర్భాలలో కూడ హరిజనులకు ఇళ్ళ స్థలాలు చేయకుండా యథాలపధంగా ఉంచివేసిన సందర్భాలు చాలా ఉన్నాయి. ఈ సందర్భంలో వాకాడు హాస్టలు విషయం గురించి చెప్పకపోవడం న్యాయం కాదు. దాని విషయంలో అనేకమైన ఆరోపణలు నేను చేశాను, నాకు ముందు ఉన్నటువంటి ఎం.ఎల్.ఏ. చేసినాడు, కౌన్సిల్‌లో ఒక మెంబరు చేసినాడు. ఆ ఆరోపణలు జిల్లా కలెక్టరుకు పంపించారు. ఆయనేమో సబ్ కలెక్టరుకు పంపించారు. ఆయన వాకాడు కరణానికి పంపించబోతున్నాడు. కరణము తలారికి పంపిస్తే అక్కడికి అది ఫైనల్ అయిపోతుంది. ఆ తలారి పోయి అంతా సక్రమంగా ఉందని ఒక రిపోర్టు వ్రాసుకొని వచ్చి కరణము ద్వారా కలెక్టరుకు పంపిస్తే, వారు మన అసెంబ్లీకి అందజేస్తే ఋజ్జంగా మనము అర్థం చేసుకోవచ్చు.

శ్రీ ఎం.వి. క్రిష్ణారావు :—కలెక్టరు ఎన్‌క్వయిరీ అయింది, రిపోర్టు పంపించారు.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి :— దానిమీద నేను ఛాలెంజ్ చేస్తున్నాను. కలెక్టరు సబ్ కలెక్టరుకు పంపించారా లేదా అని అడుగుతున్నాను. కలెక్టరు శంకరన్‌గారు ఉండేటప్పుడు ఒక కలెక్టరుకు ఇది అలవికాని పని, 10 మంది సీనియర్ ఐ.ఎ.ఎస్. ఆఫీసర్సు పోతేగాని అక్కడ ఉన్నటువంటి పరిస్థితులు అర్థం చేసుకోలేమని అందువల్ల నేను ఒకడిని చాలనని తిరిగి పంపించానని వారు చెప్పినారు. ఇప్పుడు ఎం. ఎన్. వీరరాఘవన్‌గారు చెప్పినారు నేను సబ్ కలెక్టరుకు పంపించి విచారించమని చెప్పానని. సబ్ కలెక్టరుగారిని కూడ నేను అడిగాను మీరు విచారిస్తారా అని. అప్పుడప్పుడు — ఇదేమి చిన్న పని కాదు, నాకు అలివి అయ్యే పని కాదు, నాకు వేసినారు ఆయనకు సాధ్యము గాక అని. ఇటువంటి ఘోరమైన పరిస్థితి. అక్కడ రేవ్ జరుగుతుంది, మినప్రొప్రియేషను. ఇల్లీగల్ యాక్టు జరుగుతున్నాయి. లక్షలకొలది వచ్చినటువంటి పాలపొడి, గోధుమలు వగైరా అన్నీ దుబారా అయిపోతున్నాయి అని చెప్పుతూ ఉంటే చెవిటికి శంఖు ఊదినట్లే ఉందిగాని ఏ మాత్రము పట్టించుకోవడం లేదు. చాలా సిగ్గుగా ఉంది. నేను చాలెంజ్ చేస్తున్నాను. సెంట్రల్ బీరో ఆఫ్ ఇన్వెస్టిగేషనుకు రెఫర్ చేయండి, నేను పెట్టినటువంటి ఆలిగేషన్సు రుజువు కాకపోతే నేను రిజైను చేస్తాను, మరి రుజువు చేయగలిగితే మరి క్రిష్ణారావుగారు మంత్రి పదవికి మాత్రం రిజైను చేయండి, కాసన సభ్యుడుగా ఉండవచ్చు.

శ్రీ ఎం. వి. కృష్ణారావు :—మీకు ఉన్న బగాదాలో మేము ఎక్కడ రిజైన్ చేసేది. కలెక్టరు ప్రిలిమినరీ రిపోర్టు పంపించారు. మా డైరెక్టరుగారు కూడా వెళ్ళుతున్నారు.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి :—నేను కోరేది, మీరు వారిని డిఫెండ్ చేయవద్దని.

శ్రీ ఎం. వి. కృష్ణారావు :—డిఫెండ్ కాదు. మేము చాలా టీర్మ్‌గా ఎన్‌క్వయిరీ చేయిస్తున్నాము. మీరు ఇంకా ఎవరినైనా ఎంక్వయిరీకి పంపించమంటే పంపిస్తాను.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి :—నేను దానిని సి. బి. ఐ. కి రిఫర్ చేయమంటున్నాను. అక్కడ చాల అన్యాయాలు జరుగుతున్నాయి; అక్కడ ఒక కోటి రూ. లు. ఆర్డించారని నేను రుజువు చేస్తాను.

శ్రీ వి. శ్రీకృష్ణ :—వారు ఇదివరకు ఆరడుగులుండేవి, ఇప్పుడు ఏడు అడుగులకు పెరిగారు. అక్కడ ఎంక్వయిరీకి కలెక్టర్ పనికిరారు. సి. బి. ఐ చేత ఎంక్వయిరీ చేయించాలి. ఆయన సామాన్యమైన మనిషికాదు.

శ్రీ డి వెంకటేశం :—మంత్రిగారు ఎంక్వయిరీ చేయిస్తామన్నారు. ఆ ఎంక్వయిరీకి పంపించే ఆఫీసర్‌ను శ్రీనివాసులురెడ్డిగారి సహాయం తీసుకొనేటట్లు చేస్తారా?

శ్రీ ఎం. వి. కృష్ణారావు :—ఎంక్వయిరీ ఆఫీసర్‌కు వారు ఏదైనా చెప్పవచ్చును.

శ్రీ డి. వెంకటేశం :—మీ ఎంక్వయిరీ ఆఫీసర్ ఎపుడు పోతారో ఏమో మాకు తెలియటం లేదు. ఇంత సీరియస్ ఎలిగేషన్స్ చేసినతర్వాత, దాని నిజానిజాలు తెలుసుకోవలసిన బాధ్యత ప్రభుత్వంపైన ఉంది. మీరు ఎంక్వయిరీకి పంపించే ఆఫీసర్ శ్రీ శ్రీనివాసులురెడ్డిగారితో కలిసి ఎంక్వయిరీచేస్తే తప్పు ఏమిటి?

శ్రీ ఎం. వి. కృష్ణారావు :—ఇక మీరు శ్రీనివాసులురెడ్డి గారిని పంపించి ఎంక్వయిరీ చేయించమని చెబితే వారినే వేస్తాము.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి :—వేస్తే వేయండి. లేకపోతే సి.బి.ఐ. ని వేయడానికి ఎందుకు జంకుతున్నారు?

Sri B. Ratnasabhapathi:—Another commitment from the Minister is necessary in view of the statement he has very ably made that he would be prepared to appoint Mr. Srinivasulu Reddy to enquire in to the allegations. Without questioning his report, it must be accepted. Is he prepared to do it? On behalf of Sri Srinivasulu Reddy I will give this assurance that he will make as unbiassed a report as he could. Will he be prepared ro accept that report and take action on that?

శ్రీ ఎం. వి. కృష్ణారావు :—ఆరోపణ చేసినవారిచేతనే ఎంక్వయిరీ చేయించమంటారా? ఎవరైతే ఆరోపణ చేశారో, వారే ఎంక్వయిరీ చేస్తారంటే న్యాయం

కలుగుతుందా? ఎంక్వయిరీ ఆఫీసర్‌తో శ్రీనివాసులురెడ్డిగారిని సంపించి ఎంక్వయిరీ చేయించమంటే_పోని శ్రీనివాసులురెడ్డిగారినే ఎంక్వయిరీ చేయమనవచ్చుకదా అని అన్నాను. ఎంక్వయిరీ ఫీసర్‌తో వారి ఆరోపణలు చెప్పమనండి.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి :—సి. బి. ఐ. కి రిఫర్ చేయటానికి ఎందుకు జంకుతున్నారు? నిజంగా పేద్దమనుషులైతే, అక్కడ సక్రమంగా వ్యవహారం జరుగుతున్నదనే నమ్మకం మీకు ఉంటే— సి. బి. ఐ కి రిఫర్ చేయటానికి ఎందుకు జంకాలి?

శ్రీ ఎం. వి. క్రిష్ణారావు :—వారిపైన మాకు ప్రేమ లేదు. ఎంక్వయిరీ జరగాలి. ఎంక్వయిరీ జరిగినతరువాత ఆ రిపోర్టు వస్తే_తర్వాత అవసరమైతే తప్పనిసరిగా పేస్తాము. మేము నిష్పక్షపాతంగా ఎంక్వయిరీ చేయిస్తాము. అందులో ఎట్టి సందేహం లేదు.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి :—అంతవరకు హామీ ఇచ్చారు చాలు. హైదరాబాద్ మునిసిపల్ కార్పోరేషన్‌వారు ఒక బెగ్గర్ హోమ్ నడుపుతున్నారు. అందులో 50 మంది ఇన్‌మేట్స్ ఉన్నారు. వారికి 57,200 రూ. లు. ఖర్చు చేస్తున్నారు. మంత్రిగారు వెళ్ళి అది స్వయంగా చూడాలి. అందులో చాలా గోల్‌మాల్ ఉన్నట్లు కనుపిస్తున్నది. బెగ్గర్ హోమ్ బహుశా మన రాష్ట్రంలో అది ఒక్కటే ఉంది. 60 మందికి 57 వేల చిల్లర ఖర్చు అంటే_అది అలోచించండి. అందులో మిడిల్‌మెన్ ఎంతమంది తయారయ్యారు?

శ్రీ ఎం. వి. క్రిష్ణారావు :—ఎలాట్‌మెంట్ 57 వేల రూ. అంతా ఖర్చు కావటంలేదు. ఎంత ఖర్చు కావాలో అంతే ఖర్చు అవుతున్నది.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి :—మంత్రిగారు స్వయంగా వెళ్ళి ఎంక్వయిరీ చేస్తేగాని లాభం లేదు.

శ్రీమతి జి. కమలాదేవి (పాపన్నపేట) :—అధ్యక్షా, సోషల్ వెల్‌ఫేర్ మంత్రిగారు ప్రతిపాదించిన డిమాండును నేను హృదయపూర్వకంగా ఆమోదిస్తున్నాను. స్త్రీ సంక్షేమశాఖ చాలా అభ్యున్నత దశకు రావటం చాలా సంతోషదాయకమైన విషయము. సమసమాజ నిర్మాణం కొరకు స్త్రీల అభ్యున్నతి దొస్నల్యము కొరకు యీ బడ్జెటులో ఇంకా చాలా కేటాయించవలసినదిగా కోరుతున్నాను. స్త్రీ విద్యకు స్త్రీ స్వాతంత్ర్యము నకు. స్త్రీ సంక్షేమమునకు ఇంకను భారీఎత్తుగా చేయవలసిన కార్యక్రమాలు ఉన్నవి. తూర్పుగోదావరి జిల్లాలో 2 చిల్డ్రిన్‌హోమ్స్ 7 వుమెన్‌వెల్‌ఫేర్ సెంటర్స్, 7 క్రెచెస్, 1 బాలవిహార్ మాత్రం ఉన్నవి. స్త్రీ సంక్షేమంకోసం ఇంకా అభివృద్ధి చేయాలని ఇంకా ఎక్కువ బడ్జెట్ కేటాయించాలని కోరుతున్నాను. ఆ జిల్లాలో వృత్తిశిక్షణా కేంద్రాలు, స్త్రీ సంక్షేమ కేంద్రాలు, బాలవిహార్‌లు చాలా తక్కువగా వున్నవి. వి. టి. సి. సెంటర్స్ ఆ జిల్లాలో అసలు లేవు. అక్కడ ఎక్కువగా వొకేషనల్ ట్రయినింగ్ సెంటర్స్ పెట్టినట్లయితే ఎస్. ఎస్. ఎల్. సీ. పాసైన విద్యార్థులకు మధ్యతరగతి కుటుంబాలలో ఉన్న విద్యార్థులకు చాలా ఉపయోగకరంగా

ఉంటుందని భావిస్తున్నాను. వి. బి. సి. సెంటర్స్‌లో 9 నెలల ట్రయినింగ్— క్రైప్‌రై టింగ్, షార్ట్‌హాండ్, టైపనులలో ఇస్తే వారికి చిన్నచిన్న ఉద్యోగాలు చేసే అర్హత లభించగలదు. మా పూర్వగోదావరి జిల్లాలో అటువంటి సెంటర్స్ అసలు ఒక్కటికూడ లేనందున ఆ జిల్లాలో కాకినాడలో ఒక సెంటర్ పెట్టాలని కోరుతున్నాను. Homes for aged people for destitute children, physically and crippled children, beggars. ప్రతి జిల్లాలో సెంట్రల్‌గా ఉండేటట్లుగా కోరుతున్నాను. బెగ్గర్ హోమ్స్ నెలకొల్పి అందులో బెగ్గర్స్‌ను పెట్టి వారికి అనేక వస్తువులు కల్పించి గాంధీ మహాత్మా అనే నినాదాన్ని పాటించవలసినదిగా కోరుతున్నాను. బెగ్గరీని అనేకమంది ఒక వృత్తిగా పెట్టుకొని జీవనోపాధి పొందుతున్నారు. అటువంటి బెగ్గర్స్‌ను బెగ్గర్స్‌హోమ్స్‌లో పెట్టి వారికి కాపీక్ ఇవ్వవలసిందిగా తెచ్చ్వారా బెగ్గరీని తగ్గించవలసిందిగా కోరుతున్నాను. బెగ్గర్స్ వల్ల కొంగడనం కూడ జరుగుతున్నది. వారిని బెగ్గర్ హోమ్స్‌లో పెడితే వారికి జీవనోపాధి ఏర్పాటుచేసినవారం అవుతాము. ఇటువంటి సోషల్ వర్క్స్ చేసినట్లయితే దేశంలో అన్యాయము, ప్రగతికి దోహదం కలుగుతుందని భావిస్తున్నాను. వుమెన్ వెల్‌ఫేర్ సోషల్ వెల్‌ఫేర్‌కు ఈ బడ్జెట్‌లో ఇంకా ఎక్కువ కేటాయించి యిటువంటి సంస్థలను అభివృద్ధిలోకి తీసుకు రావాలని కోరుతున్నాను. మహిళామండలిలో చేతివృత్తులతో చేసిన వస్తువులకు మార్కెట్ లేకపోవడంవల్ల వారు నిరుత్సాహపడుతున్నారు. ఆటువంటివారిని ప్రభుత్వం ఎంకరేజ్ చేసి, వారు తయారుచేసిన వస్తువులకు మార్కెట్ యిప్పించవలసిందిగా కోరుతున్నాను. ఎప్లయిడ్ న్యూట్రిషన్ ప్రోగ్రామ్ బి. డి. ఓ. వుమెన్ వెల్‌ఫేర్ ఆఫీసర్స్ నిర్వహిస్తున్నారు. అందుకు ఎంఎస్సీ న్యూట్రిషన్ స్పెషలిస్టును ఎపాయింట్ చేసి వారిద్వారా ఇటువంటి ప్రోగ్రామ్స్ అమలుపరిచినట్లయితే చాలా ఉపయోగకరంగా వుంటుంది. దానివల్ల ఎం. ఎస్సీ. న్యూట్రిషన్ స్పెషలిస్టులకుకూడ ఉపాధి కల్పించినట్లు అవుతుంది: మరియు క్రేష్ ప్రోగ్రామ్ బాగా జరుగుతుందని భావిస్తున్నాను. ఈ అవకాశం యిచ్చినందుకు ధన్యవాదాలు అర్పిస్తున్నాను.

శ్రీమతి కాంతాబాయి (గగన్‌మహల్) :— అధ్యక్ష, సోషల్ వెల్‌ఫేర్ మినిష్టర్‌గారు పెట్టిన డిమాండును మనస్ఫూర్తిగా ఆమోదించుతూ యున్నాను. పోయిన నెల 20వ తేదీన గగన్‌మహల్ కాన్‌స్టిట్యుయన్సీ విజిట్ చేశాను. హరిజనులు గిరిజనులు, బాక్వర్డ్ క్లాస్‌వారు యింతమంది యిక్కడ ఉన్నారని నాకు తెలియదు. ఇంత లేబర్ యిక్కడ ఉన్నారు. నేను తొందరగానే ఈ సమస్యలు పరిష్కారం చేస్తానని అన్నాను. నిన్ననే కోర్టునుంచి హరిజనులను తొలగించాలని నోటీసు వచ్చినది. ఇప్పుడే హౌసింగ్ మినిష్టర్‌ను తీసుకుపోయాను. గం. 10-15 నిముషాలకు విజిట్ చేశారు. పోయిన నెలలో హామీ యిచ్చారు. ఇప్పుడు మూడు రోజులు అయింది. ఇంకా మూడు రోజులు టైమ్ ఉన్నది. హైకోర్టు నుంచి హౌసింగ్ బోర్డు వారికి తొలగించాలని నోటీసు వస్తే ఏ విధంగా తొలగిస్తారు? దాదాపు 1,500 మంది ఉన్నారు. మురళీధర బాగ్ తాను స్వయంగా చూశారు. ఈ నాడే విజిట్ చేసి వచ్చాము. ఆ 15 వందల మందికి ఏ చోటు చూపించాలి? ఎక్కడ ఉండమని చెప్పాలి. సోషల్ వెల్‌ఫేర్ మినిష్టర్‌గారు, హౌసింగ్ బోర్డు మినిష్టర్‌గారితో మాట్లాడి వెంటనే యాక్షన్ తీసుకోవాలి అని మనవిచేస్తున్నాను. 20 సంవత్సరాల నుంచి

బడ్జెట్ తాలూకా విలేజీలకు వస్తున్నది. మా తాలూకా కావాలి, మా బ్లాక్ కావాలి, మా జిల్లా పరిషత్ కావాలి అంటున్నారు. కాని హైదరాబాద్ పరిస్థితి ఏమి అని ఎవరు కూడ గ్రహించడం లేదు. ఈ సంవత్సరం బడ్జెట్ విలేజ్, డిస్ట్రిక్ట్సుకు యివ్వకుండా ఈనాడు సోషల్ వెల్ఫేర్ మంత్రివర్యులు హైదరాబాద్ దిక్కే చూడాలని గట్టిగా వాదిస్తున్నాను. నేను 15 సంవత్సరాలు మహబూబ్ నగర్ జిల్లా తాలూకా చూశాను. కాబట్టి యిప్పుడు అంత అవసరం లేదు అనుకొంటాను. హైదరాబాద్ సిమెంట్ రోడ్స్ ఎంతో మంచిగా ఉన్నాయి ఇక్కడ అసెంబ్లిలో లైట్స్, రాత్రి చూస్తే ఎట్లా నడుస్తున్నది అంటే ఇంద్ర భవనంలా ఉన్నది. ఈనాడు 32 వేల మంది నా నియోజకవర్గంలో హరిజన్, గిరిజన్, బాక్వర్డ్ క్లాస్ వారు ఉన్నారు. వారికి గుర్తు ఉన్నది. వారు చూస్తారు. చాల మంచివారు. నేను వారిమీద కోపం చేయడం లేదు. దయాపూర్వకంగా భక్తితో వారికి చెపుతున్నాను. ఈ బడ్జెట్ ఈనాడే అయి పోతుంది అనుకుంటాను. అందరు కూడ యునానిమస్‌గా ఈ బడ్జెట్ పాస్ అవుతుంది అని అనుకుంటున్నాను. కాని రేపు ఎల్లుండి నుంచి నేను వారి యింటి ముందర ధరణ చేస్తాను అని మనవిచేస్తున్నాను. ఆ భూమి హోసింగ్ బోర్డుది కావచ్చు, గవర్నమెంట్ భూమి కావచ్చు, ఇంకెవరైనా లాండ్ లార్డ్‌ది కావచ్చు. వెంటనే శ్రద్ధ తీసుకొని మురళీధర బాగ్ వారికి వేరే అయినా యిప్పించండి. లేకపోతే వారికి ఏదైనా త్రోవ చూపించండి అని మనవిచేస్తున్నాను. హైదరాబాద్‌లో ఎన్నో యిన్‌స్టిట్యూషన్స్ ఉన్నాయి. మెషిన్స్ యిస్తారు. అవి యిస్తారు, యివి యిస్తారు అని కాగితాలమీదనే ఈ బడ్జెట్ చూస్తున్నాము. ఆడవాళ్లకు యిప్పుడు గాంధిభవన్‌లో నడుస్తున్న సమాజానికి ఈనాడు టెయిలరింగ్ సెంటర్ యున్నది అక్కడ ఒక మెషిన్ అయినా 20 సంవత్సరాలనుంచి అందలేదు. వారి దృష్టికి రాలేదు. అక్కడ కొన్ని మెషిన్‌లు యిప్పించాలని మనవిచేస్తున్నాను. ఒక కమిటీ ద్వారా హాస్టల్స్ విషయం చూడాలి. నేను రోజు 50, 100 సంతకాలు చేస్తాను. నాకు తెలుసు. హైదరాబాద్ డిస్ట్రిక్టు గురించి చెపుతున్నాను. జిల్లా పరిషత్ యున్నది, పంచాయితీరాజ్ వారుకూడ చాల సోషల్ వెల్ఫేర్ చూస్తారు. హైదరాబాద్ డిస్ట్రిక్టు కొరకు కమిటీ ఏర్పాటు చేయమని సోషల్ వెల్ఫేర్ మినిస్టర్‌గారికి మనవిచేస్తున్నాను. హైదరాబాద్ డిస్ట్రిక్టు బడ్జెట్ పూర్తి హైదరాబాద్ సిటి కొరకు ఖర్చు చేయాలి. 20 సంవత్సరాల నుంచి డిస్ట్రిక్టు తాలూకాలకు ఎంతో బడ్జెట్ ఇచ్చినారు. కాని హైదరాబాద్ పరిస్థితి చూడండి. ఈ సంవత్సరం మటుకు డిస్ట్రిక్టులో కొంత యివ్వాలి గాని ఎక్కువ బడ్జెట్ హైదరాబాద్‌లోనే ఏర్పాటు చేయాలని మనవిచేస్తున్నాను. స్త్రీలకు ఈ విధంగా చిట్టి పంపించగానే అవకాశం యిస్తారని ఆశిస్తూ తమకు ధన్యవాదాలు అర్పిస్తూ శెలవు తీసుకుంటున్నాను.

శ్రీ జె దామోదరరావు :—అధ్యక్ష, శ్రీ సంక్షేమ మంత్రిగారు సోషల్ వెల్ఫేర్ మంత్రిగారు ప్రవేశపెట్టిన ఈ బడ్జెట్‌లో కొన్ని సూచనలు చేయదలచుకొన్నాను. శ్రీ సంక్షేమం కోసం టెయిలరింగ్ సెంటర్స్ కొన్ని పెట్టారు. వారికి నామమాత్రంగానే ట్రెయినింగ్ యివ్వడం జరుగుతున్నది. గాని అందులో ట్రెయిన్ అయిన లేడీస్‌కు మెషిన్స్ యివ్వడం లేదు. వారికి సబ్సిడిరేట్ అయినా యిస్తే

వారికి ఉపాధి కల్పిస్తే కొంత బాగుపడతారుగాని కేవలం ట్రెయినింగ్ యిచ్చినంత మాత్రాన లాభం ఉండదు అని మనవిచేస్తున్నాను. కుటీర పరిశ్రమలు కొంత నేర్చుకుంటున్నారు, కొంత అనుభవం వచ్చినది. కొంత ప్రొడక్షన్ కూడ జరుగుతున్నది. కాని దానికి సరైన మార్కెట్ లేకపోవడం మూలాన వారికి ప్రోత్సాహం కలగడం లేదు. ఆ కుటీర పరిశ్రమలు నేర్చుకొనడమే ఉంటున్నదిగాని ప్రాక్టికల్‌లో రావడం లేదు. దానికి ప్రభుత్వమే ప్రోత్సహించి మార్కెట్ కల్పిస్తే లాభం ఉంటుందేమోనని మనవిచేస్తున్నాను. కుటీర పరిశ్రమలలో బీడి పరిశ్రమ కూడ ముఖ్యమైనది అనుకుంటాను. బీడీ పరిశ్రమకు కొందరు దళారులు ఉండి వారికి సరైన కష్టం అందకుండా చేస్తున్నారు. ఎక్కడెక్కడైతే బీడీ ఫ్యాక్టరీస్ ఉన్నాయో వాటిపైన ప్రత్యేకమైనదిగా ఉంచి చూడవలసిందని మనవిచేస్తున్నాను బీడి ఫాక్టరీస్ ఉన్న జాగాలలో శిశుసంరక్షణ కేంద్రాలను ప్రతి తాలూకా హెడ్ క్వార్టర్‌లో నియమిస్తేనే కొందరు ఆడవాళ్ళకు సరైన ఉపాధి కల్పించిన వాళ్ళం అవుతాము. పిల్లల బెడదను తగ్గించి సరైన మార్గం చూపించిన వాళ్ళం అవుతామని అనుకుంటాను, ఎ. ఎమ్. పి. ప్రోగ్రామ్ అనేది నూతనంగా ప్రవేశపెట్టారు. దానిలో ఎంతవరకు కార్యం సాధిస్తామ అనే ధైర్యంలేదు. నమ్మకం లేదు. కొన్ని రోజులు అయితే ఫెయిల్ అవుతుందేమో అనుకుంటాను. అమెరికన్ గవర్నమెంట్ యివ్వవచ్చు. కాని తరువాత అనుభవించవలసినది, ఏడ్వవలసింది మనమే. కొన్ని కేసులలో నామమాత్రంగానే ప్రవేశపెట్టి ఎక్స్‌పెరిమెంటల్‌గా చూసి దానిలో సాధించగలిగిన నాడే ముందుకుపోతే మంచిదేమోగాని అంతవరదాకా ముందుకుపోతే మంచిగా ఉండదేమో అనుకుంటున్నాను. హరిజనుల అభివృద్ధి విషయంలో స్వతంత్రం వచ్చి యిన్ని రోజులు అయినా అస్పృశ్యతను నివారించలేకపోయాము అంటే యిది చాల విచారించవలసిన విషయం. కనీసం వారి ఆచార వ్యవహారాలలో మార్పు తేలేకపోయాము. లంబాడీస్ ఉన్నారు. వెనకటి ఆచారాలు వెనకటి గౌనులే తొడగడం, జరుగుతున్నది. కోయలు ఉన్నారు. పూర్వపు పద్ధతిలోనే నడుస్తున్నారు. ఈకలు పెట్టుకోవడం జరుగుతున్నది. ఇన్ని రోజులు శ్రమచేసి, యిన్ని కోట్ల కొలది రూపాయలు ఖర్చు పెడుతూనే ఉన్నాము కాని కనీసపు ఆచారాలలో మార్పు తేలేకపోతే ఎన్నడు సోషల్ రిఫార్మ్స్ చేయగలుగుతాము, మన సంఘంలో చేర్చుకోగలుగుతాము, సంఘంలో సరైన మనుష్యులుగా విలుపగలుగుతామనేది విచారించాలి. ఇంకొకటి మనం ఎంతవరకైతే అక్కడొక ఆఫీసరును పెట్టి అంతటితో మన బాధ్యత అయిపోయింది. వారే సోషల్ రిఫార్మ్ తీసుకువస్తారమ కుంటామో అంతవరకూ అక్కడ ఏమీ విజంగా రిఫార్మ్ జరగదని చెబుతున్నాము. ఒక లేడి యస్. ఇ ఓ ను వేసి, అక్కడొక హెడ్ ఆఫీసు పెట్టినంత మాత్రాన సరిపోదు. వారు అక్కడి వారితో కలిసి బ్రతకాలి. గిరిజన ప్రాంతాలలో వారు వుండాలి. వారిలో కలిసిపోవాలి అప్పుడే యిది సాధ్యమవుతుంది. అప్పుడే మన మాశించే మార్పులు తీసుకురావడానికి అవకాశం ఉంటుంది. అప్పుడే యిది సాధ్యమవుతుంది. అంతవరకూ కాదు. అంతవరకూ వారి పిల్లలకు విద్య రాదు. వారిలో సోషల్ రిఫార్మ్స్ తేలేము. వారి పిల్లలకు విద్య రావాలంటే అయిదు సంవత్సరాలు రాంగానే హరిజనులలో, తండ్రి ఆ కుర్రవాడివి అర్జనకు ఎక్కడో

పెడతాడు. కారణమేమిటి ? వారి ఆర్థిక దుర్వవస్థనుబట్టి, అయిదు సంవత్సరాలు ఆ కుర్రవాడికి రాంగానే తిండి గింజలు లేవడానికిగాను జీతానికి నియమిస్తాడు. ఆ అలవాటును మానిపించాలంటే ఆ పిల్లవానికి ఉపాధి వేతనం కల్పించి మనం స్కూల్సులో చేర్పించాలి. దానివలన వాడికి ఉపాధి సదుపాయం కలుగుతుంది. చదువు కూడా వస్తుంది. అప్పుడే ఆ పిల్లవాడు చదువుకోవడానికి స్కూలుకు రావడానికి అవకాశముంటుంది. అప్పుడే గాంధీజీ కలలుగన్న రిఫార్మ్స్ అమలులోకి వస్తాయని నేను అభిప్రాయపడుతున్నాను.

ఇంకొకటి, భిక్షకుల గురించి. భిక్షకులు లక్షల మంది వున్నారు. హైందవ సాంప్రదాయం ప్రకారంగా చెయ్యి చాపితే ధనసహాయం చేయడానికి మన ప్రజలు వెనుకాడడం లేదు. అందుకు, ఒక సెస్సు రూపంలో పెడితే, దేవస్థానాలలో ఒక డబ్బా భిక్షగాళ్ళ కొరకు కేటాయిస్తే తప్పనిసరిగా యిది సద్వినియోగమవుతుంది. అంతేకాదు, బెగ్గర్ హోమ్స్ ఏర్పాటు చేసి, వీరికి సరియైన ఉపాధి కల్పిస్తేనేగాని లాభం లేదు. లేకపోతే, యీ దుర్వవస్థ చూడడానికే చాలా బాధగా ఉంటున్నది. లేనిపోని కల్పనలు చేస్తూ వుంటారు—కన్ను పోయినట్లు, కాలు పోయినట్లు నటించడం జరుగుతూ వుంటుంది. డిఫెన్స్ ఫండ్‌లాగా, దీనికొరకు ఏదయినా టాక్సు వేసినా ప్రజలు యిస్తారు ఈ విషయాన్ని గూర్చి ప్రభుత్వం ఆలోచిస్తుందని ఆశిస్తున్నాను.

ఇంక, హరిజనులకొరకు హౌసింగ్ స్కీము వేశారు. ఇదివరకు నేను చెప్పాను—ఆ ఇళ్ళు చాలా బలహీనంగా ఉన్నాయి. 1800 రూ.లతో కట్టే యిళ్ళు వుపయోగం లేకుండా పోతున్నాయి. నా నియోజకవర్గంలో కొన్ని ఇళ్ళు కట్టారు. అందులో ఎక్కువ భాగం కూలిపోయినవి. 1800 రూ.లతో ఇళ్ళు కట్టలేము, కట్టినా అవి కూలిపోతాయి. అందువలన, ఇంకో అయిదువందలో, వెయ్యో ఆదనంగా ఏర్పాటు చేసి, పర్మనెంటుగా వుండేట్లుగా ఇళ్ళు కట్టించి యిస్తే అవి వారికి వుపయోగంగా వుంటాయి. ఇంత ఖర్చు పెట్టినందుకు సద్వినియోగమయినట్లవుతుంది. ఈ విషయాలనన్నింటినీ గూర్చి ఆలోచించవలసినదిగా మనవిచేస్తున్నాను.

శ్రీ వి. నాగేశ్వరరావు :— అధ్యక్ష, ప్రజలలో బలహీనవర్గాలైనటువంటి షెడ్యూల్డు కులాలు, షెడ్యూలు తెగలవాతి అభివృద్ధి కొరకు యీ సమాజములో వారిపై జరిగే దోపిడీ, అన్యాయాలనుంచి వారిని కాపాడేందుకు ఖచ్చితంగా మన భారత రాజ్యాంగములో వున్నటువంటి విషయమే ; దాని కొరకు గత 25 సంవత్సరాలనుంచి మన భారత ప్రభుత్వమైతేనేమీ, రాష్ట్ర ప్రభుత్వాలైతేనేమి అనేకమైన కార్యక్రమాలు చేపడుతున్నాయి. అయినప్పటికి, యీ సమాజములో బలహీనవర్గాలు, వెనుకబడిన కులాల వారందరికీ సరియైన పరిష్కారమార్గం మనం తీసుకురాలేకపోయినాం. 25 సంవత్సరాల స్వాతంత్ర్యానంతరం యీనాడు దేశంలో పేదరికం ఎక్కువ అవుతున్నది. బలహీనవర్గాలకు సరియైన కార్యక్రమం మనం యివ్వలేకపోయినాం. ఇప్పుడిప్పుడే ఇందిరాజీ నాయకత్వంలో మనం కార్యక్రమాలు చేపడుతున్నాం. ఇటువంటి సందర్భంలో, ముఖ్యంగా యీనాడు ఆంధ్రదేశంలో ఏ పట్టణంలో చూసినా, ఎక్కడ చూసినా, యీ భిక్షకులు, వారి పరిస్థితి చూస్తే చాలా బాధాకరంగా ఉంటుంది. ముఖ్యమైన పట్టణాలలో చాలామంది ప్రజానీకం ఎంగిలాకులలో తిండి తిని పారవేసిన విస్తళ్ళలో

అన్నంచిని బ్రతికే భిక్షకులను చూసినప్పుడు చాలా బాధ కలుగుతుంది. సామ్య వాదం తీసుకువచ్చే ప్రయత్నంలో వున్న యీ తరుణంలో ముందు కనీసం యీ ఎంగిలాకుల్లో విస్తళ్ళలో తిని బ్రతికే, ఘోరమైన జీవితాలను గడిపే వారికి ఒక రకమైన ఉపాధిని కలిగించే కార్యక్రమాన్ని చేపట్టాలి. హరియానాలో చేసినట్లుగా బెగ్గర్సును నిర్మూలిస్తూ ఒక చట్టమును ఎందుకు తీసుకురాకూడదు? భిక్షటనను నేర్మూలిస్తూ ఒక చట్టాన్ని ఆంధ్ర శాసనసభ ఎందుకు చేయగూడదు? ప్రభుత్వాన్ని ఆలోచించవలసినదిగా కోరుతున్నాను. అదేవిధంగా, యీనాడు హరిజనులుగాని, గిరిజనులుగాని; వెనుకబడిన ఆనేక వర్గాలకు మనం అనేక అశలు కల్పించాము. వాటిని తీర్చడంలో ప్రభుత్వం తప్పకుండా అభివృద్ధిలోకి వస్తుందని, వారుయిచ్చిన అంకెలు చూస్తే, వారి ఇన్ టెన్షన్స్ చూస్తే మనకు అర్థం అవుతున్నది. ఎల్. ఐ. సి నుంచి తెచ్చి పది కోట్ల రూ. లతో 54 వేల ఇళ్లు కట్టించాలని తీసుకున్నది. నా మనవి — 54 వేల ఇళ్లుగాక, యింకా 50 వేల ఇళ్లు అయినా కట్టడానికి ప్రభుత్వం ప్రయత్నించాలి. అదే విధంగా హరిజనులకు ఇళ్ల స్థలాలు యిచ్చే విషయంలో చాలా జాప్యం జరుగుతున్నది. ఈ జాప్యానికి కారణం కనబడదు. ఇందులోవున్న చిక్కులను, సమస్యలను పరిష్కారం చేస్తూ, యీ ఇళ్లస్థలాలు యిచ్చేందుకు జాప్యాన్ని తొలగించడానికిగాను, తగిన వ్యవధిలో — అప్లికేషన్ పెట్టుకొన్న నెల, నెలా పదిహేనురోజులలో ఇళ్లస్థలాలు యివ్వడానికి కావలసిన సదుపాయాలు చేకూర్చాలని మీ ద్వారా ప్రభుత్వానికి మనవిచేస్తున్నాను. అదే విధంగా యీనాడు సమాజములో వెనుకబడిన కులాలవారు, వెనుకబడిన తరగతుల వారు వున్నారు. చాకలి, మంగలి, కమ్మరి, కుమ్మరి వున్నారు. సమాజములో వారి అభివృద్ధికిగాను ఎటువంటి ఆర్థిక సహాయములేదు. వారి అభివృద్ధికొరకు నబ్సిడీస్‌గాని, ఉచితంగాగాని, లేకపోతే వారికి రుణ సహాయంగాని చేయాలి. మూడు లక్షలు కేటాయించామన్నారు, మూడు లక్షలు చాలదని మనవిచేస్తున్నాను. అదే విధంగా, ఇళ్ల స్థలాల విషయంలో కూడ ఆర్థికంగా వెనుకబడిన అన్ని కులాలవారికి, అన్ని వర్గాల వారికి ఇళ్లస్థలాలు యిస్తాము, 60 కోట్ల రు.లతో-దీనిపై కేంద్ర ప్రభుత్వానికి ఒక నివేదిక పంపించాము అవి మంత్రిగారు ఇటీవల ఒక పత్రికా ప్రకటన చేశారు. దానిని హర్షిస్తున్నాం. వెంటనే ఆ కార్యక్రమాన్ని చేపట్టి. ఆంధ్రదేశంలో ఆర్థికంగా వెనుకబడిన అన్ని తరగతులవారికికూడా ఇళ్లస్థలాలు కేటాయించే పద్ధతిని అమలు జరపాలని మనవిచేస్తున్నాను.

ముఖ్యంగా, అన్ని హరిజనవాడలలోను మంచి బావులు వుండవలయును. ప్రతి హరిజన వాడకు విద్యుచ్ఛక్తి సౌకర్యాన్ని కలిగించాలి. హరిజనులకు, గిరిజనులకు ప్రత్యేకమైన గృహ నిర్మాణ సహకార సంస్థలను — గిరిజనులకు కూడ — ఏర్పాటు చేయాలని మనవిచేస్తున్నాను.

బలవర్థకపు ఆహార విషయంలో, కేంద్ర ప్రభుత్వం 22 కోట్ల రు. లు మ్యూట్రిషన్ ఫుడ్ — గురించి తీసుకుంటున్నది. బలవర్థకపు ఆహారం క్రింద మన రాష్ట్ర ప్రభుత్వం ఎంత ఖర్చు పెట్టబోతున్నదో తెలియదు. అయినప్పటికి, వారు పెట్టబోయే కున్న 15 లక్షల రూ.ల వెనుకబడిన వారికి, గిరిజనులకు చాలదని మనవిచేస్తున్నాను. బలవర్థకపు ఆహారం పసిపిల్లలకు — వెనుకబడిన తరగతులవారికి, తినడానికి తిండిలేక,

ఇళ్లలేక వున్న సోద ప్రజానీకం యొక్క బాలబాలికలకు బలవర్ధకపు ఆహారం సరఫరా చేయడానికి కనీసం కోటి రూపాయలతో ఆంధ్రదేశంలో ఒక కార్యక్రమం తీసుకోవాలని ప్రభుత్వానికి నేను మనవిజేస్తున్నాను.

అదేవిధంగా, యీ వెనుకబడిన తరగతులు, పేదప్రజానీకానికి వృత్తులు చేసుకోవడంలో—కుమ్మరి, మేదరి, చర్మకారులు మొదలయిన వారికి ఒక విధమైన శిక్షణా కేంద్రాలను స్థాపించవలసిన అవసరం ఉంది. ఈ విధంగా వారియొక్క వృత్తులలో వారికి శిక్షణా కార్యక్రమాన్ని యిచ్చినట్లయితే, సమాజములో వారు ఆయా వృత్తులపై ఆధారపడి జీవకదానికి అవకాశాలు కల్పించినట్లవుతుందని మీ ద్వారా ప్రభుత్వానికి మనవిజేస్తున్నాను.

ఇంక విద్యార్థులకు విద్యావకాశాల విషయంలో— ఆర్థికంగా వెనుకబడినవారికి, రు. 3,600 లలోపల వున్నవారికి హాఫ్ ఫీ కన్సెషన్ ఉన్నది; వారికి పూర్తిగారాయితీ నివ్వాలనినేను మనవిజేస్తున్నాను. 60 సంవత్సరాలు దాటిన వృద్ధులకు. అనాధలకుసోషల్ సెక్యూరిటీ మేజర్‌గా ప్రత్యేకంగా ఒకస్కీము ప్రవేశపెట్టాలని కోరుతున్నాను. వృద్ధులు, అనాధలు చాలామంది ఉన్నారు. ఆస్థులు ఉన్నప్పటికి కూడా వారిని చూచేవారు లేని పరిస్థితి వారి దగ్గరనుంచినెలకు. 100_150 రూపాయలైనా తీసుకొని అయినా అనాధలుగావున్న వృద్ధులకు గృహవసతి కలుగజేయాలని కోరుతున్నాను. సోషల్ వెల్ఫేరు హాస్టల్స్ గురించి విమర్శ ఉన్నది. పున లెజిస్లేటివ్ కౌన్సిలు కమిటీ యిచ్చిన రిపోర్టును ఆలోచించాలి. దానివల్ల పేదవిద్యార్థులకు ఆ మేనేజర్సు ఎక్కామొడేషను చాలినంత యివ్వడం లేదని తెలుస్తున్నది. ఎక్కామొడేషనుకోసం ప్రభుత్వంవారు ఆ మేనేజర్సుకు నిర్దిష్టమైన కార్యక్రమం ఇవ్వాలి, హాస్టల్సులో వుండే హైస్కూలు విద్యార్థులకు 30_35 రూపాయల మధ్య, కాలేజీ విద్యార్థులకు 40_45 రూపాయల మధ్య యిస్తే తప్ప పెరిగిన ధరల దృష్ట్యా వారికి భోజనం పెట్టలేరని తెలుస్తున్నది. సాంఘిక సంక్షేమం కోసం వున్న అన్ని కార్యక్రమాలూ చేపట్టడానికి ప్రభుత్వం పూనుకోవాలని మనవిచేస్తూ వెనుకబడిన పేద తరగతులకూ, కులాలకూ ఒక విధమైన సహకార సంస్థ—గిరిజన సంస్థవలె—ఏర్పాటుచేస్తే తప్ప వారి పేదతనాన్ని రూపుమాపలేమని మనవి చేస్తున్నాను. మనం ఎన్నికలలో చేసిన వాగ్దానాలు నేరవేర్చాలి. పేద ప్రజానీకానికి చేస్తామని చెబుతున్నవి చేయకపోతే భారతదేశం యావిధంగా ఉండదని, పేదవర్గాల అభ్యుదయం సాధించనిదే దేశాభివృద్ధి జరగదని చెబుతున్నాను. అందువల్ల వారికి సంబంధించిన కార్యక్రమాలకు బడ్జటులో యింకా ఎక్కువ కేటాయింపులు చేయాలని మనవిచేస్తూ యీ అవకాశమిచ్చిన మీకు ధన్యవాదాలర్పిస్తూ నేను వెంపుతీసుకొంటున్నాను.

శ్రీమతి విజయ రామానుజం :— ఆధ్యక్ష, సోషల్ వెల్ఫేరు మంత్రిగారు, సంక్షేమ శాఖ మంత్రిగారు ప్రవేశపెట్టిన యీ డిమాండును బలపరుస్తూ నేనుకొన్ని సూచనలు చేయదలచుకొన్నాను. ఈ డిమాండులో బెగ్గర్ హోమ్సుకు 57 వేల రూపాయల ప్రొవిజను ఉందని చెప్పారు. ఈ విషయమై చాలామంది గౌరవ సభ్యులు మాట్లాడారు. ఈ బెగ్గర్స్ ప్రాబ్లెమ్ ఎప్పుడు ఎండ్ అవుతుందో అర్థం కాకుండా

ఉన్నది. ప్రతిచోట బిక్షకులు అడుగుకుంటూ కనిపించడంవల్ల చూడడానికి మాకు బాధగా వుండడం కాకుండా ఫారినర్సుకూడా చూచి గేలి చేయడం జరుగుతున్నది. ఇది దేశమంతా ఉన్నది, ఒక్క మన స్టేటుకే పరిమితమైలేదు. మనం ప్రయాణాలు చేసేటప్పుడుగానీ, రోడ్లమీద నడిచివెళ్లుతున్నప్పుడుగానీ చిన్న పిల్లలు డబ్బులు అడుగుకుంటూవుంటే మనాకు చాలా కష్టంగానూ, వారు యీవిధంగా పాడైపోతున్నారే అని బాధగానూ ఉంటున్నది. దీనికి వారి తలిదండ్రులుకూడా చాలావరకూ కారణమవుతున్నారు. సోషల్ సర్వీసెస్‌కు సంబంధించి యీ డిపార్టుమెంటు ఎన్నో స్కీమ్స్ నడుపుతున్నది. కొన్ని స్కీమ్స్—హాస్టల్సు పెట్టి వారు బయటకురాకుండా కొంత నిర్బంధంలో ఉంచి వారికి కొన్ని విద్యలునేర్పి వారిని ప్రయోజకులుగా తయారు చేస్తే బాగుంటుంది. కానీ యీ విధానం మనగవర్న్‌మెంటు ఏనాటికైనా తీసుకొంటుందా అనే సందేహం అందరిలోనూ లేకపోలేదు. బెగ్గర్ హోమ్స్ గురించి శ్రద్ధతీసుకొని ప్రతి జిల్లాలోకూడా బెగ్గర్ హోమ్స్ నిర్మించి అడుగుకునే పిల్లలను, పెద్దవారినీ, ముఖ్యంగా రోగులను—యిన్ ఫెక్షన్ స్ప్రెడ్ కాకుండా వారికికొన్ని వసతులు కలిగించి మళ్లా వారు అడుగుకునే పనులకు దిగకుండా చూడడం మన గవర్న్‌మెంటు తీసుకోవలసిన ముఖ్యమైన చర్య అని మనవి చేస్తున్నాను. ఉమెన్ వెల్ఫేరు శాఖకు గ్రాంటు చేస్తున్న మొత్తం చాలా కొంచెంగా ఉన్నది. అందువల్లనే యిటువంటి కొన్ని పనులు జరగడం లేదు. గవర్న్‌మెంటు యింకా ఎక్కువగా డబ్బు యీ శాఖకు యిస్తే యింకా కొన్నిహోమ్స్, ముఖ్యంగా వర్కింగ్ ఉమన్ హాస్టల్సు నెలకొల్పడం వంటివి జరుగుతాయని నేననుకొంటున్నాను. రాయలసీమ జిల్లాలో రెండే రెండుకెర్చీఫ్ ఉన్నాయి. వాటివి యింకా ఎక్కువచేసి మిగతాచోట్ల కూడా పెట్టాలని కోరుతున్నాను. తరువాత హోమ్ ఫర్ ఏజ్డ్ ఉమన్ చిత్తూరులో మాత్రమే ఒకటున్నది. ఇంకా కొన్ని స్కీమ్సు ప్రపోజ్ చేస్తామన్నారు. మిగతా జిల్లాలలోకూడా కొన్ని హోమ్సు యిటువంటివి పెట్టాలని కోరుతున్నాను. స్టేటు హోంలకు శాంక్షను చేసిన సంఖ్యమ యింకా 50 మందికిపైగా రెయిజ్ చేయాలని కోరుతున్నాను. సర్వీస్ హోమ్సు 7 ఉన్నాయి. వాటిలో డిపార్టుమెంటు 5 రన్ చేస్తున్నట్లు సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్సు 2 రన్ చేస్తున్నట్లు ఉన్నది. వాలంటరీ ఆర్గనైజేషన్సే రెండు రన్ చేస్తున్నప్పుడు గవర్న్‌మెంటు డిపార్టుమెంటు యింకా ఎక్కువ సర్వీస్ హోమ్సును రన్ చేయగలదని నేననుకొంటున్నాను. గవర్న్‌మెంటునుంచి అవసరమైన ఫండ్సు తీసుకొని యింకా ఎక్కువ హోమ్సు ప్రారంభించాలని కోరుతున్నాను. తరువాత ఒకేషనల్ సెంటర్సు 7 మాత్రమే ఉన్నాయి. జిల్లా రెయిలింగు పెక్షన్సు కూడా చాలా తక్కువగా

ఉన్నాయి. వాటినికూడా ఎక్కువ చేయాలని మీద్వారా కోరుతున్నాను. ఇయిలరింగులో ఇన్స్టిట్యూషనింగు అమ్మన్ రహవాస ఆ ఆడవారిని బయటకు పంపించేముందు కుట్టు మెషీనులు యిచ్చిపంపిస్తే వాచుదానివల్ల కొంత జీవనోపాధి సంపాదించుకోడానికి వీలుంటుంది. మంత్రిగారు ఇటువంటి సౌకర్యాలు కలుగజేయాలని కోరుతున్నాను. 95 ఉమన్ వెల్ఫేరు బ్రాంచెస్ ఉన్నాయి. మన స్టేటులో అవి యింకా ఎక్కువగా ఉంటే బాగుంటుందని మనవి చేస్తున్నాను. మనకు చిల్డ్రన్స్ హోమ్సు కూడా చాలా తక్కువగానే ఉన్నాయి.

అన్నిటికంటే ముఖ్యమైనదేమంటే — ఇక్కడ హాస్టల్సులో లేడి లెజిస్లేటర్సు ఏవిధంగా యిన్కన్వినియన్స్ ఫీలవు తున్నామో అదేవిధంగా వర్కింగ్ ఉమన్కూడా హాస్టల్సులో రూమ్సులో ఉండడానికి సాలా మందికి స్థలంలేక, హాస్టల్సులో ఫెసిలిటీస్లేక బయట రూమ్సు అద్దెకు తీసుకొని కష్టపడుతున్నారు. ఉమన్ వెల్ఫేరు డిపార్టుమెంటు, సోషల్ వెల్ఫేరు డిపార్టుమెంటూ పూనుకొని వర్కింగ్ ఉమన్స్ హాస్టల్సు ముఖ్యమైన చోట్ల పెట్టాలని కోరుతున్నాను. ముఖ్యంగా ఎడ్యుకేషనల్ సెంటర్సులో యిటువంటి హాస్టల్సు పెట్టితే బాగుంటుందని నేనను కొంటున్నాను. ఆల్ ఇండియా ఉమన్స్ కాన్ఫరెన్సు బ్రాంచివారు మొన్న గుంటూరు వర్కింగ్ ఉమన్స్ హాస్టలు పెట్టుకుందామని వారి ఆర్గనైజేషనుద్వారా పెడితే 200 మంది వర్కింగు ఉమన్ — లెక్చరర్సు, కొంతమంది వర్కింగు ఉమన్, కొంత మంది స్టూడెంట్సు — పేర్లు యిచ్చారు. వచ్చి హాస్టలులో జాయిన్ అవుతామని. వారు నెలకు వంద రూపాయలు కట్టడానికైనా వెనుకాడలేదు. దీనివల్ల డిపార్టుమెంటుకు కొంచెం ఆదాయం కూడా రావచ్చు. కాబట్టి ఎంత త్వరలో వర్కింగ్ ఉమన్స్ హాస్టల్స్ ప్రవేశపెట్టితే అంత బాగుంటుందని, వారు ఆడవారికి అంతసేవ చేసినవారవుతారని చెబుతూ ఉమన్ వెల్ఫేరు మంత్రిగారు గుంటూరులో తప్పకుండా ఒక వర్కింగ్ ఉమన్స్ హాస్టలును ప్రారంభించాలని చెబుతున్నాను.

Smt. Jayaprada :—Shall I confine myself only to Guntur centre ?

Smt. Vijaya Ramanujam :—It is only a suggestion, Sir, because now the problem is at Guntur and all the ladies are wanting it so much. వాలంటరీ ఆర్గనైజేషన్సు చాలా ఉన్నాయి. సోషల్ సర్వీసెస్ విషయం కాని ప్రభుత్వం చేకవ్ చేసిన కార్యక్రమాలను — నేషనల్ సేవింగ్సు, ఫామిలీ ప్లానింగు వంటివి — అమలుచేయడంలో కాని అవి కొన్ని చోట్ల పెద్ద ఎత్తున కృషి చేస్తున్నాయి. వారికి ఉన్న ఫండ్స్ తక్కువ. ఇంకా కావాలి. ఫండ్స్ కోసం

శ్రీ సంక్షేమ శాఖ వారికి అప్లయి చేస్తే చాలా కొద్దిగా ఇస్తున్నారు. మిగతా మహిళా మండలులకు రిక్రియేషన్ పర్పసెస్ కోసమో అంత అవసరం కానివాటిని ఇచ్చేబడులు ఇటువంటి పెద్ద వర్క్‌ను చేకప్ చేసిన వాలంటరీ ఆర్గనైజేషన్స్‌కు ఫండ్స్ ఇచ్చి సహాయంచేస్తే బాగుంటుంది. హాస్టల్సు, హోమ్స్ ఎక్కువగా స్త్రీలకు పెట్టడానికి కృషి చేస్తారని మంత్రులు ఇద్దరిని కోరుతున్నాను. హోషర్ వెల్ఫేరు మంత్రిగారు మంచి పథకాలనే తీసుకువచ్చారు. అగ్ని ప్రమాదాలు వచ్చినప్పుడు వారు చాలా సేవ చేసారు. ఆయన చేస్తున్న కార్యక్రమాలకు మేము హర్షం వెలిబుచ్చుతున్నాము. స్లంక్లియరెన్స్ క్రింద కొద్ది చోట్లలోనే ఇండ్లు ఇస్తున్నారు. కొన్ని చోట్ల పట్టాలు చాలా మందికి ఇవ్వలేదు. వారికి కూడా స్థలాలు ఇచ్చి ఇ.డ్ల స్థలాలు ఇచ్చి ఇండ్లు కట్టుకోడానికి పూనుకుంటారని అనుకుంటున్నాను. మిగతా రాష్ట్రాలలో మాదిరి స్లం క్లియరెన్స్ మనం చేకప్ చేయవలసి ఉంది. ఈ అవకాశం ఇచ్చినందుకు థాంక్స్.

శ్రీ ఎన్. వెంకటయ్య :—అధ్యక్ష, పేద ప్రజల అవసరాలకు తగినట్లుగా ఈ సాంఘిక సంక్షేమ డిమాండును రూపొందించడం జరిగింది. యుటిలైజేషన్ వచ్చే సరికి ఎక్కడ సక్రమంగా జరుగుతున్నది. ఎక్కడ జరగడం లేదు. జరగక పోవడానికి కారణాలు ఏమిటి, విధాన నిర్ణేతలైన మంత్రులు విధాన నిర్ణయంతోనే తమ పని ఐపోయింది అనుకోకుండా ఈ విషయాలన్నీ విచారించి వాస్తవికంగా ప్రజానీకానికి కోట్ల రూపాయలు మనం ఖర్చు చేస్తున్నది అందుతున్నాయా లేదా అనేది చూడవలసిన బాధ్యత మంత్రి వర్గంపై ఉందని మనవిచేస్తున్నాను. ఈ డిమాండు క్రింద 18 కోట్లు ఖర్చు చేయడానికి నిర్ణయం తీసుకున్నారు. అందులో ఎంతవరకు సక్రమంగా ఉపయోగపడుతున్నది అనే దానికి కొన్ని విషయాలు తమ దృష్టికి తెస్తాను. విద్యార్థి వేతనం ఇస్తున్నారు. రకరకాలుగా ఇస్తున్నారు. వీటినన్నింటిని కన్సాలిడేట్ చేసి ఒక్కొక్క విద్యార్థికి ఒకటికంటె ఎక్కువరాకుండా ఉండే నిర్ణయం చేస్తారని ఆశిస్తున్నాను. ప్రభుత్వం కొన్ని హాస్టల్సు కొన్నిచోట్ల నడుపుతున్నారు. కొన్ని సబ్సిడీ హాస్టల్సులో విద్యార్థికి రూ. 23 లు, విద్యార్థిని ఐతే మరొకరూపాయి ఎక్కువఇస్తున్నారు. గవర్నమెంటు నడిపే హాస్టల్సులో ఇది మాత్రమే కాకుండా ఉండే వసతికి, వండే మనిషికికూడా ఇస్తున్నారు. సబ్సిడీ హాస్టల్సులో అన్యాయాలు జరుగుతున్నాయి అంటున్నారు. అన్నిచోట్ల జరుగుతున్నాయి అనుకుంటే పొరపాటు. జరుగుతున్న విషయం వాస్తవమే. వందమంది బోర్డర్సుకు హాస్టలు ఉంది అంటే ప్రభుత్వానికి 23 వేలకుపైగా ఖర్చు అవుతుంది. దీనిలో వసతి సౌకర్యానికి ఎంతఅవుతుంది, వంటమనిషికి ఎంతఅవుతుంది—వీటిని దృష్టిలోపెట్టుకుని ఆ డబ్బు వేస్టుకాకుండా ఉండాలంటే మరికొంచెం ఖర్చుకు

వెనుకాడడంవల్లనే ఆక్రమమైన పనులు అక్కడ జరుగుతున్నాయి. ఆసలు తప్పు ప్రభుత్వానిదే అని నా అభిప్రాయం. హాస్టలు నడపాలంటే ఎన్నో కండిషన్సు పెట్టారు. అవి ఫుల్‌ఫిల్ చేయాలి. ప్రభుత్వం సరైన బాధ్యత తీసుకోవాలని కోరుతున్నాను. ఏ మేనేజర్‌మీదనో వార్డెన్లమీదనో పెట్టి వారుచేయడం లేదనడంలో అర్థంలేదని మనవిచేస్తున్నాను.

శ్రీ ఎం.వి. కృష్ణారావు :—సబ్సిడీ హాస్టల్సుకు గవర్నమెంటు సబ్సిడీ ఇస్తున్నది, మిగిలింది వారు బైటనుంచి తెచ్చుకోవాలి.

శ్రీ ఎన్. వెంకటయ్య :—ఆ విధంగా దానధర్మాలు తెచ్చుకుందామన్నా తీసుకోవద్దని రిస్ట్రిక్షన్స్ పెట్టారు. వారికి ఎట్లాసరిపోతుంది, ఏమి పెడతారు మంత్రిగారు ఆలోచనచేయాలని మనవిచేస్తున్నాను. సాంఘిక సంక్షేమ పాఠశాలలకు ఇండ్లకు కోట్లరూపాయలు ఖర్చుచేస్తున్నారు. మొన్ననే మహబూబ్‌నగర్ జిల్లాలో 3,000 ఇండ్లకు ఇచ్చి 1,500 ని తరువాత డైవర్టు చేసారని తమదృష్టికి తెచ్చాను. పంచాయతీరాజ్ సంస్థలు సహకరించడం లేదని అనవచ్చు. ఇంతపెద్దఎత్తున కార్యక్రమం చేపట్టేటప్పుడు సాంఘిక సంక్షేమశాఖ స్వంతంగా ఇంజనీరింగ్ శాఖను పెట్టుకుంటే వాటినిర్వహణ బాగుంటుందని అనుకుంటున్నాను. గృహనిర్మాణం, ఇండ్లస్థలాల ఎక్విజేషన్ మాత్రమేకాకుండా మంచినీటి బావుల త్రవ్వకం, సాంఘిక భద్రతా పథకాలు ఎన్నోవున్నాయి. మీరే ఒక ఇంజనీరింగ్ శాఖను సాంఘిక సంక్షేమ శాఖలో ఏర్పాటుచేసినట్లయితే పనులు చురుగ్గా జరుగుతాయని మనవిచేస్తున్నాను. మహబూబ్‌నగర్ విషయంలో డైవర్టు చేసారన్నప్పుడు పని ప్రొగ్రెస్‌లో లేదని అన్నారు. వారిబాధ్యత లేదు. అక్కడి ప్రజల బాధ్యతకూడా కాదు. మధ్యన గ్రామ లెవెలులోను సమితి లెవెలులోను జిల్లాపరిషత్తు లెవెలులోను ఉండే పరిపాలనా పద్ధతివల్ల జాప్యం కారణమని అర్థంఅవుతుంది. క్రైబల్ వెల్ఫేర్, సోషల్ వెల్ఫేర్‌కు సంబంధించిన కోట్లరూపాయలు ఎడ్లకు, నాగళ్లకు పరిశ్రమలకు సంబంధించిన పనిముట్లకు ఇస్తున్నట్లు అర్థంఅవుతుంది. కాని ఈ డబ్బులో నయాపైసకూడా అందుకు సంబంధించినవారికి దక్కడంలేదు. సాంఘిక సంక్షేమశాఖవారిద్వారా ఒక డిపార్టుమెంటునువేసి ఏఏసమితికి ఏఏ జిల్లాపరిషత్తుకు ఎంత డబ్బు ఇచ్చారు, ఎంతమందికి ముట్టింది అనే విషయం తెలుసుకోడానికి ప్రయత్నంచేస్తారని కోరుతున్నాను. ఇది చాలా ముఖ్యమైన విషయం. పేదవారికై ప్రభుత్వం ఇచ్చే కోట్ల రూపాయలు వారికి అందకుండా పోతే అంతకంటే ఘోరం ఏమీఉండదు. పేదల పాలిటి పెన్నిధిగా పేరుసంపాదించిన కృష్ణారావుగారు కాని వేణుగోపాల్ గారు కాని తప్పనిసరిగా శ్రద్ధతీసుకుని ప్రయత్నంచేసి వాస్తవాన్ని తెలుసుకోవాలని మనవిచేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

(శ్రీ జి. సూర్యనారాయణ (పాయకరావుపేట) :—అధ్యక్ష, సాంఘిక సంక్షేమ శాఖామాత్యులు ప్రవేశపెట్టిన డిమాండును బలపరుస్తూ కొన్నివిషయాలు మంత్రిగారి దృష్టికి తీసుకురాదలచుకున్నాను. ఈనాడు దేశంలో తరతరాలనుంచి హరిజన సమస్యలగురించి ప్రతి బడ్జెటులో చేరుస్తున్నాం. ఇది ఎప్పటికి సంపూర్ణం అవుతుందో అర్థంకాలేదు. మన బడ్జెటులో సుమారు 13 కోట్ల రూపాయలు హెచ్చింపు చేశారు. సంతోషం. అందుకు మన సాంఘిక సంక్షేమ శాఖామాత్యులకు ధన్యవాదాలు అర్పిస్తున్నాను. 13 కోట్ల రూపాయలను స్త్రీ సంక్షేమం సమస్తంకూడా దీనిలోనే ఉన్నాయి. అంటరానిజాతిని, వెనుకబడిన కమ్యూనిటీస్‌ను పైకి తీసుకురావడానికి ఈ బడ్జెటు చాలదు అని భావిస్తున్నాను. ఈ నాడు మన నానాదాసుగారు చెప్పారు. ప్రయివేటు హాస్టల్సులో ఎక్కడా అన్యాయాలు జరగలేదు. అనవసరంగా విమర్శ చేస్తున్నారని చెప్పినారు. మిత్రులకు ఒక హాస్టలు ఉందేమో నాకు అర్థంకాపడంలేదు. ప్రయివేటు హాస్టల్సు అని రకరకాల పేర్లు పెట్టుకుని ఒక్కొక్క గ్రామంలో 10 హాస్టల్సు భార్యపేరున, పిల్లలపేరుని, తోడల్లుని పేరుని పెట్టుకుని నడిపిస్తున్నారు. అక్కడ అన్యాయాలు అక్రమాలు జరుగుతున్నాయి.

(శ్రీ ఎం. వి. కృష్ణారావు :—అటువంటివి వీవయినాఉంటే నాదృష్టికి తీసుకురండి. ఊరికే వేగ్‌గా యాలిగేషన్సు చేయకండి.

(శ్రీ జి. సూర్యనారాయణ :—కమిటీ రిపోర్టుఉంది. 900 ప్రయివేటు హాస్టల్సు ఉన్నాయి. 400 ప్రభుత్వ హాస్టల్సు ఉన్నాయి. విజయనగరంలో ఒక ప్రయివేటు హాస్టలు ఉందని ఈ పుస్తకంలో ఉపన్యాసంలో ఉంది. నాది విజయనగరమే. మరి విజయనగరంలో ప్రయివేటు హాస్టలు ఎక్కడఉంది. ఎప్పుడు రిజిస్టర్డు అయినది ? ఎవరు నడుపుతున్నారు ? ఎంతమంది పిల్లలున్నారు. దానిని నోట్ చేసుకుని చెప్పాలి. ఇలాగే అనేకమైన హాస్టల్సున్నాయి. ఈ హాస్టల్సుకు సోషల్ వెల్ఫేరు డిపార్టుమెంటు చాలా సొమ్ము మంజూరుచేస్తున్నారు. సంతోషం. హరిజనులు బ్రతుకుతున్నారు. కాని అక్కడ 10 మంది పిల్లలు కనిపించారు. 100 మంది ఉన్నట్లు అంకెలు వస్తున్నవి. ఇటువంటి హాస్టల్సును రద్దుచేసి ఇండస్ట్రియల్ డెవలప్మెంటుకి ఖర్చుచేస్తే బాగుంటుంది.

(శ్రీ ఎం. వి. కృష్ణారావు :—హాస్టల్సు అన్నిటినీ తీసివేయమంటారా ?

(శ్రీ జి. సూర్యనారాయణ :—అన్ని హాస్టల్సును తీసివేయనక్కరలేదు. జిల్లాకు ఒకటి, రెండు, తాలూకాకు ఒకటి పెట్టాలి. అంటరానితనం చాలవరకు పోయిందని అన్నారు. ఎక్కడపోయింది ? పట్టణాలలో కొంతవరకు పోయిందేమో. మేము శాసనసభ్యులంగా వచ్చినందువల్ల యిక్కడ అందరితో తిరుగుతూ ఉండడంవల్ల పోయినట్లు కనిపిస్తున్నది. కాని గ్రామీణ ప్రాంతాలలో నాట్లు వేసుకునేవారు కూలి చేసుకునేవారు అంటరానివారుగానే ఉంటున్నారు. అంటరానితనం పోయిందని అనుకోవడంలేదు. సినిమాలలో చలనచిత్రాలలో చూపిస్తున్నారు.

శ్రీ ఎం. వి. కృష్ణారావు :—సినీమాలలో ఉందంటారా?

శ్రీ జి. సూర్యనారాయణ :—ఇంతకుముందు సోషల్ వెల్ఫేర్ డిపార్టుమెంటు వారు హరిజన డే అని ప్రత్యేకంగా చేసేవారు. సవర్ణులతో మీటింగులు పెట్టి ఆర్గనైజు చేసేవారు, అందువల్ల కొంతవరకు అంటరానితనం పోయేది. ఇప్పుడు అది తీసిపారేసినారు. తీసివేయడం మంచిది కాదు. పంచాయత్‌రాజ్ క్రింద అంటరానితన నిర్మూలనకు కార్యక్రమం ఉండేది. అది తీసిపారేసినారు తరువాత హరిజన బాయిస్ 7 వేలమంది ఉన్నారు. క్రయిస్తవులలు 7 వేలగుంది ఉన్నారు. క్రిస్టియన్సుకు కావలసిన ఆర్థిక సదుపాయాలు వారి సమాజంనుంచి వస్తున్నవి. వారికి కేంద్రాలున్నాయి. ఇతర దేశాలనుంచి డబ్బు వస్తుంది. హరిజన క్రయిస్తవులను యిందులో కలిపేశారు. మంచిది కాదు. హరిజన క్రయిస్తవులలో బీదవారు లేరు పోలేదు. వారికి కూడా సహాయం చేయండి. కాని దీనితో కలపకండి. హరిజనులకు హౌసింగ్ కోసం 1800 రూపాయలు యిస్తున్నారు. సంతోషం. ఒక గ్రామంలో 30 యిండ్లు కడితే అక్కడ 150 కుటుంబాలున్నాయి. సదుపాయాలు చూడడం లేదు. వారికి తిండి ఉండాలి. తిండి ఉంటే బట్ట ఉండాలి. హౌసింగ్ స్కీమును కాదనను. 2 వేల రూపాయలు చేయాలని కొంతమంది చెబుతున్నారు. ఈ రెండువేల రూపాయలను మనిషికి వెయ్యేసి రూపాయల చొప్పున యిస్తే మట్టితో యిళ్ళు కట్టుకుని రేకులు పెంకులు యిస్తే కట్టుకుంటారు. ఉండడానికి వసతి లభిస్తుంది. ఇండ్లు కట్టినంత మాత్రాన చాలదు. తిండి ఉండాలి. తిండితోబాటు బట్ట ఉండాలి. హరిజనులకు ఫైనాన్సు కార్పొరేషన్ పెట్టి ఆర్థిక సహాయం చేస్తే బాగుంటుంది. హరిజనులకు పాడి పశువులు యిస్తాం అని సోషల్ వెల్ఫేరు డిపార్టుమెంటు సర్క్యులరు వచ్చింది. విజయనగరం, భీమిని పట్నం, ఎలమంచిలి తాలూకాలలో 18,000 దరఖాస్తులు పంపించారు. హరిజనులు జంతికలు చేపుడు బటాపీలు అమ్ముదామంటే ఎవరూ కొనరు. అందుచేత పాలు హోటలుకి అమ్మితే పుచ్చుకుంటారు. అందుచేత పశువులు యివ్వడం మంచిదే. కాని యిస్తామని చెప్పి యివ్వడం లేదు. ఇవ్వదలచుకున్నదేదో యిచ్చేపరిస్థితి ఉంటేనే సర్క్యులర్లు పంపించండి. అంతేకాని ఆశలు పెట్టకండి. బ్యాంకులనుంచి రుణాలు యిప్పిస్తామన్నారు కాని ఆస్తిలేని మూలమాదిగలకు ఎవరు రుణం యిస్తారు? ఆడ్వయిజరీ కమిటీలలో యిదివరకు 9-10 మంది ఉండేవారు. దానిని పెరుమాళ్ళుగారు మంత్రిగా ఉండగా 64 కు పెంచారు. వాటిని రద్దు చేసి 10-15 మంది ఉండేటట్లు ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. అన్ని జిల్లాలలో 9 మంది చొప్పున ఒక్కొక్క కమిటీ వేసి ఎమి లోపాలున్నాయో పరిశీలించి సహాయం చేయాలని కోరుతూ తమకు ధన్యవాదాలు చెబుతూ శలవు తీసుకుంటున్నాను.

Mr. Deputy Speaker :—The House stands adjourned to meet again at 8-30 A. M. to-morrow (i.e. 11 th July, 1972,)

(The House then adjourned till Half Past Eight of Clock on Tuesday the 11 th July, 1972)

అనుబంధం

షెడ్యూల్డు తెగలు, షెడ్యూల్డు కులాలు, ఇతర వెనుకబడిన తరగతుల సంక్షేమం

నం. XXIX డిమాండుపై వివరణ

సభాపతి మహాశయా,

షెడ్యూల్డు తెగలు, షెడ్యూల్డు కులాలు ఇతర వెనుకబడిన తరగతుల సంక్షేమం కోసం రూ. 13,02,01,300 ల బడ్జెటు డిమాండును ప్రతిపాదిస్తున్నాను.

సాంఘిక సంక్షేమశాఖ (ఆదివాసీ సంక్షేమశాఖతోసహా) బడ్జెటు 1957–58 లో రూ. 1,78,48,400 లుండగా ఈనాడు అది రూ. 13,02,01,300 లకు పెరిగింది. భిక్షుక గృహాల విషయంలోను, సాంఘిక సంక్షేమ శాఖకు సంబంధించిన సాంఘిక భద్రతాపథకం క్రింది పింఛనుల విషయంతోను ఇతర డిమాండ్ల క్రింద అనగా XXVIII, XXXVILVI నెంబరు డిమాండ్ల క్రింద రూ. 73,57,200ల మొత్తం కేటాయించబడింది. "ప్రజలలోని బలహీనవర్గాల ముఖ్యంగా షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు తెగల విద్యా ఆర్థిక, అభ్యున్నతికోసం ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహించాలి. సాంఘిక అన్యాయం నుండి, అన్ని రకాల దోపిడీల నుండి వారిని కాపాడాలి" అని భారత రాజ్యాంగంలోని 46 వ అనుచ్ఛేదం నిర్దేశిస్తున్నది. రాజ్యాంగ ప్రధాన నిర్మాత అయిన డాక్టర్ అంబేడ్కర్ రాజ్యాంగ సభకు ముసాయిదా రాజ్యాంగాన్ని సమర్పిస్తూ ఇలా హెచ్చరించారు. "1950 జనవరి 26 వ తేదీన మనకు రాజకీయాలలో సమానత, సాంఘిక ఆర్థిక జీవనంలో అసమానత సృష్టించబోతున్నది సాధ్యమైనంత త్వరలో మనం ఈ వైరుధ్యాన్ని తొలగించుకోవలసి వుంటుంది. లేనట్లయితే ఈ అసమానతకు గురి అయినవారు ఈ సభద్వారా ఇంత కష్టపడి నిర్మించుకున్న రాజకీయ ప్రజాస్వామ్య సౌధాన్ని కూల్చి వేయగలరు." అనాదిగా ఆర్థిక సాంఘిక న్యాయానికి నోచుకొని ఈ బలహీనవర్గాల వారికి న్యాయం చేకూర్చే నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం కొన్ని చర్యలను ప్రధానంగా విద్యారంగంలో ప్రవేశపెట్టింది. సమాజంలో దోపిడీకి గురి అవుతూ వచ్చిన వర్గాలకు సముచితమైన స్థానాన్ని సమకూర్చి పెట్టటానికి అనవసరమైన చైతన్యం కలిగించేందుకు విద్యను ప్రధాన సాధనంగా పరిగణించడమే ఇందుకు కారణం. ఈ రంగంలో ఏవో కొన్ని స్వల్ప లాభాలు సంపాదించిన మాట నిజమే. రాజకీయ చైతన్యం పరంగా రాష్ట్రం ఎంతో ప్రగతి సాధించింది. అయినప్పటికి ప్రజల శ్రమ ఫలితాలు కష్టజీవులకు దక్కడం లేదని స్పష్టమౌతున్నది. సమాజంలో పీడిత ప్రజల శ్రమ మూలంగా వేరొక వర్గంవారు సంపన్నులౌతున్నారు. ఈ అసమానతను తొలగించి రాజ్యాంగంలోని 39 (బి), (సి) అనుచ్ఛేదంలో సంకల్పించిన రీతిగా ప్రభుత్వ విధానపరమైన ఆదేశిక సూత్రాలకు పార్లమెంటు ఇటీవలే నమోదించిన రాజ్యాంగ సవరణలకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం రెండు విప్లవాత్మకమైన శాసనాలను ప్రవేశపెట్టింది. సాంఘిక సంక్షేమ శాఖ బాధ్యత వహిస్తున్న సంఘంలోని బలహీనవర్గాల ప్రయోజనాల నిమిత్తం భూస్వామ్య వ్యవస్థను పునర్నించటానికి ఉద్దేశించబడినట్టివి ఈ చర్యలు బలహీనవర్గాల వారి సాంఘిక, ఆర్థిక సంక్షేమంపై ఈ చర్యల ప్రభావం ఎంతగానో ఉండగలదు. వాటికనుగుణంగానే మన భావి కార్యక్రమాలను రూపొందించుకోవటం జరుగుతుంది.

షెడ్యూల్డు కులాల, వెనుకబడిన తరగతుల పిల్లలకు విద్యా సదుపాయాలు కల్పించడం, ఇతోధికంగా విస్తరింపజేయడంతోపాటు ఈ సదుపాయాలను ఇంకా మెరుగుపరచడం ఎలా అన్న సమస్య పరిశీలించబడుతుంది. అంతేకాక సాంఘిక సంక్షేమ విధానానికి ఒక క్రొత్త స్వరూపం ఇవ్వాలని ప్రభుత్వం నిశ్చయించింది. ఇది ఆర్థిక పరంగా వుంటుంది, షెడ్యూల్డు కులాల, వెనుకబడిన తరగతుల ప్రస్తుత ఆదాయ స్థాయిలను పెంపొందించ ప్రయత్నించడం ద్వారా వారి జీవన ప్రమాణాలను మెరుగుపరచడమే దీని ఉద్దేశం ప్రణాళికలోని వనర్ల పరిమితులను దృష్టిలోనికి తీసుకొని రిజర్వు బ్యాంకు, జీవితా భీమా సంస్థ, జాతీయ సహకార అభివృద్ధి సంస్థ, ఖాదీ గ్రామ పరిశ్రమలోంచి, కమర్షియల్ బ్యాంకులు, సహకార బ్యాంకులు తదితర సంస్థల నుండి వనర్లను సమీకరించాలని నిర్ణయించబడింది. ఈ పథకం క్రింద ఆర్థిక కార్యక్రమాలకు లభ్యం కాగల ప్రణాళికా వనర్లను సమీకరించడం, ఆ తరువాత ఈ సంస్థల నుండి సాధ్యమైనంత మేరకు వనర్లను సంపాదించడం జరుగుతుంది. ఇందుకోసం రెండు అభివృద్ధి సంస్థలను షెడ్యూల్డు కులాలకు ఒకటి, వెనుకబడిన తరగతులకు మరొకటి స్థాపించాలని ప్రభుత్వం సంకల్పిస్తున్నది. వ్యవసాయాభివృద్ధి మార్కెటింగు, ప్రాసెసింగు, వ్యవసాయోత్పత్తి సరఫరా నిల్వ లఘుపరిశ్రమలు భవన నిర్మాణ, రవాణా, రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించునట్టి ఇతర వ్యాపారం, వర్తకం లేక ఇతర కార్యకలాపాల ద్వారా షెడ్యూల్డు కులాల, వెనుకబడిన తరగతుల ఆర్థికాభ్యున్నతికోసం అవసరమైన కార్యక్రమాలను రూపొందించి అమలు జరపడం ఈ సంస్థల బాధ్యతగా వుంటుంది. ఉత్పాదక, స్వీయోద్యోగల కార్యాల నిమిత్తం నగదు రూపంలోగాని వస్తురూపంలోగాని ఋణాలివ్వడం ద్వారా బలహీనవర్గాల వారికి ఈ సంస్థలు ఆర్థిక సహాయం కూడా అందజేస్తాయి. ఈ సంస్థలు పూర్తిగా అభివృద్ధి చెందినపుడు వ్యవసాయ, పారిశ్రామిక యంత్రాలను, పరికరాలను అద్దెకిస్తాయి. గ్రాంట్లు, సబ్సిడీలు ఇస్తాయి. బలహీనవర్గాల వారు తీసుకున్న రుణాలకు హామీలు ఇస్తాయి. బలహీనవర్గాల వారి సంక్షేమం అన్నది కేవలం ఒక్క సాంఘిక క్షేసంమ శాఖ ఏకాకిగా చేయడంవల్ల కృషి సిద్ధించేది కాదు అది ప్రభుత్వానికి తెలుసు. అందువల్లనే వ్యవసాయ, పశు సంవర్ధన, పరిశ్రమలు, సహకారం మొదలైన అభివృద్ధి శాఖలు, భూగర్భ జలశాఖ డైరెక్టరేటు, వ్యవసాయ పరిశ్రమల సంస్థవంటి ప్రత్యేక సంస్థలు, చిన్నకారు రైతులకోసం ఉద్దేశించిన పథకాలు ఈ వివిధ కార్యకలాపాలను సమన్వయ పరచడం తక్షణ కర్తవ్యమని భావిస్తున్నది. ఈ మౌలిక విధానంలో భాగంగా ప్రతి ప్రభుత్వాంగంలో బడుగువర్గాలపట్ల తన పరమ విధిని నిర్వర్తించాలని కోరటం జరుగుతుంది. ఈ విధంగా బలహీనవర్గాలకోసం ఉద్దేశించిన కార్యక్రమాలు ప్రతి శాఖయొక్క అభివృద్ధి ప్రణాళికలో అంతర్భాగంలో వుంటాయి. సహనంతో ఇంత కాలంలో తమ న్యాయమైన హక్కులకోసం ఎదురు చూస్తున్న బలహీనవర్గాల అభ్యున్నతికోసం యావత్తు ప్రభుత్వ సంకల్పాన్ని నెరవేర్చడానికి ఇదొకటి మార్గం. ప్రభుత్వం ఇందుకు సంబంధించిన వారందరికి సమగ్రమైన ఆదేశాలు జారీ చేస్తుంది. అంతేకాక ఫలితాలు బలహీనవర్గాలకు దక్కేవిధంగా అవి అమలు జరిగేటట్లు చూడడానికి అవసరమైన ఉన్నత స్థాయి యంత్రాంగాన్ని కూడా ఏర్పాటు చేస్తుంది.

ఈ ఆశయ సాధనకు పరిపాలనా యంత్రాంగం యావత్తూ, ముఖ్యంగా బలహీన వర్గాల సంక్షేమానికి ప్రత్యక్షంగా బాధ్యత వహిస్తున్న శాఖలు కొత్త పంథాననుసరించ వలసి వుంటుందని గుర్తించడం జరిగింది. అందువల్లనే శాఖను సంచాలక, సచివాలయ స్థాయిలలో పునర్వ్యవస్థీకరించి పటిష్టం చేయడానికి ప్రభుత్వం చర్య తీసుకొంటున్నది. ముఖ్యంగా సంక్షేమం కోసం ప్రత్యేక సచివాలయం ఒకటి ఏర్పాటు చేయబడుతుంది. షెడ్యూల్డ కులాలు, షెడ్యూల్డు తెగలు, విముక్త జాతులు, వెనుకబడిన తరగతులు, స్త్రీలు, పిల్లలు వీరందరి సంక్షేమం దాని బాధ్యతగా వుంటుంది. అవసరమైతే బలహీనవర్గాల సంక్షేమంపై ప్రత్యేక ప్రభావం గల ఇతర పరిపాలక ప్రాంతాలను కూడా ఈ సచివాలయం క్రిందకు తేవడం జరుగుతుంది. జాప్యం కాకుండా నిర్ణయాలు తీసుకోవడానికి వాటిని సత్వరంగా అమలు జరపడానికి అవసరమైన ఇతర పరిపాలక ఏర్పాట్లు కూడా చేయబడతాయి. ప్రస్తుతం వివరాలు రూపొందించబడుతున్నాయి.

రాష్ట్రంలో వెనుకబడిన తరగతుల సముద్ధరణకు ప్రభుత్వం ఎంత ప్రాధాన్యత నిస్తున్నారో గౌరవసభ్యులకు తెలుసు. ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల కమిషనువారి సిఫార్సుల ప్రాతిపదికపై ప్రభుత్వం 1970 సెప్టెంబరులో సాంఘికంగా విద్యాపరంగా వెనుకబడిన తరగతుల జాబితా నొకదాన్ని రూపొందించి, వారి అభివృద్ధికై కొన్ని సదుపాయాలు కల్పిస్తూ, ఉత్తరువులు జారీ చేసింది. కాని ప్రభుత్వం ఉత్తరువులు పూర్తిగా అమలు జరపకముందే ఆంధ్రప్రదేశ్ హైకోర్టు, వెనుకబడిన తరగతుల వర్గీకరణ రాజ్యాంగ నిబంధనలకు అనుగుణంగా లేదన్న కారణంపై ఆ జాబితాను కొట్టివేసింది. దానిపై ప్రభుత్వం సుప్రీం కోర్టుకు అప్పీలు చేసింది. ప్రభుత్వం తయారుచేసిన వెనుకబడిన తరగతుల జాబితా న్యాయబద్ధమైనదేనని సుప్రీం కోర్టు తీర్పు ఇచ్చిందని తెలుపడానికి నేనెంతో సంతోషిస్తున్నాను.

ప్రస్తుతం ఆ జాబితాలోని వెనుకబడిన తరగతుల వారికి ఈ క్రింది సదుపాయాలు కల్పించబడ్డాయి :

(1) రాష్ట్ర సర్వీసులలో 25 శాతం ఉద్యోగాల రిజర్వేషను.

(2) వృత్తి విద్య కోర్సులలో 25 శాతం సీట్లు రిజర్వేషను.

(3) సర్వీసులలో నియామకం నిమిత్తం వయోపరిమితి అయిదేండ్ల మేరకు సడలింపు.

(4) సాలీనా ఆదాయం రూ. 3,600 లకు మించని వెనుకబడిన తరగతుల వారి పిల్లలకు విద్యార్థి వేతనాలు.

ప్రభుత్వం ఇదివరకే మంగళ్ళు, చాకలివారు, మేదర్లు, కుమ్మర్లపై వృత్తి పన్నును రద్దు చేసిన విషయాలు, క్షౌర శాలలను, లాండ్రీలను, బుట్టల తయారీ, చాపల తయారీ, కుండలు తయారీ వృత్తులను లైసెన్సు రుసుం చెల్లింపు నుండి మినహాయించిన విషయం గౌరవసభ్యులకు తెలుసు.

శాఖను పటిష్టం చేయడం కోసం, కేవలం వెనుకబడిన తరగతుల వారి సమస్యలను చూడడానికి అవసరమైన సిబ్బందితో ఒక జాయింటు డెరెక్టరును

సాంఘిక సంక్షేమ శాఖ డైరెక్టరేటులో నియమించడానికి అవసరమైన చర్య తీసుకో బడింది. దిగువ స్థాయిలో అంటే సమితి స్థాయిలో విస్తరణ అధికార్లను (సాంఘిక సంక్షేమం) నియమించడం ద్వారా క్షేత్రపరంగా కూడా శాఖను పటిష్ఠం చేయడానికి సంబంధించిన ప్రతిపాదనలు పరిశీలనలో వున్నాయి.

షెడ్యూల్డు కులాలు, వెనుకబడిన తరగతుల వారి సంక్షేమం కోసం సాంఘిక సంక్షేమశాఖ చేపట్టిన ప్రధాన కార్యక్రమాలు ఈ దిగువ తెలియజేయబడ్డాయి :

(1) విద్యా సౌకర్యాలు.

(2) ఆర్థిక పురోభివృద్ధి కార్యక్రమాలు.

(3) ఇళ్ళ స్థలాలు, ఇండ్ల వసతి, పారిశుద్ధ్య సదుపాయాలు, మంచినీటి సదుపాయాలవంటి ఆరోగ్యం, గృహనిర్మాణ పథకాలు.

(4) వృద్ధులకు, ఆశక్తులైనవారికి ఆశ్రయాలు, తల్లిదండ్రులు లేని పిల్లలకు శరణాలయాలు, వృద్ధాప్యపు పింఛనులు, అస్పృశ్యత విర్మూలనకు సంబంధించిన ప్రచారం మున్నగు కొన్ని ఇతర సాంఘిక సంక్షేమ కార్యక్రమాలు.

1971_72, 1972_73 సంవత్సరాల్లో సాంఘిక సంక్షేమ పథకాల కోసం చేసిన బడ్జెటు కేటాయింపు వివరాలు ఈ క్రింది విధంగా వున్నాయి :

(మొత్తం రూపాయిలలో)

	1971_72			1972_73		
	తెలంగాణా	మిగతా రాష్ట్రం	మొత్తం	తెలంగాణా	మిగతా రాష్ట్రం	మొత్తం
ప్రణాళిక పథకాలు (కేంద్ర ప్రతిపాదిక పథకాలతో సహా)	52,65,000	79,69,000	1,32,34,000	42,65,000	1,04,35,000	1,47,00,000
మామూలు పథకాలు	2,31,26,300	4,45,26,000	6,76,52,300	2,35,95,900	4,43,83,700	6,78,99,600
మొత్తం	2,83,91,300	5,24,95,000	8,08,86,300	2,78,60,900	5,47,38,700	8,25,99,600

కార్యక్రమ వివరాలు ఈ క్రింద తెలియజేయబడ్డాయి :

విద్యా సౌకర్యాలు

ప్రజలలో వెనుకబడినతనాన్ని నిర్మూలించడంలో విద్య ప్రముఖ పాత్ర వహిస్తుంది. షెడ్యూల్డు కులాలు, హరిజన క్రైస్తవులు, వెనుకబడిన తరగతుల వారిని విద్యావంతులుగా చేయటానికి మనం తీసుకొనే ప్రతి పురోగామి చర్య వారిని ఇతర ప్రజలతో సమానంగా తీసుకురావాలనే లక్ష్యానికి దోహదం చేయగలదు.

షెడ్యూల్డు కులాలు, వెనుకబడిన తరగతులకు చెందిన ప్రజలలో విద్యను సత్వరంగా వ్యాపింపచేసేందుకై ప్రభుత్వం వివిధ రూపాలలో విద్యా సౌకర్యాలను ఉదారంగా విస్తృత పరుస్తున్నది. పాఠశాలలు,కళాశాలల్లో షెడ్యూల్డు కులాల విద్యార్థులకు రుసుము రాయితీలు ఇవ్వబడుతున్నాయి. విద్యా సంస్థలన్నిటియందు వారికి రిజర్వేషన్లు చేయబడుతున్నాయి. వారికి విద్యార్థి వేతనాలు ఇవ్వబడుతున్నాయి. విద్యకు సంబంధించిన అన్నిదశలయందును ఉచిత హాస్టలు సౌకర్యాలు సమకూర్చ బడుతున్నాయి. పాఠశాలల్లో పుస్తకాలను ఉచితంగా సరఫరా చేయడం జరుగుతున్నది. ఆర్థికంగా వెనుకబడిన తరగతుల విద్యార్థులకుకూడా రుసుములు, రాయితీలు, విద్యార్థి వేతనాలు, హాస్టలు సౌకర్యాలు, మున్నగునవి ఏర్పాటుచేయబడుతున్నాయి. షెడ్యూల్డు కులాలు వెనుకబడిన తరగతుల ప్రజలలో విద్య వ్యాపింపచేయడానికి అమలు పరచిన పథకాల వివరాలు ఈ క్రింది విధంగా వున్నాయి.

విద్యార్థి వేతనాలు

షెడ్యూల్డు కులాలు, హరిజన క్రైస్తవులు ప్రత్యేకింపబడిన వెనుకబడిన తరగతులు, ఆర్థికంగా వెనుకబడిన తరగతులకు చెందిన విద్యార్థులు తమ తల్లి దండ్రులకు ఎట్టి ఆర్థిక భారం లేకుండా చదువును కొనసాగించేందుకు వీలుగా వారికి విద్యార్థి వేతనాలు మంజూరు చేయబడుతున్నాయి. ఈ విద్యార్థి వేతనాలు రెండు రకాలు—(1)భారత ప్రభుత్వ విద్యార్థి వేతనాలు, (2) రాష్ట్ర ప్రభుత్వ విద్యార్థి వేతనాలు. భారత ప్రభుత్వ విద్యార్థి వేతనాలు మెట్రికు అనంతరం కోర్సులలో చదువుకున్న విద్యార్థులకు మాత్రమే మంజూరు చేయబడతాయి. రాష్ట్ర ప్రభుత్వ విద్యార్థి వేతనాలు మెట్రికు పూర్వపు కోర్సులు, మెట్రికు అనంతరం కోర్సులు చదివే విద్యార్థులకు ఇవ్వబడతాయి. విద్యార్థి వేతనాల పథకం క్రింద నైవాసిక, నివాసేతర విద్యార్థి వేతనాలు మంజూరు చేయబడతాయి. కళాశాలలకు అనుబంధంగావున్న హాస్టళ్ళలోగాని గుర్తింపుపొందిన పాఠశాలల హాస్టళ్ళలోగాని నివసిస్తున్న విద్యార్థులకు నైవాసిక విద్యార్థి వేతనాలు యివ్వబడతాయి. తమ తల్లి దండ్రులతోపాటు వుంటూ ప్రతి రోజు పాఠశాలలకు వచ్చిపోయే విద్యార్థులకు నివాసేతర విద్యార్థి వేతనాలు ఇవ్వబడుతాయి. మెట్రికు పూర్వపు కోర్సులకు సంబంధించిన విద్యార్థి వేతనాలను, నివాసేతర విద్యార్థి వేతనాలను జిల్లాకలెక్టర్లు మంజూరుచేస్తున్నారు. ఇతర విద్యార్థి వేతనాలన్నింటిని సాంఘిక సంక్షేమశాఖ డైరెక్టరు మంజూరుచేస్తున్నారు.

భారత ప్రభుత్వం మెట్రిక్‌కు అనంతరం ఇచ్చే విద్యార్థి వేతనాలు

మెట్రిక్ అనంతరం కోర్సులలో చదువుతున్న షెడ్యూల్డు కులాలు, స్వల్ప ఆదాయ వర్గాలకు చెందిన విద్యార్థులకు సాంఘిక సంక్షేమశాఖ డైరెక్టరు భారత ప్రభుత్వ విద్యార్థి వేతనాలను మంజూరు చేస్తారు. ఈ విద్యార్థి వేతనపు విలువలో విద్యార్థి నిర్వహణ ఖర్చులు, సంస్థకు చెల్లించవలసిన అన్ని రుసుములు, అధ్యయన పర్యటనలు, మొదలైన వాటిపై అయ్యే ఖర్చులు చేరి ఉంటాయి. అధ్యయన కోర్సుపై ఆధారపడి ఈ విద్యార్థి వేతనపు రేటు హాస్టలులో ఉండే వారికి నెల ఒక్కింటికి రూ. 40 నుండి రూ. 75 వరకు, ప్రతిరోజూ పాఠశాలకు వచ్చిపోయే వారికి నెల ఒక్కింటికి రూ. 27 నుండి రూ. 60 వరకు ఉంటుంది. విద్యార్థి వేతనాల కోసం దరఖాస్తు పెట్టుకొనే అర్హులైన షెడ్యూల్డు కులాల విద్యార్థులందరికి భారతప్రభుత్వ విద్యార్థి వేతనాలు మంజూరు చేయబడుతున్నాయి. 1971-72లో 15.494 మంది షెడ్యూల్డు కులాల విద్యార్థులకు విద్యార్థి వేతనాలు మంజూరు చేయబడినాయి. ఇందు నిమిత్తం రూ. 73.76 లక్షలు ఖర్చయ్యాయి. 1972-73 లో షెడ్యూల్డు కులాల వారికి విద్యార్థి వేతనాలు మంజూరు చేసేందుకుగాను ప్రణాళికేతర బడ్జెటు క్రింద రూ. 32.80 లక్షలు, ప్రణాళికా బడ్జెటు క్రింద రూ. 13.4 లక్షలు కేటాయించ బడ్డాయి. ఈ ఖాతాకు సంబంధించి ప్రణాళికేతర బడ్జెటు క్రింద కేటాయించబడిన రూ. 32.80 లక్షలకు పైగా అయ్యే సమస్త వ్యయాన్ని భారత ప్రభుత్వమే భరిస్తుంది. స్వల్ప ఆదాయ వర్గాల వారికి భారత ప్రభుత్వం మంజూరుచేసే విద్యార్థి వేతనాల పథకం 1969-70 నుండి ఆపివేయబడింది. అయితే అంతకుముందు సంవత్సరాలలో ఈ విద్యార్థి వేతనాలు మంజూరు చేయబడిన విద్యార్థులకు ఆరంభంలో ఏ కోర్సుల్లలో చదివే నిమిత్తం అవి మంజూరు చేయబడ్డాయో వాటిని పూర్తి చేసేంతవరకు ఏకొటా నవీకరిస్తూ తిరిగి మంజూరు చేయడం జరుగుతున్నది. ఈ పథకం క్రింద 1971-72 లో రూ. 1.81 లక్షల మొత్తం ఖర్చు పెట్టబడింది ఇందువల్ల 159 మంది స్వల్ప ఆదాయ వర్గాలకు చెందిన విద్యార్థులు లాభం పొందారు. 1972-73 సంవత్సరానికి ఈ పథకంకోసం ప్రణాళికేతర బడ్జెటు క్రింద రూ. 2.00 లక్షల మొత్తం కేటాయించబడింది.

రాష్ట్ర ప్రభుత్వ విద్యార్థి వేతనాలు

ఇవి రెండు రకాలు : నైవాసిక, నివాసేతర విద్యార్థి వేతనాలు. నివాసేతర విద్యార్థి వేతనాలు, రుసుములు, పుస్తకాలకోసం ఉద్దేశింపబడ్డాయి. మెట్రిక్ పూర్వపు కోర్సులకోసం నివాసేతర విద్యార్థి వేతనపు రేటు ఆంధ్ర ప్రాంతంలో సాలుకు రూ. 9 నుండి 22 వరకు, తెలంగాణా ప్రాంతంలో సాలుకు రూ. 30 నుండి 60 వరకు ఉన్నది. మెట్రిక్ అనంతర కోర్సుల కోసం ఈ విద్యార్థి వేతనపు రేటు రాష్ట్రమంతటా సాలుకు రూ. 46.69 నుండి రూ. 510 వరకు ఉంటుంది. నైవాసిక విద్యార్థి వేతనం పొందే విద్యార్థులకు పైన తెలిపిన రుసుము పుస్తకాల కోసం ఉద్దేశించబడిన పైకానికి తోడుగా భోజనపు ఖర్చులు, వసతి ఖర్చులు కూడా మంజూరు చేయబడ్డాయి. ఉన్నత పాఠశాల విద్యార్థులకు 10 నెలలవరకు

రూ. 20 ల చొప్పున, కళాశాల విద్యార్థులకు 9 నెలలవరకు నెల ఒక్కింటికి రూ. 40 చొప్పున భోజన ఖర్చులు, వసతి ఖర్చులు మంజూరు చేయబడతాయి. కర్నూలు, గుంటూరు, విశాఖపట్టణం, హైదరాబాదులలో కళాశాల విద్యార్థుల కోసం నెల ఒక్కింటికి రూ. 50 చొప్పున మంజూరు చేయడం జరుగుతుంది.

మెట్రిక్ పూర్వపు కోర్సులు చదువుతూ రాష్ట్ర ప్రభుత్వ నైవాసిక నివాసేతర విద్యార్థి వేతనాల కోసం దరఖాస్తు పెట్టుకొనే షెడ్యూల్డు కులాల విద్యార్థులందరికి రాష్ట్ర ప్రభుత్వ విద్యార్థి వేతనాలు మంజూరు చేయబడతాయి. హరిజన క్రైస్తవులకు ప్రతిభ ప్రాతిపదికపైనను, ఆర్థికంగా వెనుకబడిన తరగతుల విద్యార్థులకు ఆర్థిక ప్రాతిపదికపైనను, విద్యార్థి వేతనాలు ఇవ్వబడుతున్నాయి. జాబితాలోని వెనుకబడిన తరగతుల విషయంలో ఆర్హతకు సాలుకు రూ. 3,600 ల రాబడి గరిష్ఠ పరిమితిగా నిర్ణయింపబడినది. ఆర్థికంగా వెనుకబడిన తరగతుల విషయంలో పరిమితి సాలుకు రూ. 1,500 లుగా నిర్ణయింపబడినది.

1971-72 లో 7,556 మంది షెడ్యూల్డు కులాల విద్యార్థులకు మెట్రిక్ పూర్వ నైవాసిక విద్యార్థి వేతనాలు మంజూరు చేయబడ్డాయి. ఇందుకైన ఖర్చు రూ. 19.08 లక్షలు. షెడ్యూల్డు కులాల విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వ నైవాసిక విద్యార్థి వేతనాల మంజూరు కోసం 1972-73 మామూలు బడ్జెటు క్రింద రూ. 19.66 లక్షలు, ప్రణాళికా బడ్జెటు క్రింద రూ. 5.00 లక్షలు కేటాయించబడ్డాయి.

1971-72 లో 11,535 హరిజన క్రైస్తవ విద్యార్థులకు మెట్రిక్ పూర్వం, మెట్రిక్ అనంతర నైవాసిక విద్యార్థి వేతనాలు, మెట్రిక్ అనంతర నివాసేతర విద్యార్థి వేతనాలు మంజూరు చేయబడ్డాయి. ఇందుకయిన ఖర్చు రూ. 21.53 లక్షలు. 1972-73 లో ఈ పథకానికిగాను మామూలు బడ్జెటు క్రింద రూ. 25.30 లక్షలు కేటాయించబడ్డాయి.

1971-72లో 19,275 మంది ఆర్థికంగా వెనుకబడిన తరగతుల విద్యార్థులకు మెట్రిక్ పూర్వం, మెట్రిక్ అనంతర నైవాసిక నివాసేతర విద్యార్థి వేతనాలు మంజూరు చేయబడ్డాయి. ఇందుకు రూ. 42.40 లక్షల మొత్తం ఖర్చయింది. 12,164 మంది వెనుకబడిన తరగతుల విద్యార్థులకు మంజూరయిన మొత్తం రూ. 21.21 లక్షలు. 1972-73 లో వెనుకబడిన తరగతులు, ఆర్థికంగా వెనుకబడిన తరగతుల విద్యార్థులకు రూ. 60.00 లక్షలు కేటాయింపబడ్డాయి.

1971-72 లో పారిశ్రామిక శిక్షణ కేంద్రాలలో చదువుకున్న వెనుకబడిన తరగతుల విద్యార్థులకు స్టయిపెండ్లకుగాను ప్రణాళికా పథకం క్రింద రూ. 2.00 లక్షలు కేటాయించబడ్డాయి. ఈ మొత్తముతో 1,003 మంది విద్యార్థులకు స్టయిపెండ్లు మంజూరు చేయబడ్డాయి. అంతే మొత్తం 1972-73 కు కూడి కేటాయింపబడింది

1971-72 లో రూ. 26,829 లక్షలు, రూ. 1.786 లక్షలు, రూ. 1000 లక్షలు షెడ్యూల్డు కులాలు, హరిజన క్రైస్తవ, వెనుకబడిన తరగతుల విద్యార్థులకు మెట్రిక్ పూర్వం నివాసేతర విద్యార్థి వేతనాల మంజూర్దుల్లుగాను జిల్లా కలెక్టర్లకు

ఇవ్వబడ్డాయి. 1972-73 లో రూ. 26.829 లక్షలు, రూ. 1.786 లక్షలు రూ. 10.00 లక్షల మొత్తాలు ఈ మెట్రిక్ పూర్వం, నివాసేతర విద్యార్థి వేతనాలుగా షెడ్యూల్డు కులాలు, హరిజన క్రైస్తవ, వెనుకబడిన తరగతుల, ఆర్థికంగా వెనుక బడిన తరగతుల విద్యార్థులకు మంజూరు చేయడానికి కేటాయించబడ్డాయి.

ఆ విధంగా ప్రభుత్వం ఈ బలహీన వర్గాలవారికి విద్యార్థి వేతనాలు మంజూరు చేసే విషయమై రూ. 2 కోట్లకు పైబడిన మొత్తాన్ని ఖర్చుపెడుతున్నది.

ప్రస్తుతం మెట్రిక్ పూర్వపు నివాసేతర విద్యార్థి వేతనాలు తప్ప అన్ని విద్యార్థి వేతనాలు సాంఘిక సంక్షేమశాఖ డైరెక్టరుగారే మంజూరు చేస్తున్నారు. విద్యార్థుల అవసరంనృష్ట్యా చూస్తే ఈ విధానం కొంత ఆలస్యానికి దారి తీస్తుందన్న విషయం ప్రభుత్వానికి తెలుసు. అయితే ఈ విద్యార్థి వేతనాలు మంజూరు రాష్ట్ర రాజధానిలో జరిగేటప్పుడు సరిచూడడం కూడా కష్టమని ప్రభుత్వం గుర్తించింది. అందువల్ల, విద్యార్థులకు కష్టాన్ని తొలగించి సక్రమమైన తనిఖీకి వీలు కలుగజేసేందుకు, ఈ విద్యార్థి వేతనాల మంజూరు అధికారాన్ని వికేంద్రీకృతం చేసే ప్రతిపాదనను ప్రభుత్వం పరిశీలిస్తున్నది.

హాస్టలు సౌకర్యాలు :

షెడ్యూల్డు కులాలు, వెనుకబడిన తరగతులవారు నిరుపేదలు కావడంవల్ల ఉచిత హాస్టలు సదుపాయం లేనిదే తల్లిదండ్రులు తమ పిల్లలను పాఠశాలకు పంపలేరు. ఈ విషయాన్ని దృష్టిలో వుంచుకొని షెడ్యూల్డు కులాల, వెనుకబడిన తరగతుల విద్యార్థులకు హాస్టలు సదుపాయాలను కలుగజేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకొంటున్నది.

ప్రభుత్వ హాస్టళ్ళు :

ప్రభుత్వ హాస్టళ్ళు కేవలం సాంఘిక సంక్షేమ నిధులతో నిర్వహించబడతాయి. వీటిలో విద్యార్థులకు భోజనం, నివాస వసతి ఉచితంగా సమకూర్చబడుతుంది. హాస్టలులో చేరినవారికి నెలనెలా భోజనంకోసం హాస్టళ్ళు జిల్లా కేంద్రంలో వున్నట్లయితే ఒక్కొక్కరికి రూ. 25 లు, ఇతర ప్రదేశాలు అనగా విజయవాడ, విజయనగరం, రాజమండ్రిలాంటి ప్రదేశాల్లో హాస్టళ్ళున్నట్లయితే నెలకు ఒక్కొక్కరికి రూ. 23 లు ఇవ్వబడతాయి. ఆడపిల్లల విషయంలో మాత్రం ఆలంకరణ ద్రవ్యాలక్రింద అదనంగా ప్రతినెలా ఒక రూపాయి ఎక్కువ ఇవ్వబడుతుంది.

ప్రస్తుతం షెడ్యూల్డు కులాల వారికోసం 467 ప్రభుత్వ హాస్టళ్ళు ఉన్నాయి. అందులో 22,522 మంది విద్యార్థులు ఉన్నారు. ఈ 467 హాస్టళ్ళలోను బాలికల హాస్టళ్లు 54. ఈ బాలికల హాస్టళ్ళలో 2,390 మంది బాలికలున్నారు. ఈ హాస్టళ్ళ నిర్వహణ నిమిత్తం 1971-72 లో జిల్లా పరిషత్తులకు మామూలు బడ్జెటు క్రింద రూ. 78.99 లక్షలు, ప్రణాళిక బడ్జెటు క్రింద రూ. 7.29 లక్షలు విడుదల చేయబడింది. అదేవిధంగా 1972-73 సంవత్సరానికి ప్రభుత్వ షెడ్యూల్డు కులాల హాస్టళ్ళ నిర్వహణ

నిమిత్తం, మామూలు బడ్జెటు క్రింద రూ. 86.34 లక్షలు, ప్రణాళిక బడ్జెటు క్రింద రూ. 12.00 లక్షలు కేటాయించబడ్డాయి.

వెనుకబడిన తరగతుల వారికోసం 68 ప్రభుత్వ హాస్టళ్ళు ఉన్నాయి. వీటిలో 3,364 మంది విద్యార్థులు ఉండడానికి మంజూరు ఉన్నది. 1971-72 లో వెనుకబడిన తరగతుల హాస్టళ్ళను నిర్వహించడంకోసం జిల్లా పరిషత్తులకు మామూలు ప్రణాళిక క్రింద రూ. 12.10 లక్షలు, ప్రణాళిక బడ్జెటు క్రింద రూ. 0.82 లక్షలు కేటాయించబడింది. అదేవిధంగా 1972-73 సంవత్సరానికి మామూలు బడ్జెటు క్రింద 9.828 లక్షలు. ప్రణాళిక బడ్జెటు క్రింద 2.00 లక్షలు కేటాయించబడింది.

ఇంకా ఎక్కువ హాస్టళ్ళకోసం గిరాకీ బాగా వున్నందువల్ల 1971-72 సంవత్సరంలో కొత్తగా 59 హాస్టళ్ళను ప్రారంభించడం జరిగింది. వీటిలో 3,517 మంది వుండడానికి మంజూరు వున్నది.

ఈ శాఖ ప్రస్తుతం నడుపుతున్న 535 ప్రభుత్వ హాస్టళ్ళలో 28 హాస్టళ్ళు కళాశాలలలో చదువుచున్న షెడ్యూల్డు కులాలకు చెందిన బాలురకోరకు, ఒక హాస్టలు కళాశాలలలో చదువుచున్న షెడ్యూల్డు కులాల బాలికలకోసం, 8 కళాశాలలలో చదువుచున్న వెనుకబడిన తరగతుల విద్యార్థులకోసం, మిగిలినవి ఉన్నత పాఠశాల విద్యార్థులకోసం ఉద్దేశింపబడ్డాయి. ఈ హాస్టళ్ళు షెడ్యూల్డు కులాల, లేదా వెనుకబడిన తరగతుల హాస్టళ్ళుగా వ్యవహరింపబడుతున్నప్పటికీ, రెండువర్గాల హాస్టళ్ళలోనూ షెడ్యూల్డు కులాలకు, హరిజన క్రైస్తవులకు, వెనుకబడిన తరగతులకు, షెడ్యూల్డు తెగలకు చెందినవారికి రిజర్వేషనులు చేయబడివున్నందున వాస్తవానికి ఇవి అన్ని కులాలకు మతాలకు, ప్రవేశంగల హాస్టళ్ళుగా పనిచేస్తున్నాయి.

సబ్సిడీ హాస్టళ్ళు :

సాంఘిక సంక్షేమశాఖ జిల్లా ప్రధాన కార్యస్థానంలో వున్న గుర్తింపు పొందిన హాస్టళ్ళ విషయంలో ఒక్కొక్క విద్యార్థికి నెలకు రూ. 25 ల చొప్పున, ఇతర స్థలాలలో అనగా విజయవాడ, విజయనగరం, రాజమండ్రిలో ఉన్న హాస్టళ్ళకు ఒక్కొక్క విద్యార్థికి రూ. 23 ల చొప్పున సబ్సిడీలను మంజూరునిస్తుంది. బాలికల అలంకరణ ద్రవ్యాల క్రింద ఒక్కొక్క విద్యార్థినికి నెలకు ఒక రూపాయి ఇవ్వబడుతుంది.

ప్రస్తుతం షెడ్యూల్డు కులాల విద్యార్థులకోసం 784 సబ్సిడీ హాస్టళ్ళున్నాయి. వాటిలో 30,050 మంది వుండడానికి మంజూరు ఉన్నది. అదేవిధంగా వెనుకబడిన తరగతుల విద్యార్థులకోసం 155 సబ్సిడీ హాస్టళ్ళు ఉన్నాయి. వీటిలో 6,824 మంది వుండడానికి మంజూరు వున్నది. ఈ విధంగా మొత్తం 939 సబ్సిడీ హాస్టళ్ళు వున్నాయి. ఇందులో ఉండే విద్యార్థుల మొత్తం సంఖ్య ప్రభుత్వ హాస్టళ్ళ మాదిరిగానే ఈ సబ్సిడీ హాస్టళ్ళ వివిధ వర్గాలకు నిర్ణయించిన శాతాల ప్రకారం అన్ని కులాలకు, మతాలకు చెందిన విద్యార్థులను చేర్చుకోవడం జరుగుతోంది. 1971-72 లో షెడ్యూల్డు కులాల హాస్టళ్ళకు, వెనుకబడిన తరగతుల హాస్టళ్ళకు బోర్డింగు గ్రాంటులను ఇచ్చేందుకుగాను జిల్లా పరిషత్తులకు వరుసగా రూ. 70.615 లక్షలు, రూ. 16.194 లక్షల మొత్తాలు విడుదల చేయబడ్డాయి

ఇదేవిధంగా మామూలు బడ్జెటు క్రింద 1972-73 సంవత్సరానికి షెడ్యూల్డు తరగతుల హాస్టళ్లకు రూ. 93 00 లక్షలు వెనుకబడ్డ తరగతులకు రూ. 19.714 లక్షలు బోర్డింగు గ్రాంటుల నిమిత్తం కేటాయించబడ్డాయి.

ఈ విధంగా షెడ్యూలుతరగతుల, వెనుకబడినతరగతుల విద్యార్థులకు ఉచిత భోజన వసతులను ఏర్పాటుచేసేందుకు ప్రభుత్వం రూ. 2.00 కోట్లకుపైగా ఖర్చు చేస్తున్నట్లు విదితమవుతోంది.

శాసనసభలోను ఇతరత్రాను వచ్చిన విమర్శలదృష్ట్యా సబ్సిడీ హాస్టళ్ళకు గ్రాంటులను చెల్లించే పద్ధతిని క్రమబద్ధంచేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకొన్నది. అదనపు గ్రాంటులను మంజూరుచేయడంవలన మేనేజ్‌మెంటు అనిశ్చిత పరిస్థితికి, ఇబ్బందులకు గురికావడం, అవినీతిపనులు జరగడం లాంటివి ప్రభుత్వం గమనించడంవల్ల ఈ పద్ధతికి స్వస్తిచెప్పాలని ప్రభుత్వం నిర్ణయించింది.

ప్రతిహాస్టలు పొందగల మొత్తం గ్రాంటులను అంతిమంగా నిర్ణయిస్తూ ఉత్తరువులు జారీచేయబడ్డాయి. అవి మేనేజ్‌మెంటులకుకూడా అందజేయబడ్డాయి. ఇందువల్ల హాస్టలులో తాము పోషించదగిన విద్యార్థులసంఖ్యను గురించిన అనిశ్చిత పరిస్థితి తొలగిపోయింది. ఈ హాస్టళ్ళ తనిఖీ అధికారాలను ఎంపికచేసిన ప్రభుత్వ అధికారులకు మాత్రమే పరిమితం చేయడంద్వారా తనిఖీ పద్ధతి కిట్టుదిట్టం గావించబడింది. వసతుల లభ్యతనుబట్టి ఎక్కడ అవసరమైతే అక్కడ దీర్ఘకాలంగా ఉపేక్షించబడిన బెస్తలు మొదలైన కొన్ని వర్గాలకోసం ప్రభుత్వ హాస్టళ్ళను ప్రారంభించాలన్నది ప్రభుత్వ విధానం.

రుసుము రాయితీలు :

మనరాష్ట్రంలోని బాలబాలికలకు 10వ తరగతివరకు ఉచితవిద్యను గరిపే పథకం ఒకటి ఉంది. అందువలన పాఠశాలలో బోధనారుసుము వసూలుచేయడంలేదు. పాఠశాలలో ప్రత్యేకరుసుము చెల్లింపునుండి షెడ్యూల్డుకులాల విద్యార్థులకు, హరిజన క్రైస్తవ విద్యార్థులకు మినహాయింపు యివ్వబడింది.

మనరాష్ట్రంలోని అన్నికళాశాలల్లో షెడ్యూల్డుకులాలకు చెందిన విద్యార్థులు, హరిజన క్రైస్తవుల విద్యార్థులు పూర్తిరుసుము రియాతీకి అర్హులై ఉన్నారు. అయితే వారి తలిదండ్రుల వార్షికఆదాయం రూ. 3,600 కు మించివుండకూడదు. అదేవిధంగా కులమతాల ప్రమేయంలేకుండా కళాశాలల్లోని ఇతర వేదవిద్యార్థులుకూడ సగం రుసుం రియాతీకి అర్హులైవున్నారు. అయితే వారి తలిదండ్రుల వార్షికఆదాయం రూ. 3,600 కు మించివుండకూడదు. ప్రభుత్వ విశ్వవిద్యాలయ పరీక్షల విషయంలో షెడ్యూల్డుకులాల విద్యార్థులకు పరీక్షరుసుము చెల్లింపునుండికూడా మినహాయింపు యివ్వబడుతున్నది. షెడ్యూల్డుకులాల విద్యార్థులకు ఈ రుసుము రియాతీలు ఎంతగానో తోడ్పడుతాయి. ఏదుచేతనంచే పేదవారిలో చాలమంది పాఠశాలలు, కళాశాలల్లోచేరి చదువుకొనసాగింపగలుగుతారు. షెడ్యూల్డుకులాల

విద్యార్థులకు భారతప్రభుత్వం వారి మెట్రిక్ అనంతర విద్యార్థివేతనాల మంజూరు పథకంలో విద్యాసంస్థలు విధించే యావత్తు రుసుములు చేరివుంటాయి.

పుస్తకాల సరఫరా :

షెడ్యూల్డుకులాల విద్యార్థులు పేదరికం మూలంగా పుస్తకాలు, దుస్తులు మొదలైనటువంటి ముఖ్యావసరాలతో లేమితో బాధపడుతుంటారు. చాలాసందర్భాలలో తల్లిదండ్రులు తమపిల్లలకు ఈ అవసరాలను తీర్చలేనందువల్ల వారు చదువుమానివేయడం, తరగతిలోని ఇతరులమధ్య చిన్నబోవడం జరుగుతున్నది. ఈ అవసరాలను దృష్టిలోవుంచుకొని ప్రభుత్వం పాఠశాలల్లో 1 నుండి 10వ తరగతి వరకు చదివే షెడ్యూల్డుకులాల విద్యార్థులకు జాతీయంచేసిన పాఠ్యగ్రంథాలను సమకూరుస్తున్నది. ప్రయిమరీ తరగతులలో చదివే షెడ్యూల్డుకులాల విద్యార్థులకు కూడా పలకలు, నోటుపుస్తకాలు మొదలైనవాటిని సరఫరాచేయడం జరుగుతున్నది. 1971-72లో జాతీయంచేసిన పాఠ్యపుస్తకాల సరఫరా నిమిత్తం రూ. 8.00 లక్షల మొత్తం కేటాయించబడింది. 1972-73 లో ఇందుకోసం అంతే మొత్తం కేటాయించబడింది.

సాంఘిక సంక్షేమ పాఠశాలలు :

ఆంధ్రప్రాంతంలో కేవలం షెడ్యూల్డుకులాల పిల్లలకోసం హరిజనవాడలలో 529 సాంఘిక సంక్షేమ ఎలిమెంటరీ పాఠశాలలు, 4 ఉన్నతపాఠశాలలు నడపబడుతున్నాయి. పాఠశాలలను హరిజనవాడలలో ఏర్పాటుచేయడంద్వారా హరిజనపిల్లలను ఆకర్షించేందుకై ఈ పథకం ఉద్దేశించబడింది ఈ పాఠశాలల్లో 30,000 మందికి పైగా విద్యార్థులు చదువుకొంటున్నారు. ఈ సంస్థలను జిల్లాపరిషత్తులద్వారా నిర్వహించడంకోసం 1971-72 లో రూ. 18.50 లక్షల మొత్తం కేటాయించబడింది. ఈ పాఠశాలలకోసం 1972-73 సంవత్సరానికి రూ. 21.00 లక్షలు కేటాయించబడింది. ఎలిమెంటరీ పాఠశాలలన్ని పంచాయితీసమితుల నియంత్రణక్రింద వున్నాయి. సాంఘిక సంక్షేమ ఉన్నతపాఠశాలలు 4 విద్యాశాఖ డైరెక్టరు నియంత్రణక్రిందకు మార్చడిచేయబడినాయి.

సాంఘిక సంక్షేమ పాఠశాలలలో మధ్యాహ్న భోజనాలు :

హరిజనపిల్లలను పాఠశాలలో ఆకర్షించే ఉద్దేశంతో సాంఘిక సంక్షేమ పాఠశాలలలో చదివేవిద్యార్థులకు ఈ పథకంక్రింద "కేర్" మధ్యాహ్న భోజనాలు పమకూర్చబడుతున్నాయి. "కేర్" పరిపాలనా పథకంక్రింద ప్రభుత్వం కేవలం రవాణా అనుషంగిక ఖర్చులను మాత్రమే భరించవలసివుంటుంది. 1971-72 సంవత్సరానికి రూ. 7,587 లక్షలు విడుదల చేయబడింది. వర్తమాన సంవత్సరానికి గాను బడ్జెటు అంచనాలలో అంతే మొత్తం కేటాయించబడింది.

పారిశ్రామిక పథకాలు

భూమి కొరతగా వున్నందున గ్రామీణప్రాంతాలలోని వ్యవసాయవృత్తులనుండి కొంతమందిని పారిశ్రామికవృత్తులకు మళ్ళించడం ఎంతోఅవసరం. షెడ్యూల్డు కులాలకు చెందిన పెక్కుమంది తోళ్లు పదనుపెట్టటం, చర్మ వస్తువుల

తయారీ, చేనేత, మగ్గపు నేత, వడ్రంగం మొదలైన పనులను చేస్తుంటారు. ఆ యా వృత్తులలో వారు అవసరమైన పునైపుణ్యాన్ని సంపాదించడానికి వీలుగాను, మేలురకమైన ఆధునికమైన పరికరాల ఉపయోగాన్ని నేర్చుకోవడానికి వీలుగాను శిక్షణ ఉత్పత్తి కేంద్రాలను నడిపి మేలురకపు శిక్షణ గరపవలసిన అవసరం ఎంతైనా ఉన్నది. శిక్షణ-ఉత్పత్తి కేంద్రాలను నిర్వహించటం ద్వారా ఇది సాధించగలదని ఆశించ బడుతుంది.

శిక్షణ-ఉత్పత్తి కేంద్రాలు :

కేంద్ర ప్రతిపాదిత పథకాల క్రింద రెండవ ప్రణాళికా కాలంలో భాగంగా షెడ్యూల్డు కులాలవారి కోసం శిక్షణ-ఉత్పత్తి కేంద్రాలు ప్రారంభించబడినాయి. అప్పటినుండి అవి కొనసాగుతున్నాయి. ప్రస్తుతం మన రాష్ట్రంలో 27 శిక్షణ-ఉత్పత్తి కేంద్రాలు ఉన్నాయి. వీటిలో శిక్షణ పొందటానికి అనుమతించబడిన వారి సంఖ్య 600. దుస్తుల తయారీ, వడ్రంగం, మేదరిపని, తోళ్ళు పదును పెట్టేపని, చర్మ వస్తువుల తయారీలో వారు శిక్షణ పొందుతున్నారు. ఆర్హులైన ఇనస్ట్రక్టర్లు శిక్షణ గరుపుతున్నారు. శిక్షణ కాలంలో శిక్షణ పొందే వారికి వారు నేర్చుకునే వృత్తిని బట్టి రూ. 20 నుండి 30 వరకు స్టయిఫండు చెల్లించబడుతున్నది. శిక్షణ కాలం ఏడాదిపాటు వుంటుంది. శిక్షణ పొందిన వారు తమ నైపుణ్యాన్ని ప్రయోజన కరంగా వినియోగించుకొనక పోయినట్లయితే వారి శిక్షణ కోసం జరిగిన శ్రమంతా వృధా అవుతుంది. అందువలన శిక్షణ పూర్తికాగానే ఎవరివృత్తి వారు చేసుకోవడానికి వీలుగా అందరికీ ఉచితంగా పరికరాలు ఇవ్వబడుతున్నాయి. 1971-72 లో యీ కేంద్రాల కోసం రూ. 5.44 లక్షలు విడుదల చేయబడింది. 1972-73 సంవత్సరానికి బడ్జెటులో రూ. 5.56 లక్షలు కేటాయించబడింది.

ఇండ్ల స్థలాలు

బలహీన వర్గాల ప్రయోజనం కోసం ఆంధ్రప్రదేశ ప్రభుత్వం ఇటీవల చేపట్టిన పథకాలలో ఇండ్ల స్థలాల కేటాయింపు ఒకటి.

1956 లగాయతు, బలహీన వర్గాలకు ఇండ్లస్థలాల కేటాయింపుకు భూసేకరణ పథకం కోసం ఖర్చు ఏయేటి కాయేడు పెరుగుతూ వచ్చింది. 1956-57 లో కేటాయింపు రూ. 2.57 లక్షలు మాత్రమే వుండగా 1971-72 సంవత్సరంలో గత కేటాయింపులన్నింటి కంటే అధికంగా అంటే రూ. 1.20 కోట్లు కేటాయించ బడింది. బలహీన వర్గాలకు ఇండ్ల స్థలాలు సమకూర్చడం కోసం సత్వర భూసేకరణ కార్యక్రమం ప్రారంభించబడింది. 1956 నుండి 1970-71 వరకు కేటాయించ బడిన ఇండ్ల స్థలాలు 97,661. కాగా ఒక్క 1971-72 సంవత్సరంలోనే రూ. 1 518 కోట్ల ఖర్చుతో 34,586 కుటుంబాలకు ఇండ్లస్థలాలు కేటాయించబడ్డాయి దీనినిబట్టి 1971-72 లో చేసిన కృషిని, తీసుకొన్న చర్యలను వేరేగా వేసుకో వచ్చును. బలహీనవర్గాల ప్రయోజనం నిమిత్తం ఉద్దేశించిన కార్యక్రమాలకు ఇచ్చిన ప్రాముఖ్యతకు ఇది ప్రత్యక్ష తార్కాణం. ప్రభుత్వం యీ వర్గాల వారికిచ్చిన ఇండ్ల స్థలాలపై గుడిపెలను వేసుకోవడానికయ్యే ఖర్చును భరించడానికిగాను వీరిలో

ఒక్కొక్కరికి రూ. 100 లు చొప్పున ప్రోత్సాహ గ్రాంటు కేటాయించడం యీ కార్యక్రమంలోని ఒక ప్రధానాంశం.

ఇందుకైన ప్రదేశాలలో, పారిశుద్ధ్యము పూర్తిగా లోపించిన పరిసరాలలో జీవిస్తున్న భూమిలేని పేద హరిజనులకు నివాసం కల్పించడంకోసం వారికి ఇండ్ల స్థలాలను సమకూర్చే పథకం ప్రారంభమైంది. హరిజనులకు ఇండ్ల స్థలాల కేటాయింపు ప్రారంభం కాగానే అస్పృశ్యతా నివారణ అన్న ప్రభుత్వ విధానానికి దాన్నొక ప్రధాన సాధనంగా వినియోగించుకోవచ్చని ప్రభుత్వం భావించిన తత్ఫలితంగా, సేకరించిన ఇండ్ల స్థలాలలో 12 శాతం మేరకు రూ. 1,500 లోపు సాలీనా ఆదాయం గల ఇతర కులాల వారికి ఉచితంగా కేటాయించాలని ప్రభుత్వం నిర్ణయించింది. అందు మూలంగా హరిజనులు అన్ని కులాలకు చెందినవారు ఒకే స్థలంలో కలిసి నివసించడానికి వీలు కలిగింది. ప్రగతి శీలమైన ఈ విధానం ప్రాతిపదిక 1971 లో మరింత విస్తృత పరచబడింది బలహీన వర్గాలలో అధిక సంఖ్యాకులకు ఇండ్ల స్థలాలు కేటాయించడం, వివిధ కులాలను మరింత సమర్థవంతంగా ఏకీకృతం చేయడం_అన్న జంట లక్ష్యాల సాధనకు అనువుగా ఈ శాతాన్ని 12 నుండి 25కు పెంచడం జరిగింది. 1972_73కు ఈ అవసరం నిమిత్తం రూ. 1.20 కోటి కేటాయించబడింది. షెడ్యూలు కులాలు, షెడ్యూల్డు తెగలకు, విముక్త జాతులకు, చెనుకబడిన తరగతులకు భారత ప్రభుత్వ జీవితభీమా సంస్థ నుండి రుణంగా తీసుకొన్న రూ. 10 కోట్ల ఖర్చుతో ఆంధ్రప్రదేశ రాష్ట్రీ షెడ్యూల్డు కులాల, షెడ్యూల్డు తెగల సహకార గృహ నిర్మాణ సంఘాల సమాఖ్య లిమిటెడ్ 55,546 ఇండ్ల నిర్మాణానికిగాను పెద్ద ఎత్తున ఒక కార్యక్రమం చేపట్టిందని గౌరవసభ్యులకు తెలుసు. దేశంలో, మరెక్కడా చేపట్టనటువంటి ఇంతటి బృహత్తర కార్యక్రమానికి మన సమాజంలోని పేదవర్గాల వారి హర్షామోదాలు లభించాయి. ఈ పథకం చురుకుగా సాగుతున్నది. 5,000 ల ఇండ్లకుపైగా నిర్మాణం ఇదివరకే పూర్తి చేయబడింది. ఇతర గృహాలు వివిధ నిర్మాణం దశల్లో ఉన్నాయి. ఈ గృహాలలో అధికభాగం ఈ సంవత్సరం స్వాతంత్ర్యదినం నాటికి పూర్తికాగలవని ఆశించబడుతున్నది. ఈ సంవత్సరం మరో 55,000 ఇండ్లను నిర్మించడం ద్వారా ఈ పథకం కొనసాగించబడుతోంది. ఈ ఇండ్లలో ఒక్కొక్క ఇంటి నిర్మాణం కోసం కేటాయించిన రూ. 1,800 ల మొత్తం చాలదని గౌరవసభ్యులు శాసన సభలోనూ బయటకూడ ఆందోళన వెలిబుచ్చిన విషయం ప్రభుత్వానికి తెలుసును. పెంకు, కలప, సిమెంటు, ఇటుకలు వంటి సామానుల ఏర్పాటుతో సహా నిర్మాణానికయ్యే ఖర్చును తగ్గించటంకోసం వివిధ పద్ధతులు పరిశీలించబడుతున్నాయి. భారత జీవితభీమా సంస్థ ఇప్పుడు గృహము ఒక్కంటికి రూ. 1,800 మంజూరు చేస్తున్నది. ఇంతకంటె ఎక్కువ మొత్తాన్ని పొందడం సాధ్యమేమో పరిశీలించబడుతున్నది. ప్రయోజనం పొందే వారి ప్రాథమిక అవసరాలు, వారిచెల్లింపు శక్తి సమాఖ్యయొక్క వాటా మూలధన అవసరాలు అధిక వనరుల కేటాయింపుకు జీవిత భీమా సంస్థయొక్క శక్తిని, అధిక సంఖ్యాకులైన ఇండ్లు లేనివారి అవసరాలను తీర్చవలసిన అవశ్యకత వంటి సంగతి విషయాలన్నింటిని పరిశీలించిన తరువాత ప్రభుత్వం ఇందుకు సంబంధించిన నిర్ణయం తీసుకుంటుంది. ప్రస్తుతం జరుగుతున్న దానివి భవిష్యత్తులో విస్తరిస్తూ

జేయడానికి అవకాశం ఉండే విధంగా ఇండ్లు లేని పేద కుటుంబాలకోసం ఇండ్ల స్థలాలకు తగినంత మేర సేకరించడానికి చర్యలు తీసుకోబడుతున్నవి.

ఇండ్లు లేని పేదలందరికి ఇండ్ల స్థలాలు కేటాయించడానికి సమాఖ్య చేపట్టిన గృహాల నిర్మాణం ప్రమాణానికి సరిపడే విధంగా తగు భూములు సేకరించబడటానికి వీలుగా, గ్రామీణ, వ్యవసాయ భూమిలేని పనివారలకు ఇండ్ల స్థలాలు కేటాయించడం కోసం రూ. 66.64 కోట్ల ఖర్చుతో ప్రభుత్వం ఒక పథకాన్ని రూపొందించింది. 94,000 ఎకరాలపైగా భూమిని సేకరించడం ద్వారా సుమారు 15 లక్షల మంది భూమిలేని వ్యవసాయ పనివారలకు ఇండ్ల స్థలాలు కేటాయించడానికి ఈ పథకం ఉద్దేశిస్తున్నది. ఇప్పటినుండి 3 సంవత్సరాల కాలంలో భూసేకరణ కార్యక్రమం పూర్తి చేయబడుతుంది. కాగా 4 సంవత్సరాల లోపల భూమిలేని గ్రామీణులందరికి అభివృద్ధి చేసిన ఇండ్ల స్థలాలు కేటాయించబడతాయి. ఈ పథకం ఖర్చునంతా భారత ప్రభుత్వం భరిస్తుంది. పథకానికి వారి మంజూరు లభించవలసి వున్నది. ఈ పథకాన్ని సమర్పిస్తూ ఇండ్ల స్థలాలు కేటాయింపు చేయబడనున్న భూమిలేని గ్రామీణ పనివారందరికి కుటుంబం ఒక్కింటికి రూ. 500 రెటు చొప్పున అగ్నిప్రమాదం నుండి రక్షణగల పైకప్పుగల సామాగ్రిని కేటాయించవలసిందని కూడా రాష్ట్ర ప్రభుత్వం భారత ప్రభుత్వాన్ని అర్థించింది. ఆర్థిక పరిమితులు కారణంగా ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డు కులాల, షెడ్యూల్డు తెగల గృహనిర్మాణ సంఘాల సమాఖ్య పథకం క్రిందికి రానటువంటివారి కోసం ఇది ఉద్దేశించబడింది. గ్రామీణ ప్రాంతాలలో ఇతర వృత్తులలో వున్న ఇండ్లులేని పేదవారికోసం కూడా ఇటువంటి పథకం ఒకటి తయారు చేయబడుతున్నది.

మంచినీటి బావులు

షెడ్యూల్డు కులాల వారికి మంచినీటి సదుపాయం ఒక సమస్యగా ఉన్నది ఎందుచేతనంటే వారి వాడలలో బావులు లేకపోవడమేగాక పరిసరాలలో బావులు ఉన్నప్పటికీ సాంఘిక కారణాలవల్ల అవి వారికి ఉపయోగపడకుండా పోతున్నాయి. ఈ పథకం క్రింద క్రొత్త బావులు త్రవ్వడం, అవసరమైనచోట్ల పాత బావులు మరమ్మతు చేయడం జరిగింది. ఈ పథకం క్రింద 1970-71 లో కేటాయింపబడిన మొత్తం రూ. 6 లక్షలు. 1971-72 లో ఆది రూ. 12 లక్షలకు రెట్టింపు చేయడం జరిగింది. ఈ సంవత్సరానికి కూడ పథకం క్రింద అంతే మొత్తం అంటే రూ. 12 లక్షలు కేటాయించబడింది.

పారిశుద్ధ్య సౌకర్యాలు

హరిజన వాడలలో ఇరుకు జీవనం ఆరోగ్యకర పరిస్థితులు దారితీస్తుంది. అనేక స్థలాలలో హరిజనులకు లోతైన రోడ్లు, పాయిఖానాలు, మురుగుపారుదల సౌకర్యాలవంటి ప్రాథమిక సదుపాయాలు కూడ లేవు.

1971-72 లో హరిజన వాడలలో పారిశుద్ధ్య సదుపాయాలు ఏర్పాటు చేయుటకుగాను రూ. 5.392 లక్షల మొత్తాన్ని విడుదల చేయడం జరిగింది

1972-73 లో కూడా ఈ పథకాన్ని రూ. 5,392 లక్షల మొత్తం కేటాయించ బడింది.

త్రోవలు, శ్మశాన భూములు

గ్రామీణ ప్రాంతాలలో ప్రధాన గ్రామాలకు వాటికి కొద్ది దూరంలో ఉండే హరిజన వాడలకు తగిన త్రోవలు లేవు. షెడ్యూల్డు కులాల ప్రజలు సాంఘిక, ఆర్థిక కారణాల మూలంగా శ్మశాన భూముల నిమిత్తం స్థలం పొందడంలో అనేక ఇబ్బందులు పడుతున్నారు. సాంఘిక సంక్షేమశాఖ, పంచాయత్‌రాజ్ సంస్థల ద్వారా ఈ సదుపాయాలను సమకూరుస్తున్నది. 1971-72 లో ఈ పథకానికి రూ. 1 లక్ష మొత్తం కేటాయించబడింది. 1972-73 లో కూడ ఈ పథకానికి అంతే మొత్తం కేటాయించబడింది.

సాంఘిక భద్రత పథకాలు

ఆంధ్రప్రదేశ ప్రభుత్వం వృద్ధులకు, అశక్తులైనవారికి, తల్లిదండ్రులు లేని వారికి, భిక్షీలకు గృహాలను నిర్వహించడం ద్వారా ఆపదలో ఉన్నవారికి సాంఘిక భద్రతను కల్పిస్తున్నది. వృద్ధులకు దిక్కులేనివారికి వృద్ధాప్యం పింఛనులు కూడ ఇవ్వబడుతున్నాయి. అమలు జరుపబడుతున్న పథకాల వివరాలు ఈ దిగువ తెలుపబడినాయి :

వృద్ధులకు, అశక్తులైన వారికి గృహాలు

వృద్ధులకు అశక్తులైన వారికి రెండు గృహాలు ఒకటి హైదరాబాదులోను, వేరొకటి విజయవాడలోను ఉన్నవి. హైదరాబాదులో 200 మందికి, విజయవాడలో 50 మందికి మంజూరు గలదు. జీవనభృతి సంపాదించుకునే శక్తిలేని వృద్ధులకు, శారీరకంగా అశక్తులైన వారికి ఈ గృహాలు ఉద్దేశించబడ్డాయి. వీటిలో వుండేవారికి ఉచితంగా ఆహారం, దుస్తులు, వసతి మున్నగునవి సమకూర్చబడతాయి. నెలకు నివాసి ఒక్కొక్కరికి కేవలం ఆహారంపైన రూ. 30 ల మొత్తం ఖర్చు చేయ బడుతుంది. వైద్య సహాయానికి ఒక విజిటింగు డాక్టరుతోపాటు పూర్తికాలం పనిచేసే నర్సులు, అటెండర్లు ఈ గృహాల్లో నియమించబడ్డారు. కొంతమంది వికలాంగులైన నివాసులు పాఠశాలలకు, కళాశాలలకు గూడ హాజరవుతున్నారు. 1971-72 లో ఈ సంస్థల నిర్వహణకు రూ. 2.104 లక్షలు కేటాయించబడింది. 1972-73 కు రూ. 2.046 లక్షలు కేటాయించబడింది.

అనాథ శరణాలయాలు

హైదరాబాదులో ఒకటి, వరంగల్లులో ఒకటి, కాకినాడలో ఒకటి మొత్తం మూడు అనాథ శరణాలయాలు ఉన్నాయి. హైదరాబాదు శరణాలయంలో 65 మంది, వరంగల్లు శరణాలయంలో 30 మంది, కాకినాడ శరణాలయంలో 60 మంది ఉండటానికి మంజూరు ఉన్నది. తల్లిదండ్రులు లేని బాలురకు మాత్రమే ఈ సంస్థలలో ప్రవేశమున్నది. వారికి ఉచితంగా నివాసవసతి, భోజన వసతి, దుస్తులు విద్యా సౌకర్యాలు సమకూర్చబడతాయి. నెలకు నివాసి ఒక్కొక్కరికీ కేవలం భోజనం నిమిత్తం రూ. 25 వెచ్చించబడుతున్నాయి. 1971-72 లో ఈ

శరణాలయాల నిర్వహణ నిమిత్తం రూ. 1.50 లక్షల మొత్తం విడుదల చేయబడింది 1972-73 కు ప్రణాళికేతర రంగం క్రింద, ప్రణాళిక క్రింద ఈ సంస్థలకు రూ. 1.52 లక్షల మొత్తం సమకూర్చబడింది.

భిక్షకుల గృహాలు

ప్రభుత్వం తీవ్రమైన బిక్షక సమస్యను సత్వరమే పరిష్కరించాలని యోచిస్తున్నది. కుష్టువ్యాధి పీడితులైన భిక్షకులను వేరుచేసి వారికి చికిత్స ఏర్పాటు చేయడానికి రాష్ట్రంలోని మూడు పాంతాలలో మూడు స్వచ్ఛంపోషక భిక్షక గృహాల స్థాపనకు పథకాలు తయారవుతున్నాయి. బిక్షటనకు నిషేధము భిక్షకులకు పునరావాసం కల్పించే నిమిత్తం ఒక ఏకీకృత చట్టాన్ని తయారుచేసే విషయం ప్రస్తుతం పరిశీలనలో ఉన్నది. ఈ సందర్భంలో ఔత్సాహిక సంస్థల మద్దతును కూడ ఆకట్టుకోవాలని సంకల్పించడం జరిగింది. హైదరాబాదు మున్సిపల్ కార్పొరేషను ఒక భిక్షక గృహాన్ని నిర్వహిస్తున్నది. అందులో 50 మంది ఉంటారు. ఈ గృహ నిర్వహణకు రూ. 57,200 ల మొత్తాన్ని కేటాయించడం జరిగింది.

వృద్ధాప్య పింఛనులు

ప్రభుత్వం 65 సంవత్సరాలు, అంతకు పైబడిన వయస్సు గల, దిక్కులేని వారికి జీవనాధారం లేనివారికి వృద్ధాప్య పింఛను మంజూరు చేస్తుంది. ఈ పథకం జిల్లా కలెక్టర్లచే అమలు జరుపబడుతున్నది.

వివిధములు

1972-73 సంవత్సరంలో మహిళా మండలి భవన నిర్మాణానికి గాను రూ. 25,000 ల మొత్తం కేటాయించబడింది.

అస్పృశ్యత నిర్మూలన ప్రచారం

స్వాతంత్ర్యం సిద్ధించిన నాటి నుండి అస్పృశ్యతా నిర్మూలనకు కృషి జరుగుతున్నది. గ్రామీణ పాంతాల్లోను పట్టణపాంతాల్లోను కొంత మేరకు అస్పృశ్యత ఇప్పటికి ఆచరించబడుతున్నదని ఇటీవలి సర్వే మూలంగా స్పష్టమవు తున్నది. అస్పృశ్యతా నిర్మూలనకు హరిజనుల సాంఘిక అశక్తతల తొలగింపుకు సాంఘిక సంక్షేమ శాఖ ప్రచార కార్యక్రమం నిర్వహిస్తున్నది. అస్పృశ్యత నిర్మూలనకు ప్రచారం చేస్తున్న కొన్ని స్వచ్ఛంద సంస్థలకు సహాయక గ్రాంట్లు కూడా మంజూరు చేయబడుతున్నాయి.

ప్రచార సమావేశాలు, చలనచిత్రాల ప్రదర్శనలు వంటి శ్రవ్యదృశ్య పద్ధతులు సాంఘిక సంక్షేమ శాఖ ద్వారా నిర్వహించబడుతున్నాయి. ప్రతినెలా 30 వ తేదీ హరిజన దినంగా జరుపబడుతుంది. ఈ రోజున అధికార్లు, అనధికార్లు పాల్గొని అస్పృశ్యతను పాటించడంవల్ల వాటిల్లే కీడును వివరిస్తారు. సాంఘికంగాను, సాంస్కృతికంగాను హరిజనుల అభివృద్ధి ఆవశ్యకతను గురించి వివరిస్తారు. హరిజన దినోత్సవాలతో ఊరేగింపులు, బడిపిల్లలకు ఉపన్యాసాలు, హరిజన బస్తీలను పరిశుభ్రం చేయడం. సాంఘిక సమావేశాలు, వర్ణాంతర భోజనాలు, వాటకొ ది

సాంస్కృతిక కార్యక్రమాలు, చలనచిత్ర ప్రదర్శనలు మొదలైనవి ఏర్పాటు చేయబడతాయి.

1971-72 లో ప్రచారంపై రూ. 0.299 లక్ష ఖర్చు చేయబడింది. హరిజన దినోత్సవాలకు గాను పంచాయతీ సమితులకు రూ. 1.932 లక్షల మొత్తం విడుదల చేయబడింది. 1972-73 సంవత్సరానికి ప్రచారం కోసం రూ. 0.307 లక్ష. హరిజన దినోత్సవాలకు రూ. 1.932 లక్షలు సమకూర్చబడింది.

కొత్త పథకాలు

ప్రస్తుత ప్రణాళికలో పొందుపరిచిన కొన్ని కొత్త పథకాలను నిర్వహించడానికి, బలహీన వర్గాల ఆర్థిక స్థితిని మెరుగు పరచేందుకుగాను ప్రభుత్వం ప్రణాళిక క్రింద అధిక వనరులను కేటాయించడానికి కృషిచేస్తున్నది. 1970-71 ప్రణాళికా బడ్జెటు కేటాయింపు రూ. 9.50 లక్షలు కాగా 1971-72 లో అది రూ. 50.50 లక్షలకు పెరిగింది. ఆ విధంగా కేటాయింపు మెరుగుదల 5 రేట్లకంటే మించివున్నది. ఈ సంవత్సరానికి కూడ అదేస్థాయి నిర్వహించబడుతున్నది.

ఈ క్రింది ముఖ్యమైన పథకాలు ప్రణాళిక కేటాయింపు క్రింద అమలుపరచ బడుతున్నాయి. ఇవి బలహీన వర్గాల విద్య, ఆర్థిక పరిస్థితులను మెరుగుపరచ డానికి ఉద్దేశించినట్టివి.

1. దుస్తుల నిమిత్తం ఆర్థిక సహాయం :

ఈ పథకం క్రింద, ఒక్కొక్క హాస్టలు విద్యార్థికి రూ. 15 చొప్పున ప్రభుత్వ హాస్టళ్లలోని షెడ్యూల్డు కులాల విద్యార్థులకు దుస్తులు సరఫరా చేయబడుతున్నాయి. 1971-72లో ప్రభుత్వ హాస్టళ్లలోని 20,000 మంది హరిజన బాలలకు దుస్తులు సరఫరా నిమిత్తం రూ. 3.00 లక్షల మొత్తం విడుదల చేయబడింది. 1972-73 లో గూడ అంతే మొత్తం కేటాయించడం జరిగింది.

2. వ్యవసాయదారులకు సహాయం :

గ్రామీణ పాంతాల్లోని చాలామంది హరిజనులు తమ బ్రతుకుదెరువుకు వ్యవసాయంపైన ఆధారపడి ఉన్నారు. అందులో కొందరు కొద్దిపాటి భూకమతాలను కలిగి వున్నారు. మరికొంచరికి ప్రభుత్వ భూములు ఇవ్వబడ్డాయి. పేదరికం చేతను, అవసరమైన పెట్టుబడి లేనందువల్లను వారు లాభదాయకమైన వ్యవసాయాన్ని చేసే స్థితిలోలేరు.

అట్టి వ్యవసాయదారులకు సహాయపడే నిమిత్తం. నాగలి, ఎద్దులు, వ్యవసాయ పరికరాలు మున్నగువాటిని కొనుగోలు చేసేందుకుగాను, రూ. 500 లు సబ్సిడీగాను, మరొక రూ. 500 లు వడ్డీలేకుండా రుణంగాను యివ్వడానికి ఈ పథకం రూపొందించ బడింది. ఈపథకం క్రింద 1971-72లో రూ. 3.00 లక్షల మొత్తం కేటాయించబడింది. 1972-73 లో కూడ రూ. 3.00 లక్షల అంతే మొత్తం సమకూర్చబడింది.

3. పాడి పశువుల సరఫరా :

స్వల్ప జీవనభృతిని సంపాదించుకొనే హరిజనులకు పాల సరఫరావంటి సహాయక వృత్తి ద్వారా అదనపు రాబడి కల్పించేందుకు ఈ పథకం రూపొందించ బడింది. ఏకీకృత పాల సరఫరా ప్రాంతాలలో నివసిస్తున్న హరిజనులకు, కుటుంబం ఒక్కింటికి రూ. 1,000 ల వ్యయంతో పాడి పశువులను సమకూర్చాలని సంకల్పించ బడింది. 1971–72 లో ఈ పథకం క్రింద షెడ్యూల్డు కులాలకు రూ. 3 00 లక్షలు, వెనుకబడిన కులాలకు రూ. 200 లక్షల మొత్తం కేటాయించబడింది. 1972–73 కు గూడ షెడ్యూల్డు కులాలకు రూ. 3 00 లక్షలు, వెనుకబడిన కులాలకు రూ. 2.00 లక్షల మొత్తం కేటాయించబడింది.

4. బలవర్ధకాహార కార్యక్రమం :

మన రాష్ట్రంలోని పెక్కు హాస్టళ్లలో పిల్లలకు రోజుకు రెండు పూటల భోజనం మాత్రమే ఏర్పాటు చేస్తున్నారు. చదువుకునే పిల్లలకు ముఖ్యంగా వారు ఎదిగే వయస్సులో వున్నప్పుడు సక్రమమైన, బలవర్ధకాహారాన్ని ఇవ్వడం అత్యవసరం. అందువలన ప్రభుత్వ హాస్టళ్ళు, సబ్సిడీ పొందే హాస్టళ్ళలోని విద్యార్థులందరికిన్నీ, అదే సంఖ్యలో బయటి పిల్లలకూ, పాలిచ్చే తల్లులకున్నూ 'కేర్' సంస్థ సరఫరాచేసే ఆహార పదార్థాలతో ఒక అదనపు భోజనం ఏర్పాటు చేయడానికిగాను 1971–72 లో ఒక క్రొత్త పథకం మంజూరు చేయబడింది. 'కేర్' ఆహార పదార్థాలను సరఫరా చేయడంలో రవాణా, పర్యవేక్షణ, పంట చెరకు, సంబారాలు మున్నగునటువంటి వాటి ఖర్చుల నిమిత్తం, 1971–72 లో షెడ్యూలు కులాలవారికి రూ. 13.50 లక్షలు వెనుకబడిన తరగతుల వారికి రూ. 2.00 లక్షల మొత్తం కేటాయించబడింది. ఈ పథకం కొనసాగింపబడుతున్నది. 1972–73 సంవత్సరంలో షెడ్యూలు కులాలకు రూ. 13.00 లక్షలు, వెనుకబడిన తరగతులవారికి రూ. 2.00 లక్షల మొత్తం కేటాయించబడింది.

5. వడ్డీ లేకుండా ఋణాలు :

షెడ్యూల్డు కులాలకు చెందిన చేతిపనివారు, వ్యాపారులు, పెట్టుబడి లేనికారణంగా చిన్న చిన్న పరిశ్రమలను, ఇతర వ్యాపారాలను చేపట్టలేకపోతున్నారు, కనుక చిన్న చిన్న వ్యాపారాలలో ఉన్నవారికి, కుట్టుపని, ముద్రణ, పాదరక్షల తయారీ, స్క్రీన్ పెయింటింగు, ఆటో మోబైలు మరమ్మతులు, వడ్రంగం మున్నగునటువంటి కుటీర, లఘుపరిశ్రమలలో వున్నవారికి వడ్డీ లేకుండా ఋణాలు ఇవ్వడానికి సంకల్పించబడింది. దీని క్రింద ఒక్కొక్కరు రూ. 1,000 ల వరకు ఋణం పొందడానికి హక్కు కలిగి వుంటాడు. 1972–73 లో ఈ పథకం కోసం రూ. 5 లక్షల మొత్తం కేటాయించబడింది.

ప్రత్యేక అభివృద్ధి పథకాలు

రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలను, వెనుకబడిన ప్రాంతాలను సమానంగా అభివృద్ధి పరచడానికి ప్రభుత్వం ఎంతో శ్రద్ధ వహిస్తున్నది. బలహీన వర్గాలవారి సంక్షేమం కోసం ఆట్టి పథకాలయందానికి చూపినపుడు సాంఘిక న్యాయంతోపాటు

ఆర్థిక పురోభివృద్ధి జరిగి తీరుతుంది. అందువలన బలహీనవర్గాలవారి సంక్షేమం కోసం రాష్ట్రంలోని మూడు ప్రాంతాలందు అమలు పరిచేందుకై ప్రత్యేక పథకాలు తయారు చేయబడినాయి.

(i) తెలంగాణా ప్రత్యేక అభివృద్ధి పథకాలు :

మొత్తం రాష్ట్రానికి ఉద్దేశించిన మామూలు, ప్రణాళిక బడ్జెటు కేటాయింపులకు అదనంగా తెలంగాణా ప్రాంతం అభివృద్ధి కొరకు గత మూడు సంవత్సరాలుగ ప్రత్యేక నిధులు కేటాయించబడుతున్నాయి. 1970–71 లో నిర్మాణం పనులు వ్యవసాయదారులు, చేతివృత్తివారల సహాయ నిమిత్తం రూ. 22.59 లక్షల మొత్తం కేటాయించబడింది. కాడెద్దులు, వ్యవసాయ పనిముట్ల కొనుగోలు, పాడిపశువుల సరఫరాల నిమిత్తం వ్యవసాయదారులకు సహాయం చేయడం, చేతివృత్తివారికి వడ్డీ లేకుండా ఋణాలను సమకూర్చడం మున్నగువాటిద్వారా బలహీనవర్గాల వారి ఆర్థిక పురోభివృద్ధికోసం రూపొందించబడిన పథకాలపై ఖర్చు పెట్టడానికిగాను 1971–72 సంవత్సరంలో రూ. 30.00 లక్షల మొత్తం కేటాయించబడింది. బలహీనవర్గాల వారికి అదనపు ఆదాయాన్ని సమకూర్చేందుకై రూపొందించిన అదేమాదిరి పథకాలను అమలు పరచడానికిగాను 1972–73 లో రూ. 20 లక్షల మొత్తం కేటాయించ బడింది.

(ii) రాయలసీమ ప్రత్యేక అభివృద్ధి పథకాలు :

హాస్టలు భవనాలను నిర్మించడం, వ్యవసాయదారులకు సహాయం చేయడం మంచి నీటి బావులను ఏర్పాటు చేయడం మున్నగు వాటికోసం 1970–71 లో రాయలసీమ ప్రత్యేకాభివృద్ధి పథకం నిధులనుండి రూ. 13.35 లక్షల మొత్తం కేటాయించబడింది. కాడెద్దులు, వ్యవసాయ పనిముట్లు, పాడిపశువుల కొనుగోలుల నిమిత్తం వ్యవసాయదారులకు సహాయం చేయడం, చేతివృత్తివారికి వృత్తిపరమైన సహాయం చేయడం, సాంఘిక సంక్షేమ పాఠశాల భవనాలు, ప్రభుత్వ హాస్టలు భవనాలు మున్నగువాటిని నిర్మించడంవంటి వాటికోసం 1971–72 లో రూ. 35.34 లక్షల మొత్తం కేటాయించబడింది. 1972–73 సంవత్సరానికి రూ. 30.00 లక్షల మొత్తం కేటాయించబడింది.

(iii) కోస్తా ఆంధ్ర ప్రత్యేక అభివృద్ధి పథకాలు :

కోస్తా ఆంధ్రప్రాంతంలో అదేమాదిరి పథకాలను అమలు పరచడంకోసం 1972–73 లో రూ. 30.00 లక్షల మొత్తం కేటాయించబడింది.

ఈనాడు రాష్ట్రంలోని బలహీన వర్గాలవారు ఎదుర్కొంటున్న సమస్యలవల్ల ఒక నూతన విధానాన్ని రూపొందించడం ద్వారా షెడ్యూల్డు కులాలు, వెనుకబడిన తరగతుల ప్రజలలో అధికభాగానికి సంతృప్తి చేకూరేవిధంగా ఆ సమస్యల పరిష్కారానికై తెలిపిన చర్యలద్వారా హృదయపూర్వకంగా కృషి చేయగలవని మనవి జేస్తున్నాను.

ఆదివాసీ సంక్షేమం

ఆదివాసీ సంక్షేమశాఖ 6 సంవత్సరాల క్రితం ఒక ప్రత్యేక శాఖగా ఏర్పాటు చేయబడింది. షెడ్యూల్డు తెగలు, విముక్తజాతులు, పంచారజాతులు, పాక్షిక సంచార జాతుల అభివృద్ధి సంక్షేమాలకు సంబంధించిన కార్యక్రమాలను రూపొందించి అమలుపరిచే పని ఈ శాఖకు అప్పగించబడింది. సంక్షేమ పథకాలు ఆదివాసి ప్రాంతాలలో విద్యా వ్యాప్తికి, ఆర్థిక అభ్యున్నతికి సంబంధించినవి. ఆదివాసుల సంక్షేమానికి చేపట్టిన పథకాలకు సంబంధించిన ముఖ్యాంశాలు దిగువ పొందుపరచబడ్డాయి :

విద్య

ఈ సంవత్సరంలో ఆదివాసుల విద్యా పథకాలపై వెచ్చించదలచిన మొత్తం రూ. 180.35 లక్షలు, ఇది శాఖ మొత్తం బడ్జెటులో 39 శాతం.

పాఠశాలలు

ఈ శాఖ షెడ్యూల్డు తెగలు, విముక్త జాతులకు చెందిన బాలలకై 1,060 ప్రాథమిక పాఠశాలలను నిర్వహిస్తున్నది. సాలుకి రూ. 38.00 లక్షలు ఖర్చు కాగల ఈ పాఠశాలలలో 41,472 మందికి చదువుకునే అవకాశం వున్నది. శాఖ నిర్వహిస్తున్న 20 సెకండరీ పాఠశాలల్లో దాదాపు 2,000 మంది ఆదివాసీ విద్యార్థులు విద్య నభ్యసిస్తున్నారు. వీటిక్రింద సంవత్సరానికి రూ. 6.50 లక్షలు ఖర్చు అవుతున్నది.

108 ఆశ్రమ ప్రైమరీ, 7 అప్పర్ ప్రైమరీ పాఠశాలల్లో మొత్తం 6,370 మంది విద్యార్థులు విద్య నభ్యసిస్తున్నారు. వీటి నిర్వహణకు రూ. 20.00 లక్షలు ఖర్చు చేయబడుతున్నది. ఖమ్మం జిల్లా భద్రాచలం, నూగూర్ తాలూకాలలో ఆదివాసీ విద్యార్థుల కొరకు ప్రైవేటు వ్యక్తులచే 379 ఎయిడెడు పాఠశాలలు నిర్వహింపబడుచున్నాయి. సంవత్సరానికి రూ. 20.50 లక్షలు వీటికి గ్రాంట్లుగా ఇవ్వబడుతున్నాయి.

హాస్టళ్ళు

సాలుకు రూ. 36.00 లక్షల ఖర్చుతో 5,545 మంది విద్యార్థులతో షెడ్యూల్డు తెగల వారికోసం 139 ప్రభుత్వ హాస్టళ్ళు, విముక్త జాతులకు చెందిన 1,263 మంది బోర్డర్ల కొరకు 25 ప్రభుత్వ హాస్టళ్ళు నిర్వహింపబడుతున్నాయి. వీటికితోడు, 6,604 మంది బోర్డర్ల కొరకు 259 సబ్సిడీ పొందే షెడ్యూల్డు తెగల వారి హాస్టళ్లపైన, 1,144 మంది విముక్త జాతులకు చెందిన బోర్డర్లుగల 44 సబ్సిడీ పొందే హాస్టళ్ళపైన వార్షికంగా రూ. 18.50 లక్షలు ఖర్చు చేయబడుతుంది. ఆదిలాబాదు జిల్లా భీమారంలో ప్రభుత్వ కేంద్ర హాస్టలు ఒకటి ప్రతిభావంతులైన ఆదివాసీ బాలుర నిమిత్తం గత రెండు సంవత్సరాలుగా పని చేస్తున్నది. వార్షికంగా రూ. 88,000 ఖర్చు కాగల ఈ హాస్టలులో 100 మంది బోర్డర్లకు మంజూరుగలదు. ఈ కేంద్రం ఆదివాసీ బాలురను ఉన్నత విద్యాభ్యాసానికి సన్నద్ధం చేయడానికి వీలుగా వారికి ప్రత్యేక సౌకర్యాలను కల్పిస్తుంది.

పుస్తకాలు, దుస్తులు వగైరా సరఫరా

విద్యారంగంలోని మరొక సంక్షేమ కార్యక్రమం షెడ్యూల్డు తెగల, విముక్త జాతులవారి పిల్లలకు విద్యార్థి వేతనాలను మంజూరు చేయడం పూర్వ మెట్రిక్, మెట్రిక్ అనంతర విద్యార్థి వేతనాల గ్రాంటుపైన రూ. 9.24 లక్షలు వెచ్చించ బడింది. ఒక్కొక్క విద్యార్థికి రూ. 20 చొప్పున షెడ్యూల్డు తెగలు, విముక్త జాతులవారి పిల్లలకు పుస్తకాలు, పలకలు, దుస్తులు సరఫరా చేయడం జరిగింది. విద్యార్థులకు జాతీయం చేయబడిన పాఠ్య పుస్తకాలు కూడ ఉచితంగా సరఫరా చేయ బడ్డాయి.

స్కౌటు కార్యక్రమం

ఆదివాసీ పిల్లలకు క్రమశిక్షణను, స్వశక్తిని పెంపొందించే ఉద్దేశ్యంతో గత సంవత్సరంలో మొదటిసారిగా స్కౌటింగు కార్యక్రమం ప్రవేశపెట్టబడింది. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న బాలురు, శాఖ నడుపుతున్న ప్రభుత్వ హాస్టళ్ళలో నివసిస్తున్న బాలురకు కోస్తా ఆంధ్ర ప్రాంతంలో 33, రాయలసీమ ప్రాంతంలో 33, తెలంగాణాలో 34 యూనిట్లు మొత్తం 100 స్కౌటు యూనిట్లు రిజిష్టరు చేయబడ్డాయి. ఈ సంవత్సరంలో ఆదివాసుల సంక్షేమ శాఖ సంస్థలలో చదువుతున్న విద్యార్థినుల ఉపయోజనార్థం "గైడు యూనిట్ల" ను ఏర్పాటు చేయాలని సంకల్పించబడింది.

సంస్కృతీ సంబంధమైన ప్రతిభను ప్రోత్సహించడం

ఈ ఏడాది ఆదివాసీ పిల్లలలో సాంస్కృతిక ప్రతిభా విశేషాలను అభివృద్ధి పరచడానికి ఉద్దేశించిన పథకం రూ. 1.00 లక్ష ఖర్చుతో అమలుపర్చబడుతుంది. చిత్రలేఖనం, సంగీతం, నృత్యం, నాటకం మున్నగువాటిలో ప్రత్యేక శిక్షణ గరపబడుతుంది.

శిక్షణ కార్యక్రమం

ఆదివాసీ పిల్లలకు విద్యా సౌకర్యాలను సమకూర్చటంతోపాటు వారు ఉద్యోగ ఆర్హత పొందేటట్లు చూడటం కోసం ఉద్యోగార్థ-శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించటం జరుగుతున్నది. గ్రామోద్యోగులు, మోటరు డ్రైవర్లు, తాపీ మేస్త్రీలు మొదలైన వారుగా పని చేయడానికి ఆదివాసులకు శిక్షణ గరపే కార్యక్రమాలను శాఖ నిర్వహించింది. రూ. 2.93 లక్షల అంచనా ఖర్చుతో ఈ ఏడాది కూడ శిక్షణ కార్యక్రమాలు నిర్వహించబడతాయి. ఆదివాసులకు చావలు అల్లడంలో శిక్షణ ఇచ్చే పారిశ్రామిక కేంద్రాన్ని శాఖ నిర్వహిస్తున్నది. రెండేండ్ల క్రిందట మొదలుపెట్టిన పరీక్షకు ముందు శిక్షణ ఇచ్చే కేంద్రం ఈ ఏడాది కూడ కొనసాగించబడుతుంది. వివిధ పబ్లిక్ సర్వీసులలో చేర్చుకోవటానికి సంబంధించి నిర్వహించబడే పరీక్షలలో విద్యా వంతులైన ఆదివాసీ యువజనులు విజయవంతంగా పోటీచేయడం కోసం ఈ కేంద్రం శిక్షణ ఇస్తుంది. 1970-72 కాలంలో వివిధ ప్రభుత్వ సంస్థలలో ఆదివాసులకు చెందిన 18 మంది వట్టిభద్రులు, 184 మంది వట్టిభద్రులు కానివారు, శిక్షణ పొందకుండానే ఉద్యోగాలు పొందారన్న విషయం తెలియజేయవలసి ఉన్నది.

నిరుద్యోగులయిన ఆదివాసీ పట్టభద్రులకు నగదు గ్రాంట్లు

ఆదివాసులు పట్టభద్రులైన మీదట వారు ఉద్యోగం సంపాదించే వరకు ప్రతి ఒక్కరికి 6 నెలల పాటు నెల ఒక్కింటికి పట్టభద్రులైనట్లయితే రూ. 100 చొప్పున, పోస్టుగ్రాడ్యుయేట్లయినట్లయితే రూ. 150 చొప్పున నగదు గ్రాంట్లు చెల్లించే పథకాన్ని శాఖ అమలు పరచడం ప్రారంభించింది. ఇంతవరకు ఈ పథకం క్రింద ఎనిమిది మంది పట్టభద్రులకు, ఒక పోస్టుగ్రాడ్యుయేటుకు నగదు గ్రాంటును ఇవ్వడం జరిగింది.

స్వీయ ఉపాధి పథకం

ఆదివాసులు వ్యాపార వృత్తులు చేసుకోవడం కోసం ఆర్థిక సహాయం చేయటా నికి సంబంధించిన కొత్త పథకం క్రిందటి సంవత్సరం చేపట్టబడింది. ఈ పథకం క్రింద 157 మంది ఆదివాసులు ప్రయోజనం పొందారు.

ఆర్థికాభివృద్ధి

ప్రణాళికా పథకాలు :— ఆదివాసీ అభివృద్ధి కార్యక్రమం 1971–72 లో కూడా చురుకుగానే జరిగింది. 1972–73 లో కూడా ఇదేవేగం కొనసాగించటానికి సంకల్పించబడింది. శాఖకు సంబంధించిన ప్రణాళికేతర బడ్జెటుకుతోడు 1972–73 లో ఈ క్రింది విధంగా ప్రణాళికా కేటాయింపులు చేయటానికి ఉద్దేశించ బడింది :

		రూ. లక్షలు
1.	మామూలు ప్రణాళిక	57.00
2.	కోస్తా ఆంధ్రకు ప్రత్యేక ఆదివాసీ అభివృద్ధి ప్రణాళిక	65.00
3.	తెలంగాణాకు ప్రత్యేక ఆదివాసీ అభివృద్ధి ప్రణాళిక	25.00
4.	రాయలసీమకు ప్రత్యేక ఆదివాసీ అభివృద్ధి ప్రణాళిక	3.00
5.	కేంద్ర ప్రతిపాదిత పథకాలు....	49.88
	మొత్తం ...	199.88

ఆదివాసీ ప్రాంతాల అభివృద్ధి

ఆదివాసీ ప్రాంతాలలో వ్యవసాయోత్పత్తిని, పశుసైద్య పదుపాయాలను అధికం చేయడానికి సంబంధించిన పథకం ఒకటి క్రిందటి సంవత్సరం ఏమాత్ర జరిగింది. అవసరమున్న ఆదివాసులకు 1,941 జతల కాడెద్దులను సరఫరా

చేయడం జరిగింది. రూ. 2.50 లక్షల విలువచేసే విత్తనాలు ఎరువులు మున్నగు వాటిని పంపిణీ చేయబడ్డాయి. తోటల పెంపకపు ప్రదర్శన క్షేత్రం ఒకటి. పట్టు పరిశ్రమ యూనిట్లు ఒకటి శాఖ నిర్వహిస్తున్నది. 56 పశు వైద్య సంస్థలను, 5 చిన్నతరహా పశువైద్య శాలలను, 12 గ్రామీణ పశు వైద్య శాలలను నిర్వహించడంతోపాటు క్రిందటి సంవత్సరం కొత్తగా 5 పశు వైద్య శాలలను, 6 గ్రామీణ పశు వైద్య శాలలను తెరవడం జరిగింది.

ప్రాంతీయ పరమైన ప్రత్యేక ప్రణాళికల క్రింద నిరుడు రూ. 9.10 లక్షల ఖర్చుతో 39 చిన్నతరహా నీటిపారుదల పథకాలు చేపట్టబడ్డాయి. 25 ఎకరాలకు లోపు ఆయకట్టు వుండే చిన్నతరహా నీటిపారుదల పథకాలను చేపట్టడంకోసం జిల్లా పరిషత్తులకు రూ. 2.60 లక్షల సహాయక గ్రాంటు యివ్వడం జరిగింది. ప్రత్యేక ప్రణాళిక క్రింద రూ. 39.37 లక్షలు ఖర్చు అయ్యే 31 రోడ్డు పనులు 1971_72 లో కొనసాగించబడ్డాయి. ఆదివాసులకు మంచినీటి బావులు త్రవ్వించడంకోసం జిల్లా పరిషత్తులకు సహాయక గ్రాంటుగా రూ. 2.85 లక్షలు మంజూరు చేయబడింది. ఆదిలాబాదు జిల్లా ఆదివాసీ ప్రాంతాలలో పది పడకల ఆస్పత్రి ఒకటి నెలకొల్పబడింది. ఆదివాసీ ప్రజల ప్రయోజనార్థం నిరుడు ఐదు సంచార వైద్య యూనిట్లు ఏర్పాటు చేయబడ్డాయి. విముక్త జాతులకు, పాక్షిక సంచార జాతులకోసం, మంచినీటి బావులు త్రవ్వించడం కోసం ఇతర మామూలు పదుపాయాలను సమకూర్చడంకోసం కేంద్ర ప్రతిపాదిత పథకాల క్రింద కూడా నిధులు సమకూర్చబడ్డాయి. రాష్ట్రంలోని మొత్తం 24 ఆదివాసీ అభివృద్ధి బ్లాకులకు కేంద్ర ప్రతిపాదిత పథకాల క్రింద నిరుడుకూడా సహాయం అందింది.

గిరిజన అభివృద్ధి సంస్థ

